వినియోగదారులకు ధరకు తగిన నాణ్యమైన పాలు మరియు పాల ఉత్పత్తులను లభించేటట్టు చేయడం మొదలుగునవి ఈ ప్రాజక్టు లక్ష్యం. అంతేగాక 27 లక్షల మంది మహిళా రైతులను భాగస్వామ్యం చేయడం మరియు రోజుకు 2 కోట్ల లీటర్ల పాలను సేకరించడం కూడా ఈ ప్రాజెక్టు లక్ష్యం. 9,899 మహిళా పాల సహకార సంఘాలు (ఇంచుమించు 10,000) నిర్వహణలో బాధ్యతను పంచుకొనడం మరియు తగిన ధరతోపాటు ఆర్థిక అభివృద్ధిని అందుకొనడమే లక్ష్యంగా, వారికి పాల నాణ్యత మరియు పారదర్శకతను నిర్ధారించే ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్ (AMCU) మరియు బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ (BMCU) లను కలిగి యున్న భవనాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ విప్లవం ఇప్పటికే 700 గ్రామాల్లో ప్రారంభమైంది మరియు మహిళా పాల ఉత్పత్తిదారులు, రైతులు లీటరు పాలకు రూ.5 నుంచి రూ.17 వరకు అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు.

(రైతులు లీటరు పాలకు రూ.5 నుంచి రూ.17 వరకు అదనపు ఆదాయాన్ని పొందుతున్నారు.)

జగనన్న జీవక్రాంతి

21. రాష్ట్రవ్యాప్తంగా 2,49,151 గొర్రెల/మేకల యూనిట్ల పంపిణీ కోసం రూ.1,869 కోట్లతో జగనన్న జీవక్రాంతి పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం యొక్క లబ్దిదారులకు వై.యస్.ఆర్.చేయూత క్రింద పశువుల సేకరణ, రవాణా మరియు బీమా ప్రీమియం కోసమై 75 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయబడుతున్నది.

22. పశువుల రంగం నిరంతరమైన మరియు ఆటంకంలేని ఆదాయాన్ని సృష్టిస్తుంది మరియు వ్యవసాయ సంబంధిత పేద వర్గానికి జీవనోపాధిని అందిస్తుంది కూడా. వై.యస్.ఆర్.పశువుల నష్టపరిహార పథకం ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమంగా కొనసాగుతుంది. ఈ పథకం ప్రకారం మేలురకం స్వదేశీ జాతి పశువు ఒకదానికి రూ.30,000లు చొప్పున, సాధారణ జాతి గేదెలు మొదలైన పశుసంపదకు ఒకదానికి రూ.15,000లు చొప్పున మరియు ఒక్కొక్క గొర్రె లేదా మేకకు రూ.6000లు చొప్పున రైతులకు నష్టపరిహారం చెల్లించబడుతుంది. పశువుల నష్టపరిహార నిధి కోసమై 2021-22 సంవత్సరానికి 50 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

మత్స్య రంగం

23. దేశంలో మొత్తం చేపల ఉత్పత్తిలో మన రాష్ట్రం 46.23 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిలో మొదటి స్థానంలో ఉంది. భారతదేశం మొత్తం ఉత్పత్తిలో మన రాష్ట్రం వాటా 29.4%గా ఉంది. దేశంలోని మొత్తం రొయ్యల సాగులో మన రాష్ట్రం 5.12 లక్షల మెట్రిక్ టన్నులు అంటే ఇంచుమించు 68.5శాతంగా ఉంది. 2019-20లో దేశం నుండి 46,663కోట్ల రూపాయల విలువగల సముద్ర ఆహార

ఉత్పత్తులు ఎగుమతులు జరుగగా అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాటా 18,846 కోట్ల రూపాయలు (40.4%)గా ఉన్నది. మత్స్య రంగం **26.50 లక్షల జనాభాకు జీవనోపాధి కల్పిస్తున్నది.**

24. మత్స్యకారుల సంక్షేమం కోసం వై.యస్.ఆర్ 'మత్స్యకార భరోసా పథకాన్ని' ప్రభుత్వం అమలు చేస్తోంది. ప్రభుత్వం జూన్ 2019 నుండి, చేపల వేట నిషేధ కాలంలో 1,19,875 లబ్ధిదారులకు రూ..332కోట్లు, 19,796 మంది లబ్ధిదారులకు డీజిల్ ఆయిల్‌పై రూ.48.17కోట్ల సబ్సిడీ, మరణించిన 67 మత్స్యకారుల కుటుంబాలకు రూ.6.7కోట్లు మెరుగైన ఎక్-గ్రేషియాను ఇవ్వడం జరిగింది. 53,550 రొయ్యల పెంపకం రైతులకు విద్యుత్ సుంకం యూనిట్‌కు రూ.3.86 నుండి రూ.1.50కు తగ్గించబడింది. ఫలితంగా రూ.1,560 కోట్లు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(ఫలితంగా రూ.1,560 కోట్లు ఆర్థిక సహాయం చేయడం జరిగిందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.)

ఇంతేగాక G.S.P.C. తవ్వకాల వల్ల జీవనోపాధి కోల్పోయిన 14,927 కుటుంబాలకు, పరిహారంగా రూ.75 కోట్లు అందించడం జరిగింది. తీరప్రాంత మత్స్యకారులకు మెరుగైన జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహించడానికి మరియు వలసలను తగ్గించడానికి, **8 ఫిషింగ్ నౌకాశ్రయాల** అభివృద్ధిని రెండు దశలలో చేపట్టడం జరిగింది. అదేవిధంగా, రూ.1510 కోట్లతో 4 ఫిషింగ్ నౌకాశ్రయాల నిర్మాణ పనులు నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నె, తూర్పుగోదావరి జిల్లాలోని ఉప్పాడ, గుంటూరు జిల్లాలోని నిజాంపట్నం, కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం వద్ద ప్రారంభమయ్యాయి. రెండవ దశలో, రూ.1365.35 కోట్లతో మరియొక 4 ఫిషింగ్ నౌకాశ్రయాలు-శ్రీకాకుళం జిల్లాలోని బుడగట్లపాలెం, విశాఖపట్నంలోని పూడిమడక, పశ్చిమగోదావరి జిల్లాలోని బియ్యపుతిప్ప, ప్రకాశం జిల్లాలోని కొత్తపట్నంలో రాబోతున్నాయి. ఈ చర్యలతో, 'మహాసముద్రాలు, సముద్రాలు మరియు సముద్ర వనరులను సుస్థిర అభివృద్ధికి పరిరక్షించడం మరియు స్థిరంగా ఉపయోగించడం' అనే 14వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు అడుగువేయడం జరిగింది అని చెప్పవచ్చును. 2021-22 సంవత్సరానికి మత్స్య రంగానికి రూ.329.48 కోట్లు ప్రతిపాదిస్తున్నాను.

25. వ్యవసాయం మరియు అనుబంధ రంగాలకు కేటాయింపుల ద్వారా **నాలుగు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను (S.D.G.) సాధించగలుగుతున్నాము – అవి ఏమనగా 1వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'అన్నిరకాల రూపాలలో పేదరిక నిర్మూలన', 2వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'ఆకలి బాధలు లేకుండా చూడటం', 8వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన 'నిరంతం , సమగ్ర మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడం మరియు ఉత్పాదకతో కూడిన ఉపాధి మరియు అందరికీ గౌరవప్రదమైన పని కల్పించడం' మరియు 10వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'అసమానతలను తగ్గించడం'.**

ప్రజాపంపిణీ వ్యవస్థ

26. 2021 జనవరి 21న మన ప్రభుత్వం, 9,260 సంచార పంపిణీ యూనిట్‌ల (M.D.U.) ద్వారా అర్హత గల లబ్ధిదారులకు వారి గృహాల వద్దనే అవసరమైన నిత్యావసర వస్తువులను ప్రజాపంపిణీ వ్యవస్థ క్రింద పంపిణీ చేసే మునుపెన్నడూ లేని బృహత్తరమైన కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి నెలా చౌకధరల దుకాణాల నుండి నిత్యావసర సరుకులను (రేషన్) పొందడానికి బదులు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులను (రేషన్) అందించడం వలన రోజువారీ వేతన కార్మికుల, వయోవృద్ధుల మరియు దివ్యాంగుల సమయం మరియు శ్రమ ఈ కార్యక్రమం ద్వారా ఆదా అవుతున్నాయి. స్వయం ఉపాధి పథకం క్రింద షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల మరియు మైనారిటీల నిరుద్యోగ యువతకు 90% ప్రభుత్వ రాయితీతో సంచార పంపిణీ యూనిట్‌లను (M.D.U.) అందివ్వడం జరిగింది.

(స్వయం ఉపాధి పథకం క్రింద షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల మరియు మైనారిటీల నిరుద్యోగ యువతకు 90% ప్రభుత్వ రాయితీతో సంచార పంపిణీ యూనిట్‌లను (M.D.U.) అందివ్వడం జరిగింది.)

ప్రజాపంపిణీ వ్యవస్థలో ఈ రకమైన చొరవ ఇంతకుముందు జరిగిన నల్లబజారు వ్యవహారములు, ఎక్కువ శాతం రంగు వెలసిన మరియు నూకలతో కూడిన బియ్యం సరఫరా వంటి అవకతవకలకు స్వస్తి పలకడం ద్వారా ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించింది. రేషన్ ఇంటి వద్దకే పంపిణీ చేయడం ద్వారా 12వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన (S.D.G.-12) 'స్థిరమైన వినియోగ ఉత్పత్తి విధానం అవలంబించడం' తద్వారా గొలుసు సరఫరా విధానం వలన జరిగే ఆహార నష్టాల తగ్గింపును సాధించగలుగుతున్నాము.

27. గత సంవత్సరం అనగా 2020 కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో నిత్యావసర వస్తువులను అదనంగా సరఫరా చేయడం కోసం కోవిడ్ 2020-21 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 3,103 కోట్ల రూపాయలు అదనపు వ్యయం చేయడం జరిగింది. (అంటే మన బడ్జెట్ కేటాయింపు కంటే కూడా అదనంగా వ్యయం చేయడం జరిగింది.)

అయితే ఈ ఆర్థిక సంవత్సరంలో నిత్యావసర వస్తువులను అదనంగా సరఫరా చేయడం కోసమై 754 కోట్ల రూపాయలను మే మరియు జూన్, 2021 నెలలకు గాను ఖర్చుచేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

ఆరోగ్యం మరియు పోషణ

28. నాణ్యమైన మరియు అందుబాటులోగల ఆరోగ్య సదుపాయాలకు ప్రాధాన్యతను కల్పించడం ప్రభుత్వ ప్రధాన అంశాలలో ఒకటి. డాక్టర్ వై.యస్.ఆర్.ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వ మరియు

ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో ప్రభుత్వం పేదరోగులకు నగదు రహిత చికిత్సను ఉచితంగా అందిస్తోంది. దీనికితోడు డాక్టర్ వై.యస్.ఆర్.ఆరోగ్య ఆసరా పథకం ద్వారా వేతన నష్టానికి పరిహారంగా బి.పి.ఎల్. లబ్ధిదారులకు ఆపరేషన్ అనంతరం రోజుకు 225 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. ఈ పథకాలు మరియు ఔషధాల కోసం 2021-22 సంవత్సరానికి 2,258 కోట్ల 94 లక్షల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను.

29. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వాలు రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెంచగలిగే ఆరోగ్యకరమైన మరియు ఉత్పాదకతతో కూడిన మానవ మూలధనం కలిగి ఉంటాయి. ఈ విధంగా ప్రభుత్వం ప్రజారోగ్య మరియు ఆరోగ్య మౌలిక సదుపాయాల కల్పనకై 'నాడు-నేడు' కార్యక్రమాన్ని ప్రాధాన్యతగా అమలు చేస్తుంది. ఈ కార్యక్రమం క్రింద అవసరమైన చోట ఆసుపత్రుల జాతీయ అక్రిడిటేషన్ మరియు ఆరోగ్య సంరక్షణ ప్రొవైడర్స్ బోర్డు (N.A.B.H.) మరియు భారత ప్రజారోగ్య ప్రమాణాలకు (I.P.H.S.) అనుగుణంగా, ఆరోగ్య ఉపకేంద్రాలు, ప్రజారోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రులు, బోధన ఆసుపత్రులలో మౌలిక వసతులుమరియు ఉపకరణాల ఏర్పాటు, అదనపు మానవవనరుల కల్పన ద్వారా ఆధునీకరించబడతాయి. భారతీయ వైద్య మండలి (M.C.I.) మార్గదర్శకాల ప్రకారం, 16 కొత్త వైద్య కళాశాలలను స్థాపించడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలను మరియు బోధన ఆసుపత్రులను ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 1,538 కోట్ల 55 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(16 కొత్త వైద్య కళాశాలలను స్థాపించడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న వైద్య కళాశాలలను మరియు బోధన ఆసుపత్రులను ఆధునీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.)

30. ప్రభుత్వం వివిధ సమయాలలో, వివిధ విషయాలలో కొవిడ్-19 మహమ్మారి నివారణకు, తగ్గించడానికి మరియు వీటి నిర్వహణ కోసం రూ.2,246.18 కోట్లు ఖర్చు చేసింది. ప్రయోగశాలల ఏర్పాటుకు ఆరోగ్య పరీక్షలకు, మందులకు, పి.పి.ఇ.కిట్లకు, వెంటిలేటర్లకు, ట్రూనాట్ యంత్రాల చిప్స్‌లకు, ఆక్సిజన్ పైప్‌లైన్‌ల ఏర్పాటుకు, వ్యాక్సిన్‌ల సేకరణకు మొదలగువాటికై ఈ ఖర్చును చేయడం జరిగింది. ఇప్పటివరకు 53 లక్షల 34 వేల మందికి మొదటి విడత టీకాలు, 21 లక్షల 74 వేల మందికి రెండు విడతల టీకాలు వేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోవిడ్-19 మహమ్మారి నివారణకు, అవలంబించిన వివిధ పద్ధతులకు మరియు కోవిడ్-19 మహమ్మారి నుంచి ఉపశమనం పొందేందుకు చేస్తున్న నిర్వహణ వ్యూహాలను 'నీతి ఆయోగ్' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఎంతో ప్రశంసించింది అని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

('నీతి ఆయోగ్' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఎంతో ప్రశంసించింది అని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.)

31. ఆరోగ్యం, వైద్యం మరియు కుటుంబ సంక్షేమం కోసం 2021–22 సంవత్సరానికి 13,830 కోట్ల 44 లక్షల రూపాయల కేటాయింపును నేను ప్రతిపాదిస్తున్నాను. ఇది 2020–21 సం||లో చేసిన కేటాయింపుల కంటే 21.11% ఎక్కువ. ఈ కేటాయింపులు 3వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'ఆరోగ్యకరమైన జీవితాలను నిర్ధారించడం మరియు అందరికీ మంచి ఆరోగ్యాన్ని కల్పించడం' సాధించటానికి ఉద్దేశించబడ్డాయి.

మహిళల మరియు బాలల బడ్జెట్

32. ఏ సమాజమైనా స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే, ఆయా ప్రభుత్వాలు పిల్లలు మరియు మహిళలపై పెట్టే ప్రభుత్వ వ్యయమే కీలకం. మహిళలు మరియు పిల్లల కోసం వార్షిక బడ్జెట్‌లలో కేటాయించిన కేటాయింపులను గుర్తించడానికి మరియు అంచనా వేయడానికి ఒక పటిష్టమైన యంత్రాంగం ఏర్పాటు అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది. అంతేగాక ఇటువంటి కేటాయింపుల యొక్క పరిమాణాన్ని అర్థం చేసుకోవటానికి తదుపరి బడ్జెట్‌లలో కేటాయింపులను ఖర్చులను ట్రాక్ చేయడానికి ఈ యంత్రాంగం వీలు కల్పిస్తుంది. తద్వారా ప్రణాళికాబద్ధమైన మంచి ఫలితాలను రాబట్టవచ్చని ప్రభుత్వ ఆలోచన. అందువలన 2021–22 ఆర్థిక సంవత్సరం నుండి జండర్ బడ్జెట్ మరియు బాలల బడ్జెట్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది.

(అందువలన 2021–22 ఆర్థిక సంవత్సరం నుండి జండర్ బడ్జెట్ మరియు బాలల బడ్జెట్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించింది.)

33. పిల్లల అభివృద్ధికి మనం ఇవ్వవలసిన ప్రాముఖ్యతను తెలియజేయడానికి సాహిత్యంలో నోబెల్ బహుమతి పొందిన రవీంద్రనాథ్ ఠాగూర్ మాటలను నేను గుర్తు చేస్తున్నాను.

"పిల్లలను మీ స్వంత శిక్షణ అవసరాలకు పరిమితం చేయవద్దు, వారు జన్మించిన కాలమే వేరు."

(కేవలం మన పరిమితిలో, మన హయాంలో జరిగినట్లే కాకుండా వాళ్లు జన్మించిన కాలమే వేరు కాబట్టి వాళ్లను ఆ విధంగా చూడాలని చెప్పి రవీంద్రనాథ్ ఠాగూర్‌గారు చెప్పిన మాటలు.)

34. 3 నుండి 6 సంవత్సరాల మధ్య వయస్సు గల 8.7 లక్షల మంది పిల్లలలో, పౌష్టిక ఆహార సరఫరాతోపాటు, వయస్సుకి తగిన ఆలోచన, సామాజిక మరియు భావోద్వేగ వికాసానికి పునాది వేయడానికి 55,607 అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం 'వై.యస్.ఆర్. ప్రీ-ప్రైమరీ పాఠశాలలను' ప్రవేశపెట్టింది. పిల్లల సమగ్ర అభివృద్ధికి, ఈ క్రమబద్ధమైన విధానం దేశంలోనే ఒక ప్రత్యేకమైన నమూనాగా నిలుస్తుంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ క్రొత్త విద్యావిధానం, రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణా మండలి (S.C.E.R.T.) మద్దతుతో సవరించిన ప్రీ-స్కూల్ 'పాఠ్య-ప్రణాళిక' ఆదేశాలను అనుసరిస్తుంది.

(అధ్యక్షా, ఈ పర్టిక్యులర్ డిపార్ట్‌మెంట్ మీద గౌరవ ముఖ్యమంత్రిగారు నాకు తెలిసి ఇంచుమించు నలభై సార్లు కంటే ఎక్కువ రెవ్యూ చేసినట్టు ఉన్నారు. స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాల్లో పిల్లలను చదివించే విధానాలు ఏవిధంగా ఉన్నాయి, అదేవిధంగా కొత్తగా కేంద్రప్రభుత్వం సూచించన విధానాలన్నీ పొందుపరిచి ఈ కొత్త విధానానికి రూపకల్పన చేసిన మాట మీకు తెలియజేస్తున్నాను.)

35. అంగన్‌వాడీల భౌతిక, మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, 16,681 అంగన్‌వాడీలను 9 విభాగాలతో, అనగా మరుగుదొడ్లు, విద్యుత్‌శక్తి, వంటగది, తాగునీరు, భవనాలకు రంగులు వేయడం, గ్రీన్ చాక్‌బోర్డు, ప్రహరీ గోడ, ఆట పరికరాలు సురక్షిత నీటి సరఫరా సదుపాయాలతో మెరుగుపరచాలని ప్రతిపాదించడమైనది. అంతేగాక నాడు-నేడు కార్యక్రమం క్రింద, రాబోయే 3 సంవత్సరాలలో 27,428 కొత్త భవనాలను నిర్మించాలని తలపెట్టడం జరిగింది.

(రాబోయే 3 సంవత్సరాలలో 27,428 కొత్త భవనాలను నిర్మించాలని తలపెట్టడం జరిగింది)

వీటిలో 3,928 పాఠశాల భవనాల నిర్మాణం రాబోయే 3 సంవత్సరాలలో నాడు-నేడు పథకం క్రింద పూర్తి చేయబడుతుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

అన్నం పెట్టి ఎదుటివారి ఆకలి తీర్చే ప్రతి ఒక్కరూ లోకంలో వందనాలు అందుకోతగినవారే!

మన ముఖ్యమంత్రిగారు ఈ కోవకు చెందినవారు. అందుకు జగనన్న గోరుముద్ద పథకమే సాక్ష్యం. చదువుతోపాటు సరైన పోషకాహారం అవసరాన్ని గుర్తించిన ముఖ్యమంత్రిగారు పిల్లలకు రుచికరమైన, బలవర్థకమైన మధ్యాహ్న భోజనం అందించేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారు. నాణ్యమైన చదువు చెప్పించడంతోపాటు - వారికి ఇష్టమైన ఆహారాన్ని ప్రేమగా అందిస్తూ రాష్ట్రంలోని చిన్నారులందరికీ జగన్మోహన్ రెడ్డిగారు అత్యంత ప్రియమైన మేనమామగా మారిపోయారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(అధ్యక్షా, నాకు తెలిసి ముఖ్యమంత్రిగారు తన పిల్లలు చిన్నగా ఉన్నప్పుడు కంటే, ఇప్పుడు రాష్ట్రంలోని చిన్న పిల్లలపై అంతకంటే ఎక్కువ దృష్టి పెట్టారని అనుకొంటున్నాను, (సభలో నవ్వులు) ఎందుకంటే, నంబర్ ఆఫ్ టైమ్స్ పిల్లలకు ఏ ఆహారం ఎట్లా పెట్టాలి, ఏ దాంట్లో ఏ ఇన్‌గ్రిడియంట్ పెట్టాలీ అని డిస్కస్ చేసిన మాటను సభ దృష్టికి తీసుకొస్తున్నాను.)

36. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు మరియు 6 నుండి 72 నెలల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు ఉన్న రక్తహీనత మరియు పోషకాహార లోపం సమస్యను పరిష్కరించడానికి, **వై.యస్.ఆర్.సంపూర్ణ పోషణ** పథకాన్ని అంగన్‌వాడి కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నాము. రాష్ట్రవ్యాప్తంగా 55,607 అంగన్‌వాడి కేంద్రాల ద్వారా 6 నుండి 72 నెలల మధ్య వయస్సు గల 23 లక్షల 70 వేల మంది పిల్లలకు మరియు 6 లక్షల 46 వేల మంది గర్భిణీలు మరియు పాలిచ్చే తల్లులకు సంపూర్ణ పౌష్టికాహార భోజనం, పాలు మరియు గుడ్లను అందజేస్తున్నాము. వీటి అమలు ద్వారా **2వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలయిన 'ఆకలిని అంతం చేయడం, ఆహార భద్రతను సాధించడం మరియు పోషణను మెరుగుపరచడం'** లను సాధించగలుగుతున్నాము.

మహిళా సాధికారత

మహిళల స్థితిగతులు బాగుపడనిదే
సమాజం అభివృద్ధి చెందదు
ఏ పక్షి అయినా ఒక రెక్కతో ఎగురలేదు.

– స్వామి వివేకానందగారి మాటలు

వై.యస్.ఆర్.ఆసరా

37. 'మహిళల సాధికారత, స్వయం ప్రతిపత్తి, మరియు వారి రాజకీయ, సామాజిక, ఆర్థిక ఆరోగ్య స్థితిగతుల మెరుగుదల' అనేవి సుస్థిరమైన సమగ్ర పాలనలో అంతర్భాగంగా ఉంటాయి. సురక్షితమైన జీవనోపాధి మరియు ఆర్థిక భాగస్వామ్య కల్పనల ద్వారా మహిళల ప్రాధాన్యతను మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలు ప్రారంభించడమే గాక, అమలు చేసింది. మహిళల స్థితిని మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలు ప్రారంభించడమే గాక, అమలు చేసింది. మహిళల స్థితిని మెరుగుపరచడానికి ఒకే సమయంలో అన్ని చర్యలు తీసుకున్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు సఫలీకృతమవుతాయి. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం కలగజేయటం, రుణ విషవలయం నుంచి బయటకు తీసుకురావటం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం. 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న 27,168 కోట్ల రూపాయల స్వయం సహాయక సంఘాల యొక్క బ్యాంకు బకాయిలను నాలుగు విడతలుగా తిరిగి చెల్లిస్తామని గౌరవ ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేశారన్న విషయం మీ అందరికీ తెలిసినదే. ఈ వాగ్దానాన్ని నెరవేర్చడానికి, మన ప్రభుత్వం 2020 సెప్టెంబర్ 11న వై.యస్.ఆర్. ఆసరా పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం అమలులో భాగంగా వివిధ సంక్షేమ సంస్థల ద్వారా మొదటి విడతగా రూ.6,337 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని 8.71 లక్షల స్వయం సహాయక సంఘాల ప్రయోజనాల కోసం 2021-22 సం||లో వై.యస్.ఆర్.ఆసరా పథకం రెండవ విడత క్రింద 6,337 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాము.

(మొదటి విడతగా రూ.6,337 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని 8.71 లక్షల స్వయం సహాయక సంఘాల ప్రయోజనాల కోసం 2021-22 సం||లో వై.యస్.ఆర్.ఆసరా పథకం రెండవ విడత క్రింద 6,337 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నాము).

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(మీ అనుమతితో I would like to take a break. ప్రతిపక్షం వాళ్లు ఇప్పుడు సభలో లేరు, వాళ్లు ఉండి ఉంటే బాగుండేది. ఎందుకంటే, 2014లో రుణమాఫీ అని చెప్పి ఎంత రుణం మాఫీ చేశారో వాళ్లకే తెలుసు. చివరి క్షణంలో రేపు ఎలక్షన్ ఉందంటే ముందు రోజు పసుపు-కుంకుమ అని చెప్పారు. దాంట్లో పసుపు లేదు, కుంకుమ లేదు. (సభలో నవ్వులు) ఇదీ అసలు నిజం. అందుకనే చెప్పడం జరిగింది అధ్యక్షా, ఏమనంటే..

Life's no life when Honor's left,
Man's a man when Honor's kept.
Nation's Honor and Nation's fame;
On life they have a prior claim.
With thoughts of these I do remain;
Unvexed with fear of loss or gain.

ఏదైనా గాని మాట ఇచ్చి నిలబెట్టుకోవడం అనేది అది ఒక ప్రత్యేకమైన గుణం. ఈరోజు మనం చూస్తున్నాము.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

వై.యస్.ఆర్.సున్నా వడ్డీ

38. మన ప్రభుత్వం 2020 ఏప్రిల్ 24న వై.యస్.ఆర్. సున్నా వడ్డీ పథకమును ప్రారంభించింది. ఈ పథకం అమలులో భాగంగా 2019-20 సం||నకు చెందిన రుణాలపై వడ్డీకి సంబంధించి రూ.1400 కోట్లను బదిలీ చేయడం జరిగింది. తద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని 8 లక్షల 78 వేల 874 స్వయం సహాయక సంఘాలకు చెందిన 90 లక్షల 37 వేల 254 మంది మహిళలు లబ్ధి పొందారు. ఏప్రిల్ 2021లో ఈ పథకానికి 1,112 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగింది. 2021-22 సంవత్సరంలో 1,112 కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఇంచుమించు 9లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా 90లక్షల మంది మహిళలు లబ్ధి పొందారని మీకు తెలియజేస్తున్నాను)

వై.యస్.ఆర్.చేయూత

"మహిళలను అభివృద్ధి చేయవలసిన అవసరం లేదు. నిజం చెప్పాలంటే అభివృద్ధికే మహిళల సహకారం అవసరం" అన్నారు- ఐక్యరాజ్యసమితి మాజీ సెక్రటరీ జనరల్ కోఫీ అన్నన్‌గారు.

ఆర్థిక స్వాతంత్ర్యం, అధికారం పొందిన మహిళలు, వారి కుటుంబాలు, సమాజం మరియు జాతీయ, ఆర్థిక వ్యవస్థలకు ఎక్కువ సహకరిస్తారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు 2030ని సాధించటానికి మహిళా సాధికారత తోడ్పడుతుంది.

("మహిళలను అభివృద్ధి చేయవలసిన అవసరం లేదు. నిజం చెప్పాలంటే అభివృద్ధికే మహిళల సహకారం అవసరం" అన్నారు)

39. 2020 ఆగస్టు 12న, వై.యస్.ఆర్.చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించడం ద్వారా మన ప్రభుత్వం తన మరో వాగ్దానాన్ని నెరవేర్చడం జరిగింది. సామాజిక, ఆర్థిక సాధికారత వైపు నడిపించడానికి 45-60 సంవత్సరాల మధ్య వయస్సు గల షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల మరియు అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన 23 లక్షల 76 వేల మంది మహిళా లబ్దిదారులకు 4,455 కోట్ల రూపాయలు సహాయాన్ని అందించాము. రెండవ విడత ఆర్థిక సహాయం కూడా త్వరలో విడుదల చేయడానదికి ప్రతిపాదిస్తున్నాను. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల మహిళలకు కూడా ఇదే విధమైన ఆర్థిక సహాయాన్ని అందించుటకు ప్రభుత్వం నిర్ణయించింది.

(45-60 సంవత్సరాల మధ్య వయస్సు గల షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల, అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 23 లక్షల 76 వేల మంది మహిళా లబ్దిదారులకు 4,455 కోట్ల రూపాయల సహాయాన్ని అందించాము.)

40. 'దిశ' అమలులో భాగంగా, మహిళల భద్రత, రక్షణ మరియు సాధికారత దిశగా ప్రభుత్వం మహిళా రక్షకభట నిలయాలను 'దిశ రక్షకభట నిలయాలు' గా మార్పు చేయడం, 'దిశ మొబైల్ యాప్' ను ఏర్పాటుచేయడం, ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలలను బలోపేతం చేయడం వంటి అనేక చర్యలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 700 మహిళా సహాయక డెస్కులు ఏర్పాటు చేయబడ్డాయి.

41. **ఐదో సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'లింగ సమానత్వం' మరియు ఎనిమిదో సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'నిరంతర, సమగ్ర మరియు స్థిరమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, పూర్తి ఉత్పాదకతతో కూడిన ఉపాధిని కల్పించడంలో భాగంగా ఎంతో ముఖ్యమైన విషయం ఏమిటంటే మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం, పోషణ మరియు సంక్షేమం కోసం వనరులను కేటాయించడం ప్రభుత్వ కర్తవ్యం.** 2021-22 మొత్తం బడ్జెట్ వ్యయంలో, పిల్లల అభివృద్ధికి 16,748 కోట్ల 47 లక్షల రూపాయలు

మరియు మహిళల అభివృద్ధికి 47,283 కోట్ల 21 లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.'

(పిల్లల అభివృద్ధికి 16,748 కోట్ల 47 లక్షల రూపాయలు, మహిళల అభివృద్ధికి 47,283 కోట్ల 21 లక్ష రూపాయలు ఖర్చు అవుతుందని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.')

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

సంక్షేమం-సమానత్వ సాధన

'న్యాయ-అన్యాయాల అంతరం లేకుండా వర్షం అందరిపై సమంగా

కురిసినట్టుగానే, మీ వాత్సల్యమును కూడా అందరిపై సమానంగా చూపండి'

అని గౌతమ బుద్ధుడు బోధించాడు అనే విషయం మనందరకీ తెలిసినదే.

42. **సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'స్థిరమైన పురోగతిని నమోదు చేయడం'** సమర్థవంతమైన సామాజిక మౌలిక సదుపాయాలను నిర్మించడం అత్యవసరం. ఈ లక్ష్యం కొరకు పేద, వెనుకబడిన మరియు బలహీన వర్గాల అవసరాలు మరియు ప్రాధాన్యతలను సమగ్ర పద్ధతిలో పరిష్కరించాలని పిలుపునిచ్చింది. అన్ని వర్గాల పౌరుల సంక్షేమానికీ, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, వెనుకబడిన తరగతుల, ఆర్థికంగా వెనుకబడిన తరగతుల మరియు అల్పసంఖ్యాక వర్గాల వారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడానికి నవరత్నాల కార్యక్రమాలు మరియు ప్రభుత్వ ఇతర పథకాలు రూపొందించబడ్డాయని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

వై.ఎస్సార్ . బీమా

43. 2020 అక్టోబర్ 21 నాడు 1కోటి 41 లక్షల మంది అర్హతగల పేద కుటుంబాలకు ఉచిత బీమా అందించే ఉద్దేశంతో 100శాతం ప్రీమియం ఖర్చును తానే భరిస్తూ ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రారంభించింది.

(100శాతం ప్రీమియం ఖర్చును తానే భరిస్తూ ప్రభుత్వం వైఎస్సార్ బీమా పథకాన్ని ప్రారంభించింది.)

ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబాలు నిరాశ్రయులు అవకుండా ఉండాలని ధృఢ సంకల్పంతో ప్రభుత్వమే తన సొంత నిధుల నుండి 12,039 మంది మరణించిన కుటుంబాలకు 254కోట్ల రూపాయలను క్లెయిమ్ మొత్తాన్ని చెల్లించింది. 2021-22 ఆర్థిక సంవత్సరములో ఈ వైఎస్సార్ బీమా పథకానికి 372 కోట్ల రూపాయలను ప్రతిపాదిస్తున్నాను.

వృత్తిదారులకు సంక్షేమ పథకాలు, జీవనోపాధి -ఆర్థిక సహాయం

44. **వైఎస్సార్ వాహన మిత్ర పథకం** ద్వారా ప్రభుత్వం ఆటో, టాక్సీ మరియు మేక్సీక్యాబ్ కలిగి ఉన్న 2లక్షల 83వేలమంది డ్రైవర్లకు 283కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేసింది. **వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం** క్రింద ప్రభుత్వం 81 వేల చేనేత కుటుంబాలకు 194కోట్ల 46 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసింది. **జగనన్న చేదోడు పథకం** 10లక్షల చిరు వ్యాపారులకు వారి మూలధన అవసరాల నిమిత్తం మరియు మార్కెట్‌లో లభించే ఇతర అధిక వడ్డీ రేట్ల నుండి ఉపశమనం పొందడానికి, వడ్డీ లేని రుణాలు రూ. 10,000 చొప్పున మొత్తం రూ.1000కోట్లు అందిస్తున్నాము. **జగనన్న చేదోడు పథకం** ద్వారా రజకులు, నాయి బ్రాహ్మణులు, దర్జీలు, ధోభీలు మొదలగు 2లక్షల 85వేల మంది లబ్దిదారులకు 285 కోట్ల రూపాయల విడుదల చేయడం జరిగింది. ఈ పథకాల ద్వారా **ఎనిమిదో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన ఉత్పాదకతతో కూడిన ఉపాధి** మరియు గౌరవ ప్రదమైన పని **కల్పించడం, 1వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన పేదరిక నిర్మూలన మరియు 10వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన అసమానతల తగ్గింపు'లను** సాధించగలుగుతున్నాము.

ఉప ప్రణాళికలు

అభివృద్ధి సూచికలలోని అంతరాలను తగ్గించడానికి, షెడ్యూల్డ్ కులాల,షెడ్యూల్డ్ తెగల మరియు వెనుకబడిన తరగతులకు చెందిన సమాజాల వ్యయం, ప్రయోజనాలు మరియు అభివృద్ధి కొరకై జనాభా ప్రాతిపదికన ఉపప్రణాళికలు రూపొందించబడ్డాయి.

వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళిక

45. మన ప్రభుత్వం వెనుకబడిన తరగతులను బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అనికాక బ్యాక్ బోన్ క్లాసెస్ అని పరిగణిస్తుంది.

(మన ప్రభుత్వం వెనుకబడిన తరగతులను బ్యాక్‌వర్డ్ క్లాసెస్ అనికాక బ్యాక్ బోన్ క్లాసెస్‌గా పరిగణిస్తుంది.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రణాళికల మెరుగైన అమలు కోసం, 139 ఉప కులాలతో కూడిన వెనుకబడిన తరగతుల సమాజాల (కమ్యూనిటీల) కొరకు 56 కొత్త బిసి కార్పొరేషన్‌లను ఏర్పాటు చేయడం ఈ ప్రభుత్వం సాధించిన మరో మైలురాయి. మన ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 33,500 కోట్ల రూపాయలను 2కోట్ల 71లక్షల 37వేల 253 వెనుకబడిన తరగతుల చెందిన లబ్దిదారుల కొరకై ఖర్చు చేసింది. వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళికలకు 28,237 కోట్ల 65లక్షల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను.

(వెనుకబడిన తరగతుల ఉప ప్రణాళికలకు 28,237 కోట్ల 65లక్షల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

కాపు సంక్షేమం

46. కాపు సామాజిక వర్గం సంక్షేమం మన ప్రభుత్వ విధానాలలో ఒక ముఖ్యమైన విషయం. కాపు సంక్షేమానికై స్పష్టమైన కేటాయింపులు చేయడం జరిగింది. జీవనోపాధి సహాయమునకై కాపు మహిళలకు ప్రతి సంవత్సరం 15,000 రూపాయలు ఇస్తున్నాము. కాపు నేస్తం పథకం క్రిం 2021 -22 సంవత్సరంలో 500 కోట్ల రూపాయలు ప్రతిపాదించడమైనది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి కాపు సామాజిక వర్గ సంక్షేమానికి 3,306 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాలకు కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(కాపు సామాజిక వర్గ సంక్షేమానికి 3,306 కోట్ల రూపాయలు వివిధ సంక్షేమ పథకాలకు కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(అధ్యక్షా, ఇప్పుడు కూడా ప్రతిపక్ష సభ్యులు సభలో ఉండి ఉంటే బాగుండుననిపిస్తోంది. ఎందుకంటే వాళ్ల అప్పుడు చెప్పిన మాటలు ఎంతవరకు నిజాలు అయ్యాయో, ఇప్పుడు చెప్పిన మాట కంటే ఎంత ఎక్కువ నిజం అవుతుందో ఒక్కసారి గమనించాలని కోరుతున్నాను.)

షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక

47. 2021-22 సం.లో షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళికకు 17,403కోట్ల 14 లక్షల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సరపు కేటాయింపులకంటే 22.4శాతం (రూ.14,218.76కోట్లు)

(ఇది గత సంవత్సరపు కేటాయింపులకంటే 22.4శాతం (రూ.14,218.76కోట్లు ఎక్కువ)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళిక

48. షెడ్యూల్డ్ తెగల ఉప ప్రణాళికకు 6,131 కోట్ల 24 లక్షల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సరపు కేటాయింపుల కంటే 27.25శాతం (రూ.4,814.5కోట్లు) ఎక్కువ.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(రూ.4,814.5కోట్లు ఎక్కువ.)

అల్పసంఖ్యాక వర్గాల కార్యాచరణ ప్రణాళిక

49. అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన అవసరాన్ని భారత రాజ్యాంగం స్పష్టంగా తెలియజేస్తుంది. అనేక జాతీయ స్థాయి కమిటీలు మరియు నిపుణులు అధిక సంఖ్యాక వర్గాల వారితోపాటు అల్పసంఖ్యాక వర్గాల సమాన అభివృద్ధి యొక్క అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ లక్ష్య సాధనకై డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు అల్పసంఖ్యాకవర్గాల వారి కోసం 4శాతం రిజర్వేషన్లు ప్రారంభించారు. ఇది నిజంగా ఈ వర్గాలవారికి ఒక వరం.

(ఈ లక్ష్య సాధనకై డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారు అల్పసంఖ్యాకవర్గాల వారి కోసం 4శాతం రిజర్వేషన్లు ప్రారంభించారు. ఇది నిజంగా ఈ వర్గాలవారికి ఒక వరం.)

అల్పసంఖ్యాక వర్గాలవారికి తగిన వనరులను కేటాయించడం కూడా అంతే ముఖ్యం. మైనారిటీ కార్యాచరణ ప్రణాళిక ద్వారా మైనారిటీలకు కేటాయింపులను బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది.

(మైనారిటీ కార్యాచరణ ప్రణాళిక ద్వారా మైనారిటీలకు కేటాయింపులను బడ్జెట్‌లో పొందుపరచడం జరిగింది.)

తద్వారా మైనారిటీల దీర్ఘకాలిక అవసరం తీరింది. ఇది కేటాయింపులు, ఖర్చులను కాలానుగుణంగా గుర్తించటానికి, పర్యవేక్షించడానికి తద్వారా వారి సంపూర్ణ సంక్షేమం మరియు అభివృద్ధికి ఉపయోగపడుతుంది. అల్పసంఖ్యాకవర్గాలకు 3,840 కోట్ల 72 లక్షల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఖర్చు పెట్టడానికి ప్రతిపాదిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

<u>వైఎస్సార్ పెన్షన్ కానుక</u>

50. తన పాదయాత్రలో పింఛనుదారుల దుస్థితిని చూసిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి గారు పింఛను మొత్తాన్ని ఒకేసారి నెలకు రూ.1,000 నుండి రూ.2,250లకు పెంచడమేకాక, ప్రతి నెల 1వ తేదీన పింఛనదారుల ఇంటివద్దే గ్రామ మరియు వార్డు వాలంటీర్ల ద్వారా అందచేస్తున్నాము. దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధిగ్రస్తులైన పింఛనుదారులకు 10,000 రూపాయలు అందిస్తున్నాము. పెన్షన్ల పద్దు ముందు ప్రభుత్వంతో పోలిస్తే మూడు రెట్లు పెరిగింది. ఈ ప్రతిపాదిత కేటాయింపుల ద్వారా **10వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన అసమానత తగ్గింపులు మరియు 1వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన పేదరిక నిర్మూలన** లక్ష్యాలను సాధించగలుగుతున్నాము.

(జనవరి 1వ తేదీ నుంచి రూ. 2,250 నుంచి రూ.2,500లు, ఆ తరవాత రూ.2,750లు కాబోతుంది.)

విద్య
ఇహమునందు బుట్టి ఇంగితమెరుగని
జనుల నెంచిచూడ స్థావరములు
జంగమాదులనుట జగతిని పాపము
విశ్వదాభిరామ వినురవేమ

మానవుడిగా పుట్టినందుకు జ్ఞానం సంపాదించాలి. జ్ఞానం లేనివాడు పశుపక్ష్యాదులతో సమానం. కాబట్టి జ్ఞానార్జనే మానవజన్మ పరమార్థం అంటున్నాడు యోగి వేమన.

(మనందరికీ తెలిసిన విషయం. వేమన గారు కడప జిల్లాలో జన్మించి చాలా సామాన్యమైన విషయాలు తరతరాలుగా, ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే విధంగా తన పద్యాల ద్వారా, తన వ్రాత ద్వారా తెలియపరిచిన విషయం, ఈరోజుకి కూడా వేమన అంటే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా యావత్తు భారతదేశమంతా గర్వపడే రచయిత.)

జగనన్న అమ్మ ఒడి

51. చదువు విలువ తెలిసిన ప్రభుత్వమిది. పిల్లల్ని బడికి పంపడంలో అమ్మల పాత్ర ఏమిటో తెలిసిన ప్రభుత్వమిది. అందుకే పిల్లలకు బడి, గుడి, నుడి అమ్మఒడియే అని తలించి అమ్మఒడి పథకాన్ని ప్రారంభించిన మన ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న లక్షల మందికి ఉపయోగపడేలా వారి మాతృమూర్తుల ఖాతాల్లో ఏటా పదిహేను వేల రూపాయలు జమ చేస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

విద్యార్జనకు పేదరికం అడ్డురాకూడదని, గౌరవ ముఖ్యమంత్రి గారు గట్టిగా నమ్ముతారు. వరుసగా రెండవ సంవత్సరం, జగనన్న అమ్మఒడి పథకం క్రింద ప్రభుత్వం 44 లక్షల 49 వేల మంది తల్లులకు 15వేల రూపాయలు చొప్పున అందించడంతో84 లక్షల మంది పిల్లలు లబ్ధి పొందారు.

(44 లక్షల 49 వేల మంది తల్లులకు 15వేల రూపాయలు చొప్పున అందించడంతో84 లక్షల మంది పిల్లలు లబ్ధి పొందారు.)

వరుసగా 2021-22 సం.లో జగనన్న అమ్మఒడి పథకం ద్వారా 6,107కోట్ల 36 లక్షల రూపాయల అర్హత కలిగిన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీచేయబడుతుంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నాడు-నేడుః పాఠశాలలకు మౌళిక సదుపాయాల కల్పన

"ప్రపంచాన్ని మార్చటానికి మీరు ఉపయోగించగలిగిన అత్యంత శక్తివంతమైన ఆయుధం విద్య" అన్నారు నెల్సన్ మండేలా.

(అధ్యక్షా, ఇక్కడ కొంతమంది గొప్ప వ్యక్తులను, అంటే ప్రపంచ వ్యాప్తంగా భూమిపై పుట్టిన గొప్ప వ్యక్తులను స్మరించుకునేదానికి ఒక అవకాశం. Nelson Rohihlahla Mandela సౌత్ ఆఫ్రికా దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే కాకుండా, స్వాతంత్ర్యం వచ్చిన తరవాత 1994 నుంచి 1999వరకు మొట్టమొదటి ప్రెసిడెంట్‌గా జాతి వివక్ష, విభజన లేకుండా పాలించిన వాళ్లకు, పాలింపబడ్డ వాళ్లకు ఇద్దరికీ ఎటువంటి సమస్యలు లేకుండా ట్రాన్స్‌ఫర్మేషన్ చేసిన గొప్ప వ్యక్తి. Colonial Rule తరవాత చాలా దేశాలకు స్వాతంత్ర్యం వచ్చింది. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తరవాత దశాబ్దాల కొలది పాలించినవాళ్లకు, పాలించబడ్డ వాళ్లకు ఈరోజుకి కూడా ఇంకా సమస్యలు ఉంటున్నాయి. Nelson Rohihlahla Mandela గొప్పతనం ఏమంటే, చాలా జాగ్రత్తగా ట్రాన్స్‌ఫర్మేషన్ చేసి, ఒక టర్మ్ తరవాత రెండో టర్మ్ వద్దు అని స్వతహాగా వదిలిపెట్టిన గొప్ప వ్యక్తి ఆయన. స్వాతంత్ర్యం కోసం పోరాడేటప్పుడు దాదాపు 27సంవత్సరాలు జైలులో ఏకాంతంగా ఉన్నారు. ప్రపంచ చరిత్రలో చూసినట్లయితే ప్రజాస్వామ్యానికి, సామాజిక న్యాయానికి తాను ఒక చిహ్నంగా మిగిలిపోయి, నోబెల్ ప్రైజ్ అందుకోవడమే కాకుండా "ఫాదర్ ఆఫ్ ది నేషన్" అని సౌతాఫ్రికా బిరుదు కూడా అందుకున్నారని ఈరోజు గుర్తు చేస్తున్నాను. ఇటువంటి గొప్ప వ్యక్తి అన్న మాటలు ఎందుకు చెబుతున్నానంటే, ఈ ప్రోగ్రామ్ కూడా అటువంటి గొప్ప ఆలోచనతో కూడిన ఒక మానవ జాతికి ఉపయోగపడే ప్రోగ్రామ్ అని తెలియజేస్తున్నాను.)

52. మన బడి-నాడు నేడు పథకం క్రింద మన ప్రభుత్వం, **4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన "నాణ్యమైన విద్య మరియు జీవిత కాల అభ్యసన అవకాశాలు కలిగించడం"** సాధించే దిశలో పాఠశాలలో 9మౌళిక సదుపాయాలను మెరుగుపరుస్తోంది. మొదటి దశలో 15,715 పాఠశాలలు ఇప్పటికే ఆధునీకరించబడ్డాయి. 2021 ఏప్రిల్ 15న ప్రారంభమయ్యే ఈ పథకం రెండవ దశలో భాగంగా 16,345 విద్యాసంస్థలు ఆధునీకరించబడతాయి. ఈ పథకం కోసం 2021-22 సం.లో 3,500కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ఈ పథకం కోసం 2021-22 సం.లో 3,500కోట్ల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

53. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా 1 నుండి 10వ తరగతి వరకు విద్యార్థులకు గుడ్డు, చిక్కి మొదలైన పోషక పదార్థాలను కూడా అందించడానికి ప్రభుత్వం **జగనన్న గోరుముద్ద** పథకాన్ని ప్రారంభించింది.

(చిక్కి చాలా న్యూట్రిషియన్‌గా, ఆరోగ్యకరంగా ఉండాలని చిక్కి మీద గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా డీటెయిల్డ్ రీసెర్చ్ చేసిన మాటను ఈరోజు సభకు తెలియజేస్తున్నాను.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ అదనపు ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది.

(ఈ అదనపు ఖర్చును రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుంది.)

జగనన్న విద్యాకానుక పథకం క్రింద 2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న 43 లక్షలదిమంది విద్యార్థులకు ప్రభుత్వం **రెండు/మూడు** జతల స్కూల్ యూనిఫారములు, ఒక జత బూట్లు, రెండు జతల సాక్సులు, ఒక బెల్టు, పాఠ్య పుస్తకాలతో పాటు నోటు మరియు వర్క్ పుస్తకాలు మొదలై వాటితో కూడుకున్న ఒక కిట్‌ను అందిస్తున్నాం. **ఈ విద్యా సంవత్సరం నుండి అందరు విద్యార్థులకు ఒక ఆంగ్ల-తెలుగు నిఘంటువును కూడా ఇవ్వడానికి మన ప్రభుత్వం సంకల్పించింది.**

(ఈ విద్యా విధాన రూపకల్పనలో బ్రహ్మాండమైన విద్యా విధానం ఇవ్వడంతోపాటు పిల్లలలో అసమానతలు ఉండకూడదు, బడికి వెళ్లే పిల్లలందరూ సమానంగా ఉండాలి, గ్రామీణ ప్రాంతాలలో చూసినట్లయితే ఆర్థికంగా ఉన్నవాళ్లు ఒక యూనిఫాం వేసుకుని రావడం, ఆర్థికంగా వెనుకబడిన వాళ్లకు యూనిఫాం ఉండకపోవడం, కొన్ని పాఠశాలల్లో యూనిఫామ్సే ఉండకపోవడం, పిల్లల్లో చిన్నప్పటి నుంచీ అసమానతలు లేకుండా చదువు కరెక్టుగా ఉండాలి, పిల్లలు ఒకరితో ఒకరు సమానంగా ఉండాలి, ఎక్కడా నేను తక్కువ అనే భావన పిల్లల్లో లేకుండా కాన్ఫిడెన్స్‌తో ముందుకు పోవాలని రూపకల్పన చేసిన ఈ ప్రోగ్రాం అని మీ అందరికీ తెలియజేస్తున్నాను. అంటే, ఈ విద్యా విధానం రూపకల్పనలో ఎంత లోతు ఉందనేది మనం ఒక్కసారి గమనించాల్సిన అవసరం ఉంది.)

జగనన్న విద్యా దీవెన మరియు జగనన్న వసతి దీవెన :

విద్య అంటే విషయాలను బట్టీ పట్టడమే కాదు, మనస్సును ఆలోచింప చేసే దిశగా శిక్షణ - అల్బర్ట్ ఐన్‌స్టీన్

(అల్బర్ట్ ఐన్‌స్టీన్ గొప్ప వ్యక్తి, భౌతిక శాస్త్రవేత్తల్లో ఎక్కువ పేరుగాంచిన శాస్త్రవేత్త. ఆయన The famous equation $E = mc^2$. It means "energy equals **mass** times the **speed of light** squared." 1921వ సంవత్సరంలో అల్బర్ట్ ఐన్‌స్టీన్ కూడా నోబెల్ ప్రైజ్ అందుకోవడం జరిగింది. ఇంతకుముందు చెప్పినట్లుగా గొప్ప వ్యక్తులు, సమాజానికి, ప్రపంచానికి ఏవిధంగా కాంట్రిబ్యూట్ చేసిన వాటిని ఈరోజు స్మరించుకోవాలి. ఎందుకంటే ఇటువంటి గొప్ప వ్యక్తుల స్ఫూర్తి తీసుకుని మనం బడ్జెట్‌లు రూపకల్పన చేస్తున్నాము. మనం వాడుక భాషలో కూడా బాగా మేధావి, పెద్ద మేధావి, మంచి

తెలివైనవాడు అంటే అబ్బా నువ్వు పెద్ద ఐన్‌స్టీన్‌వా అంటారు. అట్లాంటి గొప్ప వ్యక్తి కాబట్టి ఈరోజు స్మరించుకుంటున్నాము.)

54. ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్యను పొందడానికి వీలుగా ఆహారం, వసతి గృహ ఖర్చులను భరించడానికి, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించడానికి రః పథకాలు ఉద్దేశించబడినవి. కాలేజి యాజమాన్యాలు పారదర్శకతగా వ్యవహరించటం కోసం ఈ పథకాల ద్వారా విడుదలయ్యే నిధులను అర్హత కలిగిన విద్యార్థుల తల్లుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీచేస్తున్నాము. 2020-21 సం.నకు గాను జగనన్న **విద్యాదీవెనకు** 2,500 కోట్ల రూపాయలు, **జగనన్న వసతి దీవెన** కు 2,223 కోట్ల 15 లక్షల రూపాయల కేటాయింపులను ప్రతిపాదించడమైనది. *ఇంచుమించు రూ.5000కోట్లు.*

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

55. మొత్తం 2021-22 సం.కి మాధ్యమిక మరియు ఇంటర్మీడియట్ విద్యకు మొత్తం 24,624 కోట్ల 22 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదించడమైనది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(చరిత్రలో ఎప్పుడూ ఇంత కేటాయింపులు జరగలేదు.)

ఉన్నత విద్య

దొరలు దోచలేరు, దొంగలెత్తుకుపోరు
భ్రాతృ జనము వచ్చి పంచుకోరు
విశ్వర్థనంబు విద్యాధనంబురా
లలిత సుగుణజాల తెలుగుబాల.

కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు చెప్పినట్లుగా విద్య అనే సంపదను దొరలు దోచుకోలేరు. దొంగలు దొంగిలించలేరు. అన్నదమ్ములు, అక్కచెల్లెళ్లు వచ్చి దాన్ని పంచుకోలేరు. ప్రపంచాన్ని అభివృద్ధి చేసేది విద్య మాత్రమే.

(జంధ్యాల పాపయ్య శాస్త్రిగారు పుష్పవిలాపం, కుంతీకుమారి లాంటి గొప్ప కావ్యాలు రాశారు. వారి గొప్పతనం ఏమంటే, ఆ కావ్యాల్లో అధికారానికి, అభ్యర్థనకు మధ్యలో ఏవిధమైన ప్లీ ఉంటుందో, అదేవిధంగా తెలివితేటలకు, అజ్ఞానానికి ఏవిధంగా తేడా ఉంటుందో తెలియపరిచిన వ్యక్తి. ఇది గట్టి గా నమ్మిన సిద్ధాంతం మన ప్రభుత్వానిది.)

56. జాతీయ విద్యా విధానం -2020కి అనుగుణంగా, 2020-21 విద్యాసంవత్సరం నుండి సవరించిన యు.జి. ప్రోగ్రామ్ పాఠ్యాంశాలను ఇంజనీరింగ్, బి.ఎ., బి.ఎస్.సి., బి.కామ్. మరియు ఇతర పట్టభద్రుల కోర్సులలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. సవరించిన పాఠ్యప్రణాళిక, ఫలితం ఆధారితమైనదే కాకుండా జీవిత నైపుణ్యం , నైపుణ్య అభివృద్ధి కూడిన ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టమ్ మరియు విద్యార్థుల ఉపాధిని పెంచడానికి పది నెలల తప్పనిసరి ఇంటర్న్‌షిప్ అనేది సవరించిన పాఠ్యాంశాల యొక్క ముఖ్య లక్షణాలలో ఒకటి.

(ఈరోజు గమనించినట్లయితే, అడ్వాన్స్డ్ కంట్రీస్ అయిన జర్మనీ, జపాన్, ఎన్నో దేశాల్లో ఉపాధిని పెంచడానికి ప్రతి నెలలో తప్పనిసరిగా internship should be a part of education process at the higher level. ఇది కచ్చితంగా ఫాలో అవుతున్నారు.)

ఇదే కాకుండా, మన రాష్ట్రంలో 2018-19 సం. లో 32.4శాతం గా ఉన్న ఉన్నత విద్యలో గల స్థూల నమోదు నిష్పత్తిని, 2024-25 నాటికి 70శాతం మరియు 2035 నాటికి 90శాతం వరకు పెంచే వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించడం జరిగింది.

(2018-19 సం. లో 32.4శాతం గా ఉన్న ఉన్నత విద్యలో గల స్థూల నమోదు నిష్పత్తిని, 2024-25 నాటికి 70శాతం మరియు 2035 నాటికి 90శాతం వరకు పెంచే వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించడం జరిగింది.)

ఉన్నత విద్య యొక్క నాణ్యతను నిర్ధారించడానికి, రాబోయే 5 సంవత్సరాలలో అన్ని విశ్వవిద్యాలయాలు మరియు 50శాతం కళాశాలలు నేషనల్ అసెస్మెంట్ మరియు అక్రిడిటేషన్ కౌన్సిల్ (N.A.A.C) చేత గుర్తింపు పొందాలనే ఉద్దేశ్యంతో క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ ను స్థాపించడం జరిగింది. 2021-22 సం.లో ఉన్నత విద్య కోసం 1,973కోట్ల 16లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదించడమైనది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

యువజన సంక్షేమం – నైపుణ్య అభివృద్ధి మరియు ఉపాధి

57. మన రాష్ట్రానికి చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు క్రీడా విభాగాల్లో రాణిస్తున్నారు. క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా, 36 క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.

(36 క్రీడా వికాస కేంద్రాల నిర్మాణం పూర్తి చేయడం జరిగింది.)

ఇంకా 79 క్రీడా వికాస కేంద్రాల పనులు పురోగతిలో ఉన్నాయి. కడపలోని **డాక్టర్ వై. యస్.ఆర్. స్పోర్ట్స్ స్కూల్** ఖేలో ఇండియా స్టేట్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గా గుర్తించబడింది.

58. **ఈ రంగాల ద్వారా 4వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన సమగ్ర మరియు సమానమైన నాణ్యమైన విద్యను నిర్ధారించడం మరియు అందరికీ జీవితకాల అభ్యాస అవకాశాలను ప్రోత్సహించడం మరియు 10వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన "అసమానతల తగ్గింపు"** లక్ష్యాలను సాధిస్తున్నాము.

గృహ నిర్మాణం

మీ స్వప్నం బలమైనదైతే , మీ ఆకాంక్షలో చిత్తశుద్ధి ఉంటే విశ్వంలోని సమస్త శక్తులూ ఒక్కటై మీ కలను నిజం చేస్తాయి అంటాడు పాలో కొయిలో అనే ప్రఖ్యాత రచయిత.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(Paulo Coelho is also one of the famous modern day wirtter, "The Alchemist " అని ఫేమస్ బుక్ కూడా రాశాడు.)

(I repeat, **మీ స్వప్నం బలమైనదైతే , మీ ఆకాంక్షలో చిత్తశుద్ధి ఉంటే విశ్వంలోని సమస్త శక్తులూ ఒక్కటై మీ కలను నిజం చేస్తాయి అంటాడు.)**

(స్వాతంత్ర్యం వచ్చిన తరవాత, ఆంధ్రప్రదేశ్ అవతరణ తరవాత ఈరోజు విడిపోయిన ఆంధ్రప్రదేశ్ భాగమంతా లేఅవుట్ల పద్ధతిగా లెక్కేసినా కూడా నాకు తెలిసి ఇందులో నాల్గవ భాగం కూడా లేదు అని అనుకుంటున్నాను. ఈరోజు 30లక్షల పైగా ఇళ్లు నిర్మించడం గొప్ప యజ్ఞం లాంటిది. ఈ యజ్ఞం మన గౌరవ ముఖ్యమంత్రిగారు టేకప్ చేయడం జరిగింది. భగవంతుడే తోడై దీనిని చక్కగా చేస్తాడని నమ్ముతున్నాము.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

59. సంతృప్తికరమైన గృహకల్పన అవసరం తీరనప్పుడు, వ్యక్తుల మరియు కుటుంబాల శ్రేయస్సుపై ఇది ఎంతో గణనీయమైన ప్రభావం చూపిస్తుందనే విషయం అందరికీ తెలిసినదే. అవసరమైన మేరకు గృహాల కల్పన అనేది ఎప్పటి నుండో ప్రాథమిక హక్కుగా పరిగణింపబడుతోంది. ఇది ఇతర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను ఆనందంగా అనుభవించడంలో ఒక కీలక పాత్ర వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో 1.5 సెంట్ల చొప్పున, పట్టణ ప్రాంతాలలో 1సెంటు చొప్పున రూ.23,535 కోట్లు మార్కెట్ విలువగలిగిన 30లక్షల 76 వేల ఇళ్ల స్థల పట్టాలను మహిళా లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(రూ.23,535 కోట్లు మార్కెట్ విలువగలిగిన 30లక్షల 76 వేల ఇళ్ల స్థల పట్టాలను మహిళా లబ్దిదారులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఇది ఇతర ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కులను ఆనందంగా అనుభవించడంలో ఒక కీలక పాత్ర వహిస్తుంది. గ్రామీణ ప్రాంతాలలో 1.5 సెంట్ల చొప్పున, పట్టణ ప్రాంతాలలో 1సెంటు చొప్పున రూ.23,535 కోట్లు మార్కెట్ విలువ గలిగిన 30 లక్షల 76 వేల ఇళ్ల పట్టాలను మహిళా లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఇది 2014 జూన్ నుండి 2019 ఫిబ్రవరి మధ్య కాలంలో గత ప్రభుత్వం పంపిణీ చేసిన 4,63,697 ఇళ్ల పట్టాలతో పోలిస్తే ఆరు (6) రెట్లు ఎక్కువ అని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(ఈ పట్టాల పంపిణీ కార్యక్రమంలో అందరి మాదిరిగా నా నియోజకవర్గంలో కూడా తిరిగి చాలామందిని అడిగాను. ఏమమ్మా, ఇప్పుడు మన ముఖ్యమంత్రిగారు మీకు ఏదైతే ఆస్తి ఇస్తున్నారు, మీకు పుట్టింటివారు ఎప్పుడైనా ఇచ్చారామ్మా అని అడిగితే, పుట్టింటిలో కూడా ఇవ్వలేదు సర్ అని చాలామంది అన్నారు. ఎందుకంటే ఒక్కొక్కరికి పట్టా ద్వారా రూ.5లక్షల ఆస్తి ఇచ్చిన విషయాన్ని ఈరోజు గుర్తు చేస్తున్నాను. పుట్టింటి నుంచి ఇంత ఆస్తి ఎప్పుడైనా ఇచ్చారామ్మా అని చాలామందిని అడిగితే మాకు ఎప్పుడూ ఇవ్వలేదు సర్ అన్నారు.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

60. 28లక్షల 30వేల లబ్ధిదారులందరికీ రెండు దశలలో రూ.50,940 కోట్లు ప్రాజెక్టు విలువగల 28లక్షల 30వేల ఇండ్లను నిర్మించాలని మన ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు శక్తి నివ్వటమే గాక ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తోంది. **వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీల** పేరున 17,005 లే-అవుట్‌లలో ఇండ్ల స్థలాలు పంపిణీ చేయబడ్డాయి.

(వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీల పేరున 17,005 లేఅవుట్‌లలో ఇళ్ల స్థలాలు పంపిణీ చేయబడ్డాయి.)

ఈ లే-అవుట్‌లలో నీటి సరఫరా, విద్యుత్, అప్రోచ్ సదుపాయాలను ప్రభుత్వం అందిస్తోంది. పట్టణ ప్రాంతాలలో అర్హత కలిగిన మహిళా లబ్ధిదారులకు 2,62,000 టిడ్కో గృహాలకు సంబంధించిన 21,345 కోట్ల రూపాయల విలువగల అమ్మకపు ఒప్పందాలను కూడా మన ప్రభుత్వం అందజేస్తోంది. **10వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన 'నగరాలు మరియు మానవ నివాసాలను కలుపుకొని, సురక్షితంగా, సుస్థిరంగా మార్చడం మరియు అసమానతలను తగ్గించడం'** లకు అనుగుణంగా 2021-22 సం.గాను గృహ నిర్మాణం మరియు మౌళిక సదుపాయాల కల్పనకు 5,661 కోట్ల 57 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

గ్రామీణాభివృద్ధి

61. రాష్ట్రం సమర్థవంతంగా అభివృద్ధి చెందాలంటే గ్రామీణ జీవితాల సమగ్రాభివృద్ధి తప్పనిసరి. అనగా, గ్రామాలలో విద్య, ఉపాధి అవకాశాలు, మౌళిక సదుపాయాలు, గృహ నిర్మాణం, పౌరవ సౌకర్యాలు మరియు పర్యావరణ పరిస్థితులు అభివృద్ధి చెందాలి. గ్రామాలలో ఉత్పాదకతను మరింత పెంచడానికి ఆధునిక పద్ధతులు మరియు నైపుణ్యాలు గ్రామస్థులకు ఎప్పటికప్పుడు తెలిసి ఉండాలి. వ్యవసాయ ఆధునీకరణ, గ్రామీణ మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెట్టడం, విద్య మరియు ఆరోగ్యం పెంపు దిశగా చర్యలు చేపట్టడం, ఆదాయ మద్దతును చేకూర్చడం, సమర్థమంతమైన సమన్వయ యంత్రాంగాలతో సహకారం చేకూర్చడం ద్వారా గ్రామీణ అభివృద్ధికి మా ప్రభుత్వం విస్తృత బహుళ రంగ విధానం ద్వారా ఎంతో కృషి చేస్తూ ఉంది. స్థిరమైన జీవనోపాధిని సాధించడానికి మరియు గ్రామీణ ప్రాంతాలలో జీవనోపాధిని విస్తరించి మన్నికైన ఆస్తులను సృష్టించడానికి, 24 లైన్ విభాగాలతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ప్రభుత్వం వివిధ కన్వర్జెన్స్ కార్యక్రమాలను అమలు చేస్తోంది. 2020-21 సం.లో 2,593 లక్షల పనిదినాల కల్పనతోపాటు, 5,957 కోట్ల 60 లక్షల రూపాయల విలువగల వేతనాలు పంపిణీ చేయబడ్డాయి. ఇంతేగాక 68,367 వ్యవసాయ చెరువుల త్రవ్వకం మరియు 29,965 నీళ్లట్యాంకుల నుండి పూడికలను తొలగించడం జరిగింది. భవన నిర్మాణ సామాగ్రిని అందించే సహకారంలో భాగంగా 235 కిలోమీటర్ల సి.సి. రోడ్లు ఏర్పాటు, పాఠశాలలకు 502 కిలోమీటర్ల ప్రహరీ గోడల నిర్మాణం, 2,406 గ్రామ సచివాలయ భవనాల నిర్మాణం, 459 వైఎస్సార్ ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణం, 577 రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు పూర్తిగావించడమైనది. వీటికి గాను 3,600 కోట్ల రూపాయలను ఖర్చు చేయడమైనది. ఇంతేగాక 56,762 ఎకరాలలో ఉద్యానవన మొక్కల పెంపకం, 10,700 కిలోమీటర్ల పొడవు గల రోడ్లకు ఇరువైపుల మొక్కల పెంపకం, 3553 కిలోమీటర్ల పొడవుగల జగనన్న కాలనీలో ప్లాంటేషన్ చేయుటకు నిర్మాణ సామాగ్రి అందించడం జరిగింది. ఈ విధంగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పరిపాలన ఖర్చుతో కూడుకొని 10,200 కోట్ల 60 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

62. రాష్ట్రంలోని 162గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గాలలో, 1లక్ష మంది రైతులకు లబ్ది చేకూర్చే విధంగా 2.5 లక్షల ఎకరాల భూమిని నీటిపారుదల క్రిందకు తెచ్చేందుకు వైఎస్సార్ జలకళ కార్యక్రమంలో భాగంగా 2లక్షల బోర్లను ఉచితంగా అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

63. 2021-22 సంవత్సరంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధికి 18,580కోట్ల 70లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 11.19శాతం ఎక్కువ.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

పట్టణాభివృద్ధి

64. ఆసియా మౌలిక పెట్టుబడుల బ్యాంకు (A.I.I.B) అందిస్తున్న సహాయంలో భాగంగా రూ.5,000 కోట్ల వ్యయంతో, పట్టణ స్థానిక సంస్థలలోని 3.3 మిలియన్ల పట్టణ జనాభాకు త్రాగునీరు అందించడానికి, ఆంధ్రప్రదేశ్ పట్టణ నీటి సరఫరా ప్రాజెక్టును మా ప్రభుత్వం చేపట్టింది. అదేవిధంగా, జాతీయ సేవా స్థాయి ప్రమాణాలు ప్రకారం నీటి సరఫరా, పారిశుధ్యం, వరద నీటి నివారణ కాలువలు, రహదారులు, ఉద్యానవనాలు మొదలైన మౌలిక సదుపాయాల సేవలను అందించడానికి మరియు పౌరుల జీవన ప్రమాణాలను మెరుగుపరవడానికి , 110 పట్టణ- స్థాయి సంస్థలలో క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) (C.I.I.P) అమలు చేయడం జరుగుతుంది.

65. 120 పట్టణ స్థానిక సంస్థలలో 560 వైఎస్సార్ పట్టణ వైద్య కేంద్రాల ఏర్పాటును ప్రభుత్వం చేపట్టింది. అమృత్ పథకం క్రింద వివిధ పట్టణ స్థానిక సంస్థలలో రెండు దశలలో నీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ మరియు వరద నీటి నివారణ కాలువల నిర్మాణం వంటి వివిధ పనులను చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టులన్నియు 2021 డిసెంబర్ నాటికి పూర్తి అవుతాయని అంచనా.

66. మన ప్రభుత్వం పట్టణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా **6వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన అందరికి పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, మరియు 11వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన నగరాలు మరియు మానవ ఆవాసాలను సురక్షితంగా, సుస్థిరంగా సమగ్రంగా రూపొందించుట**'ను సాధించే దిశగా ముందుకు వెళ్తోంది. అన్ని పట్టణ స్థానిక సంస్థలలో మౌళిక సదుపాయాలు మరియు సేవలు ఏర్పాటు చేయడం వలన పట్టణ పౌరుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. 2021-22 సం.లో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు 8,727 కోట్ల 8లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 7.2 శాతం ఎక్కువ.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

(గౌరవ మంత్రివర్యులు పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు రూ.8,727కోట్ల 8 లక్షల రూపాయల కేటాయింపు ఇది గత సంవత్సరంతో పోలిస్తే 7.2శాతం ఎక్కువ.)

అడవులు – పర్యావరణం

67. అభివృద్ధి చెందుతున్న జీవవైవిధ్యం కోసం మరియు పౌరులకు స్థిరమైన జీవన స్థలాన్ని సృష్టించడం కోసం, హరితాంధ్ర ప్రణాళిక దిశగా ప్రభుత్వం అటవీ విస్తీర్ణాన్ని పెంపొందించదలచింది. ఇది భారీ కార్బన్ సింక్‌గా కూడా పనిచేస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు 2020 జూలై 22న , 71వ వన మహోత్సవమును ప్రారంభించారు. దీని ద్వారా, **13వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన వాతావరణ మార్పులను మరియు దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి అత్యవసర చర్యలు తీసుకోవడం మరియు**

15వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన భూసంబంధ పర్యావరణ వ్యవస్థల యొక్క స్థిరమైన వినియోగాన్ని రక్షించడం, పునరుద్ధరించడం మరియు ప్రోత్సహించడం, అడవులను స్థిరంగా నిర్వహించడం, ఎడారీకరణను ఎదుర్కోవడం మరియు భూసార క్షీణతను ఆపడమేకాక యథాస్థితికి తీసుకురావడం మరియు జీవవైవిధ్య నష్టాన్ని ఆపడంలో భాగంగా జగనన్న పచ్చతోరణ కార్యక్రమం క్రింద 9.5 కోట్ల విత్తనాలను నాటడం జరిగింది. 2021-22 సం.లో పర్యావరణ, అటవీ, విజ్ఞాన, సాంకేతిక విభాగానికి 806కోట్ల 47లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

సాగునీటి వనరులు

నీటికి సమస్యలను పరిష్కరించగలిగిన వారు ఎవరైనా రెండు రకాల నోబెల్ బహుమతులకు అర్హులు: ఒకటి శాంతికి, రెండవది విజ్ఞాన శాస్త్రానికి.

-జాన్ ఎఫ్ కెనడీ

(నీరు మనకు ఎంత అవసరమో జాన్ ఎఫ్ కెనడీ one of the most famous politicians the world have seen. అమెరికా దేశానికి 35వ రాష్ట్రపతి. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుతూ ఆ తరవాత తాను రాసిన "Profiles in Courage" రచనకు Pulitzer Prize అందుకోవడం జరిగింది. Unfortunately he was assassinated, but he still remains to be one of the popular Presidents that America has had.)

68. ప్రభుత్వం 54 జలయజ్ఞం ప్రాజెక్టులను చేపట్టగా, వాటిలో 14 పూర్తయ్యాయి. మిగిలిన 40 ప్రాజెక్టులు పూర్తయిన తరువాత, పెద్ద మరియు మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద 27 కోట్ల 62 లక్షల ఎకరాల కొత్త నీటిపారుదల సామర్థ్యం కల్పించబడటమేకాక 5కోట్ల 3లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరించబడుతుంది. బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టులో, 66.86శాతం హెడ్ వర్కులు, 91.69శాతం కుడి ప్రధాన కాలువ మరియు 69.96శాతం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తయ్యాయని మరియు పనులు వేగంగా జరుగుతున్నాయని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

(బహుళార్థసాధక ప్రాజెక్టు అయిన పోలవరం ప్రాజెక్టులో, 66.86శాతం హెడ్ వర్కులు, 91.69శాతం కుడి ప్రధాన కాలువ, 69.96శాతం ఎడమ ప్రధాన కాలువ పనులు పూర్తయ్యాయని, పనులు వేగంగా జరుగుతున్నాయని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

69. శ్రీకాకుళం జిల్లాలోని 9 మండలాలలో, 45,000 ఎకరాల విస్తీర్ణంలో నీటిపారుదల సామర్థ్యాన్ని సృష్టించే బొడ్డేపల్లి రాజగోపాల్ రావు వంశధార ప్రాజెక్టు 86శాతం పూర్తయింది. ఇది 2021 జూలై నాటికి పూర్తవుతుందని అంచనా వేయబడింది. వంశధార మరియు నాగావళి నదుల అనుసంధానం, మహేంద్రతనయ నదిపై ఆఫ్-షోర్ రిజర్వాయర్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు మరియు గజపతినగరం బ్రాంచ్ కాలువ, శ్రీ గొర్లె శ్రీరాములు నాయుడు మద్దువలస రిజర్వాయర్ ప్రాజెక్టు 2వదశ, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు దశ, కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు, నెల్లూరు మరియు సంగం స్రవంతి ప్రాజెక్టు, శ్రీ కృష్ణ దేవరాయ గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు మొదలగునవి మన ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర ప్రధాన ప్రాజెక్టులు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి అధిక శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు 2021-22 సం.లో పూర్తవుతాయని తెలియచేస్తున్నాను.

(ఇది అత్యంత ముఖ్యమైనది కాబట్టి, **శ్రీకాకుళం జిల్లాలోని 9 మండలాలలో, 45,000 ఎకరాల విస్తీర్ణంలో నీటిపారుదల సామర్థ్యం గల బొడ్డేపల్లి రాజగోపాల్ రావు వంశధార ప్రాజెక్టు 86శాతం పూర్తయింది. ఇది 2021 జూలై నాటికి పూర్తవుతుందని అంచనా వేయబడింది. వంశధార-నాగావళి అనుసంధానం, మహేంద్రతనయ నదిపై ఆఫ్-షోర్ రిజర్వాయర్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు, గజపతినగరం బ్రాంచ్ కాలువ, శ్రీ గొర్లె శ్రీరాములు నాయుడు మద్దువలస రిజర్వాయర్ ప్రాజెక్టు 2వ దశ, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు దశ, కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రాజెక్టు, నెల్లూరు మరియు సంగం స్రవంతి ప్రాజెక్టు, శ్రీ కృష్ణ దేవరాయ గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టు మొదలగునవి మన ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర ప్రధాన ప్రాజెక్టులు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి అధిక శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు 2021-22 సంవత్సరంలో పూర్తవుతాయని తెలియచేస్తున్నాను.)**

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతా కూడా కొత్త ప్రాజెక్టులు టేకప్ చేసి, వెనుకబడిన ప్రాంతాలు అయిన ఉత్తర కోస్తా, కరవు ప్రాంతాలన్నింటికీ ఈక్వల్‌గా డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగిందని ఇక్కడ గమనిస్తున్నాము.)

70. మన ప్రభుత్వం జలయజ్ఞం క్రింద నీటిపారుదల కొరకు నీటి లభ్యతను మెరుగుపర్చడం ద్వారా **9వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన స్థితిస్థాపకతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పన, సమగ్ర మరియు స్థిరమైన పారిశ్రామీకరణను మరియు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు 2వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన ఆకలిని తీర్చడం, ఆహార భద్రతను సాధించడం, పోషణను మెరుగుపర్చడం మరియు స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం**లను సాధించే దిశగా చర్యలు చేపడుతూ ఉంది. 2021-22 సం.లో నీటి పారుదల శాఖకు 13,237 కోట్ల 78 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదించడమైనది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 12.13శాతం ఎక్కువ.

(13,237 కోట్ల 78 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదించడమైనది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 12.13శాతం ఎక్కువ.)

పరిశ్రమలు మరియు మౌలిక సదుపాయాలు

"మార్పు యొక్క గాలులు వీచినప్పుడు గోడలు నిర్మించే వారు కొందరైతే, గాలి మరలు నిర్మించేవారు మరి కొందరు"

(మార్పు అనే గాలి వీచినప్పుడు కొంతమంది గోడలు నిర్మిస్తారట, కొంతమంది ఆలోచన కలిగిన వాళ్ళు, ముందుచూపు కలిగిన వాళ్లు, విజన్ కలిగినవాళ్లు గాలిమరలు నిర్మిస్తారన్న విధంగా ఈ ప్రభుత్వ ఆలోచన ఉంది.)

71. రాష్ట్రాన్ని వేగవంతమైన పారిశ్రామికీకరణ మార్గంలో నడిపించడానికి పెట్టుబడిదారుల ఆటంకాలను తొలగించి వారితో స్నేహపూర్వక విధానాలు అవలంబించి అనుకూలమైన వ్యాపార వాతావరణం, బలమైన పారిశ్రామిక మౌలిక సదుపాయాలు కల్పించాలన్న ప్రభుత్వ నిబద్ధతను ప్రతిబింబింపచేస్తూ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సర్వేలో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉంది. పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23 ద్వారా, పారిశ్రామిక అభివృద్ధి కోసం వైఎస్సార్ జగనన్న బడుగు వికాసం, విధానాలు మరియు పెట్టుబడుదారులకు జీవితకాలం ఉపయోగపడే ఎండ్-టు-ఎండ్ వ్యాపార నైపుణ్య కేంద్రమైన **వై.యస్.ఆర్. ఏ.పి.-వన్** మొదలగు ఉత్తమ విధానాలను ప్రభుత్వం చేపట్టింది.

72. 2020-21 సం.లో, కోవిడ్-19 మహమ్మారి ఉన్నప్పటికీ, మన రాష్ట్రం, ప్రపంచ మరియు దేశీయ పెట్టుబడిదారులకు నిరంతర ఆసక్తిని కలిగించగలిగింది. దీని ఫలితంగా **6,234 కోట్ల 64 లక్షల రూపాయలు పెట్టుబడులు రాగా,** 39,578 మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి. ఈ విధంగా **17వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన "అమలు చేసే విధానాలను బలోపేతం చేయడం మరియు స్థిరమైన అభివృద్ధి కొరకు ప్రపంచ భాగస్వామ్యాన్ని పునరుద్ధరించడం** " చేరుకుంటాము. అదనంగా, 117 పెద్ద కంపెనీలు తమ తమ యూనిట్లను మన రాష్ట్రంలో స్థాపించడానికి ఎంతో ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ కంపెనీల ద్వారా రూ.31,668 కోట్ల పెట్టుబడితో పాటు 67,716 మందికి ఉపాధి అవకాశాలు కూడా కల్పించబడతాయి.

73. కడప జిల్లా కొప్పర్తిలో 3,155 ఎకరాలలో, రూ.25వేల కోట్ల పెట్టుబడితో, 2లక్షల 50వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా మెగా ఇండస్ట్రియల్ హబ్‌ను మా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. ఇదే సమయంలో, స్థిరమైన పట్టణ మరియు పారిశ్రామిక మౌలిక సదుపాయాలను సృష్టించడానికి పారిశ్రామిక నడవలైన (కారిడార్లు) విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక నడవ (V.C.I.C), చెన్నై -బెంగళూరు పారిశ్రామిక నడవ (C.B.I.C) మరియు హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక నడవ (H.B.I.C)లతో వివిధ పారిశ్రామిక, నోడ్‌లను అభివృద్ధి వేయడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి వేస్తోంది.

74. కొవిడ్-19 మహమ్మారి కలిగించిన కష్టనష్టాలను తొలగించడానికి, ప్రభుత్వం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ **(M.S.M.E)** ల కోసం పునర్నిర్మాణ ప్యాకేజీని ప్రవేశపెట్టి, 11,238 యూనిట్లకు గాను, **904 కోట్ల 89లక్షల రూపాయల ప్రోత్సాహకాలను విడుదల చేసింది.** విద్యుత్‌పై లాక్డౌన్ సమయంలో కనీస డిమాండ్ ఛార్జీలను కూడా 3నెలల పాటు మా ప్రభుత్వం మాఫీ చేసింది. వైఎస్సార్ నవోదయం పథకం క్రింద 2,807 కోట్ల రూపాయల ప్రోత్సాహకాలను విడుదల చేసింది. విద్యుత్తుపై లాక్డౌన్ సమయంలో కనీస డిమాండ్ ఛార్జీలను కూడా 3 నెలల పాటు మా ప్రభుత్వం మాఫీ చేసింది. వైఎస్సార్ నవోదయం పథకం క్రింద 2,807 కోట్ల రూపాయల విలువైన 1లక్ష 2వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల రుణ ఖాతాలను పునరుద్ధరించడమైనది.

75. రాష్ట్రంలో మూడు గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. 2021 మార్చి 28 నుండి ఉయ్యాలవాడ నరశింహారెడ్డి ఓర్వకల్ విమానాశ్రయం షెడ్యూల్డ్ విమానాల సమన్వయంతో హైదరాబాద్ మరియు విశాఖపట్నంలకు వాణిజ్య సేవలను ప్రారంభించింది.

(I would like to bring to the notice of this House. కొత్త ఎయిర్‌పోర్టును గౌరవ ముఖ్యమంత్రిగారు ఇనాగరేట్ చేయడం జరిగింది. కొత్తగా ప్రారంభించిన విమానాశ్రయంలో ఫ్లైట్ ల్యాండ్ అయినప్పుడు పైలెట్ విధి కూడా ఏవిధంగా ఉంటుందంటే, ఫస్ట్ ఫ్లైట్‌ను ల్యాండ్ చేసిన పైలెట్ కూడా కర్నూలుకు చెందినవారు. ఎయిర్‌పోర్ట్ ఏవిధంగా ఉందని ఆయన్ని అడిగాము. ఇది ఫస్ట్‌క్లాస్ ఎయిర్‌పోర్ట్ సర్ అని పైలెట్ అన్నారు. ఫస్ట్‌క్లాస్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి రెండు సంవత్సరాలు పట్టింది. Raw-stageలో ఉండే ఎయిర్‌పోర్టును రెండు సంవత్సరాలు ఈ ప్రభుత్వం కష్టపడి ఈరోజు వినియోగంలోకి తీసుకురావడం జరిగింది. అంటే వాడుకలోకి తెచ్చేందుకు రెండు సంవత్సరాలు పడితే, అప్పుడే, రెండు సంవత్సరాల ముందే ప్రతిపక్షం వారు కొబ్బరికాయ కూడా కొట్టారు. ఇదీ వారి ఆలోచనలో, మన పరిపాలనా విధానంలో తేడాలు. ఇక్కడ విమానాశ్రయం పేరు కూడా ప్రస్తావించాలి. ఎందుకంటే మొదటినుంచీ కూడా భారతదేశమంతా కూడా బ్రిటీష్ పాలనకు ఎదురుతిరగడం, 1857లో సిపాయిల తిరుగుబాటుకు కంటే 10సంవత్సరాల ముందే ఉయ్యాలవాడ నరసింహారెడ్డిగారు కర్నూలు జిల్లా కోయిలకుంట్ల ప్రాంతానికి చెందినవారై కుందూనది ఒడ్డున ఉండే ఊరిలో జన్మించిన ఆయన ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను ఎదురించి సంబంధిత తహశీల్దార్‌ను హతమార్చి ఎదురుతిరిగిన తరవాత మొదటిసారిగా భారతదేశంలో ఆరోజు ఒక ఆలోచన కలిగింది. వేరే దేశంవారు వచ్చి మనల్ని పరిపాలించడమేమి, మన పాలన మనం చేసుకోవాలన్న చరిత్ర అందరికీ తెలిసిందే. అక్కడినుంచి పారిపోయి ఆ తరవాత బ్రిటీష్ వారితో, ఈస్ట్ ఇండియా కంపెనీతో కొట్లాడుతూ కంభం, గిద్దలూరు ఆ ప్రాంతాలంతా పోయి చివరికి తన దగ్గరున్న వాళ్లు ఒకరు మోసం చేసిన తరవాత తనను ఉరి తీశారు. కోయిలకుంట్లకు, జమ్మలమడుగుకు మధ్యలో "నొస్సం" అనే ఊరు వస్తుంది. దాదాపు కొన్ని సంవత్సరాలపాటు తన తలను "నొస్సం" ఊరులోనే ఉంచారు. ఆ నొస్సం కోట దగ్గర ఉరి తీసి

తలను వేలాడదీశారు. మనకు స్వాతంత్ర్య సమరయోధులు, స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారు, one of the first person, వారి గుర్తుగా ఓర్వకల్లు ఎయిర్‌పోర్ట్‌కు ఈరోజు గర్వంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డిగారి పేరు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

2021-22 సం.లో భోగాపురం గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం మరియు దగదర్తి గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తవుతుందని భావిస్తున్నాము.

76. ఆర్థిక మరియు ప్రాంతీయ అభివృద్ధి ప్రయత్నాలకు వ్యూహాత్మక దృష్టిని తీసుకురావడానికి కాన్సెప్ట్ సిటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కాన్సెప్ట్ సిటీలు ప్రభుత్వ తోడ్పాటుతో, ప్రైవేటు రంగం నేతృత్వంలో ఆర్థికాభివృద్ధికే ఒక ప్రత్యేకమైన మరియు సమగ్రమైన నమూనాలు అవుతాయని చెప్పవచ్చు. మొదటి దశలో ఒక్కొక్క కాన్సెప్ట్ నగరానికి 10 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం చొప్పున, మూడు కాన్సెప్ట్ నగరాలుగా అనంతపురం, తిరుపతి మరియు విశాఖపట్నంలను అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు.

77. 2021-22 సం.లో పారిశ్రామిక మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధికి 3,673 కోట్ల 34 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

ఇది **9వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన 'స్థితిస్థాపక మౌలిక సదుపాయాలను నిర్మించడం, సమగ్ర మరియు స్థిరమైన పారిశ్రామికీకరణ మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం**'లను సాధించడానికి సహాయపడుతుంది.

రవాణా మరియు రహదారి మౌళిక సదుపాయాలు

78. జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (NABARD), పునరావాస మరియు పునర్నిర్మాణ ప్రణాళిక (R.R.PLAN), వామ పక్ష ప్రభావిత ప్రాంతలలో రహదారి అనుసంధాన ప్రాజెక్టులు, (R.C.P.L.W.E), విదేశీ రుణ సహాయ (E.A.P.), ప్రాజెక్టుల క్రింద గ్రామీణ రహదారులను బలోపేతం చేయడం,

(ఇది ఎక్కువ శాతం విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాల్లో జరుగుతున్నాయి. దాదాపు అన్ని మండల హెడ్‌క్వార్టర్స్‌ను డబుల్ రోడ్డుతో కనెక్ట్ చేయడమే కాకుండా, ఎక్కడైతే వీక్ బ్రిడ్జెస్ ఉన్నాయో వాటి స్థానంలో కొత్త బ్రిడ్జెస్ కట్టడం.)
బి.టి యేతర రహదారులను బి.టి. ప్రమాణాలకు తగ్గట్టుగా మెరుగుపరచడం, మండల ప్రధాన కార్యాలయాలను అనుసంధానించే సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్ రహదారులుగా వెడల్పు

చేయడం మరియు వంతెనల నిర్మాణం వంటి పనులను ప్రభుత్వం చేపట్టింది. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ **రుణ** సహాయం ద్వారా 6,400 కోట్ల రూపాయలతో మా ప్రభుత్వం రెండు ప్రాజెక్టులను చేపట్టడం జరిగింది. 2021-22 సం.లో రవాణా, రోడ్లుచ భవనాల శాఖకు 7,594 కోట్ల 6 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదించడమైనది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఇంధన రంగం

79. ప్రభుత్వం రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్తును 18 లక్షల 40వేల వ్యవసాయ పంపు సెట్లకు సరఫరా చేయడమేగాక, 21 లక్షల 73 వేల షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల దేశీయ వినియోగదారులకు నెలకు 200యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తోంది. వీటితోపాటు గ్రామీణ ఉద్యానవన నర్సరీలకు, ధోభీ ఘట్లాకు, దారిద్ర్యరేఖకు దిగువనున్న (B.P.L) రజక సంఘాలకు, చాలా వెనుకబడిన కుల సంఘాలకు, చేనేత కార్మికులకు, క్షౌరశాలలకు, బంగారు అనుకరణ ఆభరణాల యూనిట్లకు కూడా ప్రత్యక్ష నగదు బదలీ పథకం ద్వారా రాయితీ విద్యుత్‌ను అందిస్తున్నాం. సూక్ష్మ, చిన్న పరిశ్రమలకు రాయితీ విద్యుత్‌ను అందించడం ద్వారా **7వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన, "సరసమైన, నమ్మకమైన, స్థిరమైన మరియు ఆధునిక విద్యుత్‌శక్తి అందించటం"**ను సాధిస్తున్నాం.

(ప్రభుత్వం రోజుకు 9 గంటల ఉచిత విద్యుత్తును 18 లక్షల 40వేల వ్యవసాయ పంపు సెట్లకు సరఫరా చేయడమేగాక, 21 లక్షల 73 వేల షెడ్యూల్డ్ కులాల మరియు షెడ్యూల్డ్ తెగల దేశీయ వినియోగదారులకు నెలకు 200యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తోంది. వీటితోపాటు గ్రామీణ ఉద్యానవన నర్సరీలకు, ధోభీ ఘట్లాకు, దారిద్ర్యరేఖకు దిగువనున్న (B.P.L) రజక సంఘాలకు, చాలా వెనుకబడిన కుల సంఘాలకు, చేనేత కార్మికులకు, క్షౌరశాలలకు, బంగారు అనుకరణ ఆభరణాల యూనిట్లకు కూడా ప్రత్యక్ష నగదు బదలీ పథకం ద్వారా రాయితీ విద్యుత్‌ను అందిస్తున్నాం. సూక్ష్మ చిన్న పరిశ్రమలకు రాయితీ విద్యుత్‌ను అందించడం ద్వారా 7వ సుస్థిర అభివృద్ధి లక్ష్యమైన, "సరసమైన, నమ్మకమైన, స్థిరమైన మరియు ఆధునిక విద్యుత్‌శక్తి అందించటం"ను సాధిస్తున్నాం.)

80. ఇంధన రంగంలో సంస్కరణ ఆధారిత చర్యలను ముందుకు తీసుకొనిపోవడం ద్వారా, ఉచిత విద్యుత్ కోసమై ప్రత్యక్ష నగదు బదిలీ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయడం ప్రారంభించింది. రైతులు వినియోగించే విద్యుతు యొక్క ఖచ్చితమైన పరిమాణాన్ని కొలవడానికి, వ్యవసాయ పంపు సెట్లకు పొలాలలో మీటర్లను ఏర్పాటు చేసి తత్సంబంధిత విద్యుత్ వినియోగ ఖర్చు సొమ్మును రైతు ఖాతాకు నేరుగా జమ చేయాలని ప్రభుత్వం సంకల్పం.

81. 2021-22 సం.లో, నేను ఇంధన రంగానికి 6,637కోట్ల 24 లక్షల రూపాయల కేటాయింపును ప్రతిపాదిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

పరిపాలన

82. **16వ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలైన శాంతియుత మరియు సమగ్ర సమాజాలను ప్రోత్సహించడం, అందరికీ న్యాయం కల్పించడం మరియు అన్ని స్థాయిలలో సమర్థవంతమైన, జవాబుదారీ మరియు సమగ్ర సంస్థలను నిర్మించడం** లకు అనుగుణంగా ప్రభుత్వం గ్రామ మరియు వార్డు సచివాలయాల వ్యవస్థలను ప్రారంభించింది. ఈ సంస్థల ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరైంది. రెవెన్యూ సేవలు, భూ-దస్తావేజుల సేవలు, ధృవపత్రాల జారీ మొదలైన అనేక సేవలు గ్రామ మరియు వార్డు సచివాలయాలతో అనుసంధానించబడ్డాయి. అంతేకాకుండా, రాష్ట్రంలో పునః సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు, నిజమైన హక్కుదారులకు నవీకరించబడిన ప్రాథమిక రికార్డులను అందించడానికి, పునర్వ్యవస్థీకరణ కార్యకలాపాలను వ్యవస్థీకృత పద్ధతిలో నిర్వహించడానికి, భూమి లావాదేవీల రికార్డులను సమయానుసారంగా ప్రభుత్వం తయారుచేసింది.

83. 2021, ఏప్రిల్ 12, ఉగాది రోజున ప్రభుత్వం, కులం, మతం, ప్రాంతం వివక్ష లేకుండా, రాజకీయాలకు అతీతంగా, అవినీతి జాడలేకుండా, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసినందుకుగాను మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హత గల ప్రతి పౌరుని వద్దకు వచ్చేలా చూసినందుకు 2 లక్షల 23వేల మంది గ్రామ మరియు వార్డ్ వాలంటీర్లను 228కోట్ల 74లక్షల రూపాయల నగదు పారితోషకంతో పాటు సత్కరించింది.

(కులం, మతం, ప్రాంతం వివక్ష లేకుండా, రాజకీయాలకు అతీతంగా, అవినీతి జాడలేకుండా, ప్రజలకు నిస్వార్థంగా సేవ చేసినందుకుగాను మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను అర్హత గల ప్రతి పౌరుని వద్దకు వచ్చేలా చూసినందుకు 2 లక్షల 23వేల మంది గ్రామ మరియు వార్డ్ వాలంటీర్లను 228కోట్ల 74లక్షల రూపాయల నగదు పారితోషకంతో పాటు సత్కరించింది.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

84. 2020వ సంవత్సరములో మన గౌరవ ముఖ్యమంత్రిగారిని దక్షిణ ఆసియాలో ఉన్న మానవ అభివృద్ధి ప్రాంతీయ డైరెక్టర్ నేతృత్వంలోని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం కలిసిన సందర్భములో, వివిధ పథకాల అమలులో రాష్ట్ర ప్రభుత్వంతో చేతులు కలుపుతామని ఈ బృందం హామీ ఇవ్వడం జరిగింది. అంతేగాక, రాష్ట్రంలో మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు 3,648 కిలోమీటర్ల 'పాదయాత్ర' చేపట్టడం ద్వారా అట్టడుగు స్థాయిలోనున్న ప్రజల ఇబ్బందులను అర్థం

చేసుకొని – విద్య, ఆరోగ్యం మరియు వ్యవసాయ రంగాలలో వారు చేపట్టిన కార్యక్రమాలను ప్రపంచ బ్యాంక్ బృందం ప్రశంసించింది. గ్రామ స్థాయి నుండి డేటాను అందుబాటులో ఉంచి, వార్డ్ మరియు గ్రామ సచివాలయాల ద్వారా ఇ-గవర్నెన్స్ అమలు చేయడం సరైన దిశలో తీసుకున్న ఒక మంచి నిర్ణయం అని కూడా ఈ బృందం అభిప్రాయపడింది. ప్రస్తుతం ప్రపంచ బ్యాంక్ మద్దతుతో 250 మిలియన్ల డాలర్ల ఎస్.ఎ.ఎల్.టి. (SALT), ఇ.ఎ.పి. ప్రాజెక్టు, ఆంధ్రప్రదేశ్‌లో అభ్యసన సంబంధ పరివర్తన ప్రాజెక్టు చేయబడుతోంది. ప్రాథమిక స్థాయిలో పునాది బలపరచడానికి, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల మధ్య పరస్పర అవగాహన పెంచడానికి మరియు పాఠశాలల నిర్వహణను మెరుగుపరచటానికి ఈ ప్రాజెక్టు తోడ్పడుతుంది.

(ప్రపంచ బ్యాంకు వారి కామెంట్స్ అధ్యక్షా, వారు ఇచ్చిన అబ్జర్వేషన్స్):

కొవిడ్ సమయంలో సంక్షేమ పథకాలతో ఆదుకున్న ఆంధ్రప్రదేశ్, మిగతా రాష్ట్రాల కంటే బెస్ట్, గ్రామీణ ప్రజల ఆహార భద్రతకు ఢోకా లేకుండా చర్యలు, లాక్‌డౌన్ సమయంలోనూ నేరుగా నగదు బదిలీతో భారీగా లబ్ధి, గత మే నెలలో 75శాతం గ్రామీణులకు సర్కారు సాయం, ఉపాధి హామీ పథకం కింద అత్యధిక మందికి పని కల్పించిన రాష్ట్రం, కొవిడ్ అవగాహన, నివారణా చర్యల్లోనూ ముందంజ, దేశంలో మరే ఇతర రాష్ట్రంలో ఇంత స్థాయిలో సాయం అందలేదు అని ప్రపంచ బ్యాంకు నివేదికల్లో వెల్లడి.)

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

నేడు ప్రతిపక్షం వాళ్లు కూడా సభలో ఉంటే బాగున్ను అని నాకు అనిపిస్తోంది. కానీ వాళ్లు లేరు. ఎందుకంటే ఇంతకుముందు మేము ఒకటి చెప్పేవాళ్లం. అవార్డ్సు ఏమో వాళ్లకు, రివార్డ్సు ఏమో వేరే వాళ్లకు అని. ప్రతిసారి అధ్యక్షా, ప్రతిపక్షంవారు అందుకుంటారు గానీ, కొవిడ్ సందర్భంలో ప్రపంచ బ్యాంకు బృందం వచ్చి ప్రాక్టికల్‌గా అబ్జర్వేషన్స్ చేసి వెళ్లిందంటే ఈ ప్రభుత్వ పనితీరుపై ఉన్న ఒక అసెస్‌మెంట్ అని ఈరోజు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఆర్థిక వృద్ధి తీరుతెన్నుల సమీక్ష

2019-20 లెక్కలు

85. 2019 ఏప్రిల్ 01, నుండి 2020 మార్చి 31వరకు గల ఆర్థిక సంవత్సరానికి గాను, ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ వారి అంతిమ లెక్కల ప్రకారం రెవిన్యూ లోటు 26,440.52కోట్లు గాను, ద్రవ్య లోటు 39,684కోట్లు గాను ఉంది. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (G.S.D.P.) పై, రెవిన్యూ లోటు 2.71శాతం గాను, ద్రవ్యలోటు 4.08శాతం గాను ఉంది.

సవరించిన అంచనాలు 2020-21

86. సవరించిన అంచనాల ప్రకారం 2020-21 ఆర్థిక సంవత్సరానికి రెవిన్యూ వ్యయం రూ.1,52,990కోట్లు. మూలధన వ్యయం రూ.18,797 కోట్లు. 2020-21 సంవత్సరంలో రెవెన్యూ లోటు సుమారు రూ.34,927కోట్లు కాగా, ఇదే కాలానికి ద్రవ్య లోటు రూ.54,369కోట్లు. ఇవి రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తిలో వరుసగా 3.54శాతం మరియు 5.51శాతంగా ఉన్నాయి.

బడ్జెటు అంచనాలు 2021-22

87. 2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను, నేను రూ.2,29,779.27కోట్లు వ్యయాన్ని ప్రతిపాదిస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

ఇందులో రెవెన్యూ వ్యయం రూ.1,82,196.54కోట్లుగా అంచనా వేయడం జరిగింది. రుణాలను తిరిగి చెల్లించడం కొరకు మరియు ఇతర మూలధన పంపిణీలకు గల కేటాయింపులతో కలిపి మొత్తం మూలధన వ్యయమును సుమారు రూ.47,582.73కోట్లుగా అంచనా వేయడం జరిగింది. రెవెన్యూ లోటు సుమారు రూ.5,000.05కోట్లు మరియు ద్రవ్య లోటు సుమారు రూ.37,029.79కోట్లుగా అంచనా వేయడమైంది. రాష్ట్ర స్థూల దేశీయ ఉత్పత్తి (G.S.D.P.) లో ద్రవ్య లోటు 3.49శాతం గాను, రెవెన్యూ లోటు 0.47శాతం గాను ఉంటుంది.

ముగింపు మాటలు

88. అధ్యక్షా!

ఐక్యరాజ్య సమితి ద్వారా నిర్దేశించబడిన, **17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను** సాధించడంలో, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం జాతీయ స్థాయిలో 3వ స్థానంలో ఉంది.

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరిచారు)

జాతీయ స్థాయిలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందంజలో ఉండటమే కాకుండా, మన ప్రభుత్వం కొత్త ఒరవడితో చేపట్టిన **అమ్మ ఒడి, ఆసరా, చేయూత, ఆరోగ్యశ్రీ** మరియు **రైతు భరోసా** వంటి పథకాలను కూడా లక్ష్య సాధన దిశగా ముందుకు తీసుకు వెళ్తోంది.

89. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు ప్రజల సమిష్టి కృషి మరియు సహకారం ద్వారా మన గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో రూపుదిద్దుకుంటోంది. మన నాయకుని విశేషమైన శ్రమతో కూడిన ప్రయత్నాలు, నిర్ణయాత్మక విధానాలు మరియు సదుద్దేశంతో కూడిన చొరవ ద్వారా రాబోయే తరతరాలు 'తమ సొంత ఇల్లు' అని సగర్వంగా భావించేలా ఆంధ్రప్రదేశ్ రూపుదిద్దుకుంటుంది. మన

రాష్ట్ర పౌరుల భవిష్యత్తుపై పెట్టుబడులు పెట్టడం మరియు వారి నిజమైన సామర్థ్యాన్ని గ్రహించడానికి వారికి అధికారం ఇవ్వడం మన ప్రభుత్వం యొక్క నిరంతర ప్రయత్నంగా కొనసాగుతుంది.

90. కొవిడ్-19 మహమ్మారి మన ఓర్పుకు పరీక్ష పెట్టింది. ప్రపంచం గతంలో ఎన్నో కష్టసమయాలను చూసింది. మిగిలిన వాటికి, ఈ సంక్షోభానికి తేడా ఏమిటంటే ప్రస్తుత సంక్షోభం మొత్తం ప్రపంచాన్ని దాదాపు ఒకేసారి ముంచెత్తింది. అందువల్ల ఇటువంటి ప్రతికూలతలను ఎదుర్కోవడానికి స్థానిక సమాజాలే కాక ప్రాంతీయ ప్రభుత్వాలు కూడా ముందుకు రావాలి. ఈ మహమ్మారిని సమిష్టిగా ఎదుర్కొనే సమయంలో ప్రజలు అరుదైన నాయకత్వ లక్షణాలను, ఆదర్శప్రాయమైన ధైర్యాన్ని మరియు కరుణతో కూడిన నిస్వార్థ సేవను ప్రదర్శించడాన్ని చూస్తున్నాము. ఇదంతా ఉజ్వల భవిష్యత్తుకై ఆశావహ దృక్పథంతో మానవ జాతి చేసే నిరంతర ప్రయత్నాన్ని సూచిస్తుంది. ఒక రాష్ట్రంగా మనం కూడా చీకటి అంచున ఉన్న వెలుతురుపై దృష్టిని కేంద్రీకరించి ఈ మహమ్మారి నిర్మూలనకై ఇదే తరహాలో సమిష్టిగా పోరాడుదాము.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద గారి మాటలను సంగ్రహంగా చెప్పాలనుకుంటున్నాను:

మనము ఏది నాటామో అదే పొందుతాము.
మన విధికి మనమే బాధ్యులము.
గాలి వీస్తోంది.
తెరచాపలు తెరచి ఉంచిన నావలే ముందుకు సాగుతాయి.
ముడుచుకున్న తెరచాపలు గల నావలు గాలి వాలును అందుకుని ముందుకు వెళ్లలేవు.
ఇది గాలి తప్పు అయితే కాదు గదా...?
మన భవిష్యత్తును మనమే నిర్ణయించుకుంటాము.

91. ఈ మాటలతో, నేను ఇప్పుడు 2021-22 ఆర్థిక సంవత్సరమునకు బడ్జెట్ ప్రతిపాదనలను గౌరవ సభ ఆమోదం కోసం సమర్పిస్తున్నాను.

జై ఆంధ్రప్రదేశ్

జైహింద్

(ట్రెజరీ బెంచెస్ సభ్యులు బల్లలు చరుస్తూ జై జగన్ అన్నారు)

DBT Schemes

Sl.No	SCHEME NAME	EXP 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	16,717.38	17,000.00
2	YSR Rythu Bharosa	3,840.92	3,845.30
3	Jagananna Vidya Deevena	1,560.62	2,500.00
4	Jagananna Vasati Deevena (MTF)	-	2,223.15
5	YSR - PM Fasal Bima Yojana	1,031.00	1,802.82
6	Y.S.R Interest free loans to Self Help Groups	975.19	865.00
7	Y.S.R Interest free loans to Urban Self Help Groups	389.89	247.00
8	Y.S.R Interest free Loans to Farmers	1,100.00	500.00
9	YSR Kapu Nestham	508.31	500.00
10	YSR Jagananna Chedodu	285.22	300.00
11	YSR Vahana Mitra	283.19	285.00
12	YSR Nethanna Nestham	187.86	190.00
13	YSR Matsyakara Bharosa	105.60	120.00
14	Diesel Subsidy to Fishermen Boats	33.28	50.00
15	Financial Support to Agrigold Victims	0.05	200.00
16	Exgratia to Farmers	18.45	20.00
17	Law Nestham	0.50	16.64
18	Financial Assistance to Hawkers	5.75	20.00
19	EBC Nestham		500.00
	Sub Total	**27,043.21**	**31,184.92**
	DBT SCHMES FUNDED BY STATE DEVELOPMENT CORPORATION		
20	YSR Aasara	6,337.00	6,337.00
21	Amma Vodi	6,107.00	6,107.00
22	YSR Cheyuta	4,455.00	4,455.00
	Sub Total	**16,899.00**	**16,899.00**
	Grand Total DBT Schemes	**43,942.21**	**48,083.92**

BACKWARD CLASSES SUB PLAN				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	7,580.66	7,918.87	8096.36
2	Ammavodi	2,936.56	3,192.40	3,192.40
3	YSR Aasara	-	3,027.25	3,027.25
4	YSR Cheyuta	-	2,703.12	2,703.12
5	Jagananna Vasati Deevena	454.56	838.25	1012.1216
6	Jagananna Vidya Deevena	-	611.49	1144.8269
7	YSR Jagananna Chedodu	-	225.96	225.3429
8	YSR Nethanna Nestham	196.28	169.49	168.2448
9	YSR Vahana Mitra	105.93	123.49	109.735
10	YSR Matsyakara Bharosa	102.48	107.95	118.2983
11	Others	5,900.57	2,398.97	8,439.95
	Total	**17,277.03**	**21,317.24**	**28,237.65**
	% Growth		23%	32%

EBC WELFARE				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	2,767.38	2,985.77	3057.61
2	YSR Aasara	-	1,050.13	1050.13
3	Ammavodi	602.63	609.83	609.83
4	Jagananna Vidya Deevena	0.19	375.37	431.87
5	YSR Vahana Mitra	13.09	15.38	17.62
6	YSR Jagananna Chedodu	-	11.26	11.34
7	YSR Nethanna Nestham	-	3.31	4.17
8	YSR Matsyakara Bharosa		0.58	0.58
9	Jagananna Vasati Deevena	424.36	-	287.08
11	Others	2.05	36.92	7.96
	Total	**3,809.70**	**5,088.55**	**5,478.20**
	% Growth		34%	8%

KAPU WELFARE				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	1,027	1,068	1083
2	YSR Aasara	-	655	655
3	Ammavodi	572	579	579
4	YSR Kapu Nestham	-	491	500
5	Jagananna Vasati Deevena	264	-	178
6	Jagananna Vidya Deevena	-	231	247
7	YSR Vahana Mitra	27	31	34
8	YSR Jagananna Chedodu	-	17	17
9	YSR Nethanna Nestham	-	7	7
10	Others	2	11	6
	Total	**1,892**	**3,090**	**3,306**
	% Growth		63%	7%

BRAHMIN WELFARE				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	18.64	75.07	70.01
2	Ammavodi	26.25	26.65	26.65
3	YSR Aasara	-	14.93	14.93
4	Jagananna Vasati Deevena	-	-	4.06
5	Jagananna Vidya Deevena	-	-	1.68
6	YSR Vahana Mitra	0.62	0.60	0.70
7	YSR Jagananna Chedodu	-	0.40	0.40
8	YSR Nethanna Nestham	-	0.01	0.01
9	Payment to Archakas	-	-	240.00
10	Others	11.65	6.80	0.75
	Total	**57**	**124**	**359.20**
	% Growth		118%	189%

SCHEDULED CASTES SUB PLAN				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	2,509.16	2,633.72	2751.55
2	YSR Aasara	-	1,275.93	1,275.93
3	Ammavodi	1,302.35	1,219.11	1,219.11
4	YSR Cheyuta	-	1,061.06	1,061.06
5	Jagananna Vasati Deevena	174.04	368.26	483.08
6	Jagananna Vidya Deevena	-	295.86	416.93
7	YSR Vahana Mitra	54.48	64.85	70.35
8	YSR Jagananna Chedodu	-	21.64	21.64
9	YSR Nethanna Nestham	-	2.01	2.00
10	YSR Matsyakara Bharosa	-	0.44	0.68
11	Law Nestham	-	-	2.23
12	Others Schemes	6,028.63	7,275.87	10,098.57
	Total SC Plan	**10,068.65**	**14,218.76**	**17,403.14**
	% Growth		41%	22%

TRIBAL SUB PLAN				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	894.50	924.04	957.45
2	Ammavodi	412.68	395.27	395.27
3	YSR Cheyuta	-	252.02	252.02
4	YSR Aasara	-	169.67	169.67
5	Jagananna Vasati Deevena	79.10	-	122.65
6	Jagananna Vidya Deevena	-	36.20	91.39
7	YSR Vahana Mitra	8.76	10.67	11.37
8	YSR Jagananna Chedodu	-	3.46	3.81
9	YSR Nethanna Nestham	-	0.64	1.00
10	YSR Matsyakara Bharosa	-	0.29	0.44
11	Law Nestham	-	-	0.63
12	Others	1,949.30	3,022.24	4125.54
	Total ST Plan	**3344.35**	**4814.50**	**6131.24**
	% Growth		44%	27%

MINORITIES CORPORATIONS				
PARTICULARS		ACCT 2019-20	RE 2020-21	BE 2021-22
1	YSR Pension Kanuka	640.91	667.83	672.78
2	YSR Cheyuta	0.00	438.82	438.82
3	YSR Aasara	0.00	144.31	144.31
4	Jagananna Vasati Deevena	70.73	131.86	133.08
5	Jagananna Vidya Deevena	0.00	94.96	160.29
6	Ammavodi	450.18	85.58	85.58
7	YSR Vahana Mitra	26.45	39.52	40.10
8	YSR Jagananna Chedodu	0.00	18.56	18.72
9	YSR Nethanna Nestham	0.00	5.19	5.50
10	Others	3.05	7.96	16.80
11	Incentives to Pastors	0.00	0.00	40.00
	Total	**1191.31**	**1634.59**	**1755.98**
	% Growth		**37%**	**7%**

MINORITIES ACTION PLAN		
PARTICULARS		BE 2021-22
1	YSR Pension Kanuka	672.78
2	YSR Cheyuta	438.82
3	YSR Aasara	144.31
4	Jagananna Vasati Deevena	133.08
5	Jagananna Vidya Deevena	160.29
6	Ammavodi	85.58
7	YSR Vahana Mitra	40.10
8	YSR Jagananna Chedodu	18.72
9	YSR Nethanna Nestham	5.50
10	Incentives to Pastors	40.00
11	Expenditure through Departments	2101.54
	Total Minorities Action Plan	**3840.72**

Annexure-V
Important Major and New Schemes

1. Agriculture

YSR Rythu Bharosa	3,845.30
YSR - PM Fasal Bima Yojana	1,802.82
Sub Mission on Agriculture mechanisation	739.46
Rashtriya Krushi Vikasa Yojana (RKVY)	583.44
Price Stabilization Fund	500.00
Y.S.R Interest free Loans to Farmers	500.00
Pradhana Mantri Krishi Sinchayi Yojana (PMKSY)	300.00
Supply of Seeds to Farmers	100.00
Agriculture Market Infrastructure Fund (AMIF)	100.00
YSR - Agri Testing Labs	88.57
Exgratia to Farmers	20.00
Other Schemes	2,631.21
Grand Total	**11,210.80**

2. Education

Teaching Grants	14,333.47
NAADU NEDU - Infrastructure Facilities in Schools	3,500.00
Samagra Shiksha	2,030.94
Jagananna Gorumudda	1,200.00
Jagananna Vidya Kanuka	750.00
Government Junior Colleges	462.88
Government Schools	1,699.86
Government Residential Schools	120.34
Other Schemes	526.73
Grand Total	**24,624.22**

3. Health

National Health Mission	3,202.33
Dr. YSR Aarogyasri & Drug Purchases	2,258.94
Naadu Nedu - Hospitals	1,535.88
Assistance to APVVP	720.60
Combating Covid-19	500
COVID 19 Vaccination	500
104 & 108 Services	300
Sanitaion in APVVP Hospitals	100
Kidney Research Centre, supers peciality hospital at Palasa, Srikakulam District	50
Other Schemes	4,662.69
Grand Total	**13,830.44**

4. Housing

Pradhan Manthri Awas Yojana (Urban)	3,300.00
Pradhan Manthri Awas Yojana (Grameen)	750.00
Gruha Vasati	1096.75

5. Civil Supplies

Subsidy on Rice (Human Resources Development)	3,000.00
Door Delivery of Rice	283.34

6. Industries

Incentives for Industrial Promotion	1000.00
YSR Electronic Manufacturing Cluster (YSR EMC)	200.00
Kadapa Steel Plant	250.00
Andhra Pradesh Industrial Infrastructure Corporation	200.00
Infrastructure Development of Micro Small and Medium enterprises (MSMEs)	60.93

7. Women Development.

YSR Sampoorna Poshana	1,556.39
YSR Sampoorna Poshana & Plus	243.61
Disha	33.75
Naadu Nedu - Anganwadis	278.00

8. Infrastructure.

Machilipatnam Port	150.00
Ramayapatnam Port	100.00
Andhra Pradesh Digital Corporation Limited (APDC)	100.00
Bhavanapadu Port	100.00
Regional Air Ports	55.00
Vijayawada Air Port	50.00
Sagarmala Project	30.00
Special Development Package	175.00
Pulivendula Area Development Agency	100.39
Chief Minister Development Fund	100.00

9. Other Schemes.

YSR Bima	372.12
Incentives to Imams and Mouzans	80.00
Incentives to Pastors	40.00
Incentives to Archakas	120.00
Re-Survey of Land	206.97

GENDER BUDGET

• The total outlay of Gender Budget for the **FY 2021-22** is **Rs. 47,283.21 Crore.**
• The total outlay on **100 %** schemes targeted for women and girls is **Rs.23,463.10 crore** in the **FY 2021-22** (Part A of the Gender Budget)
• The total outlay is **Rs.23820.11** crore for the **FY 2021-22** for the various composite schemes which have allocation between **30 % to 99 %** of the budget outlay for women and girls. (Part B of the Gender Budget).

CHILD BUDGET

• The total outlay of Child Budget for the **FY 2021-22** is **Rs 16,748.47 Crores.**
• The total outlay on **100 %** schemes targeted for children is **Rs 12,218.64 crores** in the **FY 2021-22** (Part A of the Child Budget).
• The total outlay is **Rs.4,529.83 Crore** for the **FY 2021-22** for the Pro-children schemes in which less than **100%** allocations are towards children (Part B of the Child Budget).

(మ.12.42నిమిషాలకు 2021-22 వార్షిక బడ్జెట్ ప్రసంగం ముగిసింది.)

12.40 PM

MR.SPEAKER: Minister for Agriculture, Sri Kurasala Kanna Babu will present the Agriculture & Allied Sector Budget for 2021-22.

(THE HON'BLE Dy.SPEAKER IN THE CHAIR)

SRI KURASALA KANNA BABU: Thank you Sir.

2021-22 వ్యవసాయ బడ్జెట్ ప్రసంగం

గౌరవ సభాపతి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, సహచర మంత్రివర్యులు గౌరవ సభ్యులందరికీ నా హృదయపూర్వక నమస్కారములు.

లాక్‌డౌన్‌లున్నా, కర్ఫ్యూలున్నా, రైతు నిరంతరం పనిచేయకపోతే ఈ దేశానికి మనుగడ లేదు. కరోనా వంటి కష్టకాలంలోనూ జనం కడుపు నింపడానికి అహర్నిశలు కష్టపడుతున్న రైతన్నకు కృతజ్ఞతలు చెబుతూ ఈ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నాను.

వ్యవసాయం మన గతం, వ్యవసాయం మన వర్తమానం, వ్యవసాయం మన భవిష్యత్తు.

కష్టం వచ్చినా, కన్నీళ్లు వచ్చినా, బాధలున్నా, ఎన్ని బాధ్యతలున్నా ప్రతీరోజూ స్వేదం చిందించి సేద్యం చేసే రైతుకు ఏమిచ్చి ఋణం తీర్చుకోగలుగుతామనే ఆలోచనతో రైతు బావుంటేనే దేశం బావుంటుందని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రైతు సంక్షేమానికే అత్యధిక ప్రాధాన్యతనిచ్చి పరిపాలిస్తున్నారు. రైతు విత్తనం వేసిన దగ్గర నుంచి విక్రయించే వరకు అడుగడుగునా అండదండలు అందిస్తూ కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఏ పథకాన్ని ఆపకుండా ముందుకెళ్తున్నారు. చెప్పిన సమయానికి సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి గారికి రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఆకలి, పేదరికంపైన పోరాటానికి, వ్యవసాయరంగ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి పెట్టే పెట్టుబడులే సరైన ఆయుధాలు అని నమ్మిన ముఖ్యమంత్రి గారు వ్యవసాయానికి ఉదారంగా నిధులు కేటాయిస్తున్నారు. గత ప్రభుత్వాలు, పాలకులు అనుసరించిన మొక్కుబడి వ్యవసాయ విధానాల వల్ల వ్యవసాయం దండగ అనే భావన ప్రబలిపోయి వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయిన తరుణంలో ఆనాడు డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు వ్యవసాయాభివృద్ధికి దిశా నిర్దేశం చేస్తే, నేడు మన ముఖ్యమంత్రి "నేను విన్నాను నేను ఉన్నానని" వ్యవసాయ రంగానికి మరింత ఊతమిచ్చి ముందుకు నడిపిస్తున్నారు.

అధ్యక్షా...

మన ప్రభుత్వం వచ్చిన ఈ 23 నెలల కాలంలో రైతు పక్షపాతి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిగారు చిరునవ్వుతో సుమారు 68 వేల కోట్ల రూపాయలను రైతన్నల కోసం సహాయం అందించారని చెప్పడానికి గర్విస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ కోసం రూ.17030 కోట్లు, సున్నావడ్డీ పంట ఋణాల కోసం రూ.573 కోట్లు ఉచిత పంట బీమా కోసం రూ.1252 కోట్లు, పంట నష్టపరిహారం రూ.1038 కోట్లు, ధాన్యం కొనుగోలుకు రూ.18343 కోట్లు, ఇతర పంటల ఉత్పత్తుల కొనుగోళ్ల కోసం రూ.4761 కోట్లు, ఉచిత విద్యుత్తు కోసం రూ.17430 కోట్లు, విద్యుత్ ఫీడర్ ఛానళ్ల సామర్థ్యం పెంచుట కోసం రూ.1700 కోట్లు, శనగ పంట క్యాష్ సబ్‌వెన్షన్ కింద రూ.300 కోట్లు, సూక్ష్మ సేద్యం కోసం రూ.1224 కోట్లు మరియు ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ధర రూ.1.50 పైసలకే సరఫరా చేయడం కోసం రూ.1520 కోట్లు తదితర పథకాలకు మొత్తం కలిపి సుమారు 68 వేల కోట్లు రూపాయలు ఖర్చుచేశాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇందులో గత ప్రభుత్వ హయాంలోని రైతులకు ఇవ్వవలసిన బకాయిలైన వడ్డీలేని పంట ఋణాలు మరియు పావలావడ్డీ బకాయిలు రూ.688 కోట్లు, విత్తన బకాయిలు రూ.384 కోట్లు, ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.960 కోట్లు పంటల బీమా బకాయిలు రూ.716 కోట్లు రైతులకు ఎక్స్‌గ్రేషియా రూ.23 కోట్లు మొత్తం కలిపి 2771 కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం అంతే నిబద్ధతతో చెల్లించామని సగర్వంగా తెలియజేస్తున్నాను.

మన ప్రభుత్వం మ్యానిఫెస్టోలో ప్రకటించిన **"నవరత్నాల"** కార్యక్రమాల్లో ఎక్కడా రాజీపడకుండా అమలు చేయటంతో పాటు ఇంకా రైతుల ఆదాయాన్ని మరింత మెరుగుపరచే దిశగా గ్రామ స్థాయిలోనే రైతులకు అన్ని సేవలు నిరంతరం అందించే విధంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నాం. అటువంటి కార్యక్రమాల్లో ముఖ్యంగా చెప్పుకోవలసింది గ్రామీణ, పట్టణాలలో రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు వాటి సమగ్ర నిర్వహణ.

1.వ్యవసాయ శాఖ:

ఎ) రైతు భరోసా కేంద్రాలు (RBK):

రైతు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని నమ్మే గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారు అన్నదాతలకు అండగా నిలవాలని "నేను రైతు పక్షపాతిని నా ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం" అని ప్రకటించి కార్యరంగంలోకి దిగిన విషయం మీ అందరికి తెలుసు. ఈరోజు రైతులకు అండగా ఉండాలని ఆయన ఆలోచనల్లోంచి పుట్టిన వై.ఎస్.ఆర్.రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు ఒక చరిత్ర అని చెప్పడంలో సందేహం లేదు. ఇప్పటికి రైతు భరోసా కేంద్రాల నుంచి రైతులకి ఎన్నో రకాల సేవలను అందిస్తున్నాం. "విత్తనం నుంచి విక్రయం వరకు" రైతుకు అందాల్సిన సేవలన్నీ ఒక పద్ధతి ప్రకారం రైతులకి గ్రామాల్లో అందుతున్నాయని ఈ సభకి తెలియజేస్తున్నాను. రైతుల అవసరాలు తీర్చే క్రమంలో ఎక్కడా రాజీ లేకుండా ఇదిలేదు అదిలేదు అనే మాట వినకూడదు అనేది గౌరవ ముఖ్యమంత్రి గార

ఆదేశం. దీనిలో తొలి అడుగుగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందించడమే కాదు ప్రతి ప్రభుత్వ రైతు సంక్షేమ పథకాన్ని అమలు చేయడానికి ఆర్.బి.కెలను గ్రామాల్లో తీర్చిదిద్దాం. ఈరోజున రైతు భరోసా కేంద్రం అనేది గ్రామాల్లో రైతులకి ఒక కార్యాలయం. చాలా పారదర్శకమైన వ్యవస్థని క్షేత్రస్థాయికి తీసుకెళ్లడానికి రైతు భరోసా కేంద్రం ఒక గొప్ప సేవా కేంద్రంగా అవతరించింది.

ఈ ఆర్.బి.కెలు(4Pillars) నాణ్యమైన ఉత్పాదకాల పంపిణీ, శిక్షణా మరియు వ్యవసాయ విస్తరణ, వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ మరియు విక్రయం, వ్యవసాయ సంబంధిత సమీకృత సలహా కేంద్రాలుగా పనిచేస్తున్నాయి.

రైతు భరోసా, సున్నావడ్డీ పంట ఋణాలు, పెట్టుబడి రాయితీ, ఉచిత పంటల బీమా పథకాల సామాజిక తనిఖీ ఈ రైతు భరోసా కేంద్రాల వద్దనే జరుగుతుంది. మా ప్రభుత్వం ఈ రైతు భరోసా కేంద్రాలను పంటలు కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించి రైతు ముంగిటే తమ పంటలు కొనుగోలు చేపట్టాలనే బృహత్తర కార్యక్రమాన్ని కూడా దిగ్విజయంగా నిర్వహిస్తోంది.

ప్రస్తుతం గ్రామీణ స్థాయిలో నెలకొల్పిన 10544 రైతు భరోసా కేంద్రాలకు తోడుగా కొత్తగా 234 అర్బన్ కేంద్రాలు కలిపి మొత్తం 10778 రైతు భరోసా కేంద్రాలు అందుబాటులోనికి తెస్తున్నాం. ఈ రైతు భరోసా కేంద్రాలకు వివిధ ఉత్పాదకాలు నిల్వ చేసి అందించటానికి 65 హబ్‌ల సంఖ్యను 154కు పెంచి మరింత త్వరితగతిన రైతులకు అందుబాటులోకి తెచ్చాం.

రైతులకు ఇన్ని సేవలందిస్తున్న ఈ రైతు భరోసా కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించాలనే సంకల్పంతో ఒక్కొక్క భవనానికి రూ.21.80 లక్షల వ్యయంతో మొత్తం 10,417 రైతు భరోసా కేంద్రాల భవన నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

రైతు భరోసా కేంద్రాల పరిధిలోని విజ్ఞాన కేంద్రాల ద్వారా డా॥వై.ఎస్.ఆర్.పొలంబడులు నిర్వహించి శాస్త్రీయమైన సేంద్రీయ వ్యవసాయం దిశగా 5.65 లక్షల రైతుల సాధికారత సాధిస్తున్నాం. ఈ రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతు సంఘాలను ఎంపిక చేసి 10,246 కస్టమ్ హైరింగ్ సెంటర్లను నెలకొల్పుతున్నాం. నాణ్యమైన వ్యవసాయ యంత్ర పరికరాలను 40% రాయితీతో సమకూర్చి వాటిని తోటి రైతులకు అద్దెకు ఇప్పించడం ద్వారా ఒక ఉభయతారకంగా ఉండేలా పథకాన్ని తీర్చిదిద్దాం. ఈ ఏడాది అమలు చేస్తున్నాం.

అంతేకాకుండా నిరంతరం రైతులకు ఈ కేంద్రాల ద్వారా వారికి వివిధ పంటల్లో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి శాస్త్రవేత్తలు, సంబంధిత అధికారులతో రైతు భరోసా కేంద్రాల్లో అమర్చిన స్మైనెజి టి.వి.ల ద్వారా చర్చాగోష్టి కార్యక్రమాలతో పాటుగా జిల్లా వనరుల కేంద్రాల ద్వారా క్షేత్ర పరిశీలనా సందర్శనలు నిర్వహించి రైతులు పండించే పంటల్లోని సమస్యలకు పరిష్కారం కూడా అందిస్తున్నాం.

ఈ రైతు భరోసా కేంద్రాలను మరింత బలోపేతం చేయటానికి కేంద్ర ప్రాయోజిత పథకం రాష్ట్ర నిధులతో బడ్జెట్‌నందు రూ.128.00 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

బి) వై.ఎస్.ఆర్.రైతు భరోసా- పి.ఎమ్.కిసాన్:

అధ్యక్షా...

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర రైతాంగానికి మాటిచ్చినట్లుగానే వై.ఎస్.ఆర్.రైతుభరోసా-పి.ఎమ్.కిసాన్ పథకం అమలు కొనసాగుతుందని సగర్వంగా సభకు తెలియజేస్తున్నాను. ఈ పథకం ద్వారా 2020-21 సంవత్సరంలో మూడు విడతలు దిగ్విజయంగా ఒక్కొక్క రైతు కుటుంబానికి రూ.13500/- చొప్పున 51.95 లక్షల రైతు కుటుంబాలకు రూ.6928 కోట్లు జమ చేయటం జరిగింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

మొదటి విడతగా మే మాసంలో అందించిన ఆర్థిక సహాయం మరియు అక్టోబరు మాసంలో అందించిన 2వ విడత సహాయం రైతులు ఆయా పంట కాలంలో విత్తనాలు కొనుగోలుకు కోవిడ్ లాక్‌డౌన్ కాలంలో ఎంతగానో ఉపయోగపడి, లక్ష్య సిద్ధి జరిగిందని ప్రత్యక్షంగా మనం గమనించాం.

దేశంలో ఎక్కడాలేని విధంగా కౌలు రైతులు, అటవీ భూముల సాగుదారులకు (ROFR) కూడా ఆర్థిక సహాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదనే విషయాన్ని నేను సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ముఖ్యంగా గత సంవత్సరం దేశమంతా లాక్‌డౌన్ నిబంధనల్లో ఉండి ఆర్థిక రంగం కుదేలైన తరుణంలో కూడా ఎక్కడా రాజీ లేకుండా ఈ పథకాన్ని అమలు చేస్తున్నాం. 2021-22 సంవత్సరానికి గాను మొదటి విడత ఆర్థిక సహాయం 13 మే 2021న 52.38 లక్షల రైతు కుటుంబాలకు రూ.3928.88 కోట్లు అందించాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు మొత్తంగా రూ.17,029.88 కోట్లు ఇచ్చాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా వై.ఎస్.ఆర్.రైతు భరోసా-పి.ఎమ్.కిసాన్ పథకం వల్ల మరింత ఎక్కువ మంది రైతులకు లబ్ధి చేకూరేలా 2021-22 బడ్జెట్‌లో **రూ.6876.50**కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(ఈ సందర్భంగా ఒక చిన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రుణమాఫీ చేస్తానని రూ.15,279 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసింది. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు కేవలం వై.ఎస్.ఆర్. రైతు భరోసా-పి.ఎం.కిసాన్ పథకం కింద రూ.17,029.88 కోట్లు రైతుల అకౌంట్లల్లో వేశారు. నిఖార్సైన నిబద్ధత కలిగిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉంటే రైతులకు ఏవిధంగా మేలు జరుగుతుందో చెప్పడానికి ఈ ఒక్క పోలిక చాలని మీ ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. గత ప్రభుత్వంలో ఏవిధంగా సొమ్మును రైతులకు ఎగ్గొట్టాలని ప్రయత్నం చేస్తే, ఈనాడు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రైతులకు ఏవిధంగా సాయం చేయాలనే ఆలోచన చేస్తున్నారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను)

సి)ఆర్.బి.కె స్థాయిలో విత్తన పంపిణీ:

రైతు ముంగిటకే విత్తనం చేరాలన్నది మన ముఖ్యమంత్రిగారి బలమైన సంకల్పం. ఎందుకంటే విత్తనం కోసం సుదూర ప్రయాణాలు, వ్యయ ప్రయాసలు, క్యూలైన్లు, పోలీసు పహరా అనేవి మొన్నటి మాట. దీనిని పూర్తిగా మార్చివేసి రైతులు తమకు కావలసిన విత్తనం కోసం సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లో నమోదు చేసుకుంటే చాలు. వారికి రాయితీ విత్తనం కాని మరే ఇతర విత్తనాలు గాని వారి గ్రామంలోనే పొందవచ్చు అన్నది నేటి మాట.

(కల్తీలేని నాణ్యమైన విత్తనాలు రైతులకు అందివ్వాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు. మరో అడుగు ముందుకు వేసి, ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తొలిసారిగా టెండర్లు లేకుండా రైతుల నుంచి నేరుగా విత్తనాలు సేకరించి రైతులకే అందించామనే విషయాన్ని తెలియజేస్తున్నాను)

దీనిలో తొలి అడుగుగా ఖరీఫ్ 2020 సీజన్‌లో 13.96లక్షల మంది రైతులకు 6.99 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను, అలాగే రబీ 2020-21లో 2.29 లక్షల క్వింటాళ్లు 3.04 లక్షల మందికి రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా రైతులకు ఈ రైతు భరోసా కేంద్రాల ద్వారానే దిగ్విజయంగా పంపిణీ చేశాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

తొలిసారిగా విత్తనాల పంపిణీ కోసం టెండర్ల ప్రక్రియ లేకుండా రైతుల నుంచే నేరుగా విత్తనాలు సేకరించి, శుద్ధి చేసి మరింత నాణ్యమైన విత్తనాలుగా మార్చి తిరిగి రైతులకు అందజేశాం.

(రైతులకు మేలు చేసేవిధంగా నాణ్యతలో రాజీపడకుండా ఎంత ఖర్చు అయినాసరే ఫరవాలేదని నాణ్యమైన విత్తనాలు రైతులకు అందాలని ముఖ్యమంత్రి గారి ఆదేశంతో పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఎన్ని ఇబ్బందులు, లాక్‌డౌన్లు, కర్ఫ్యూలు వచ్చినా విత్తనాల పంపిణీ కొనసాగుతుందని తెలియజేస్తున్నాను)

రైతులకు మేలు చేసే విధంగా, నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

2021-22 సంవత్సరానికి రాయితీ విత్తనాల సరఫరా కోసం రూ.100 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

డి) డా.వై.ఎస్.ఆర్.ఉచిత పంటల బీమా:

ఎన్నికలముందే నిర్ణయించిన ప్రకారం గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే వై.ఎస్.ఆర్.ఉచిత పంటల బీమా పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు. గతంలో పంటల బీమా పథకం అమలు రైతుకు చాలా ఆర్థిక భారమై నమోదు ప్రక్రియ చాలా క్లిష్టంగా ఉండేది. రైతులకు సరైన అవగాహన లేని కారణంగా, ప్రీమియం భారం వల్ల ఈ పథకంలో చేరలేక నిస్సహాయంగా ఉండేవారు. పథకంలో చేరినా పరిహారం వివరాలు తెలియకపోవడం వల్ల పంటల బీమా అనేది ఏనాడూ రైతుకు ధీమా కల్పించలేకపోయింది. రైతు సాగు చేసిన ప్రతి ఎకరాన్ని ఏమాత్రం ఆర్థికభారం లేకుండా బీమా పరిధిలో తెచ్చే ఉద్దేశ్యంతో అధికారంలోకి వచ్చిన వెంటనే డా.వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రారంభించాం.

దేశంలోనే రైతులపై ఒక్క రూపాయి కూడా బీమా ప్రీమియం భారం పడకుండా ఉచిత పంటల బీమా పథకం అమలు చేస్తున్న రాష్ట్రం మనదే అని తెలియజేయడానికి నేనెంతో గర్విస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ దిశలోనే 2019 ఖరీఫ్ కాలానికి సంబంధించిన అర్హులైన 9.48 లక్షల మందికి రూ.1252కోట్లు నేరుగా క్లెయిమ్ చెల్లించాం. అంతేకాకుండా 2020 సంవత్సరపు ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన అన్ని పంటల దిగుబడుల మదింపు కార్యక్రమం పూర్తిచేసుకొని బీమా క్లెయిమ్‌లు మే 25 2021న రైతుల ఖాతాల్లోకి జమ చేయబోతున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

బీమా క్లెయిమ్‌లనేవి సీజన్ పూర్తైన వెంటనే రైతులకు చెల్లించాలనేదే మా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి సంకల్పం. ఆ దిశగానే 2020 ఖరీఫ్ పంటల బీమా పరిహారం చెల్లింపులు ఒక రికార్డు స్థాయిలో రైతులకు చెల్లించటానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. అదేవిధంగా 2021-22 సంవత్సరానికి కూడా ఈ-క్రాప్ బుకింగ్ ద్వారా నమోదైన అన్ని నోటిఫై చేసిన పంటలకు బీమా సౌకర్యం వర్తిస్తుందని తెలియజేస్తున్నాను.

(ఈ సందర్భంగా ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొని రావాలి. ఇప్పుడు ప్రభుత్వాన్ని నడిపించడం అంటే నవరత్నాలతోపాటు ఇతర కార్యక్రమాల్ని అమలుచేయడమే కాదు... ఆనాడు చంద్రబాబు నాయుడు గారు రైతులకు ఇవ్వాల్సిన బాకీలు కూడా చెల్లించకపోతే, వారి హయాంలో ఉన్న బాకీలు

పంటల బీమాకు సంబంధించి రూ.716 కోట్లు, సున్నా వడ్డీ రాయితీకి సంబంధించి రూ.688 కోట్లు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెల్లించారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను)

2021-22 సంవత్సరానికి గాను వై.ఎస్.ఆర్ ఉచిత పంటల బీమా అమలు కోసం బడ్జెట్‌లో రూ.1802.82 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

ఇ) వై.ఎస్.ఆర్.సున్నావడ్డీ పంట ఋణాలు:

రైతు సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్నామని దీని కోసం అన్ని విధాలా చేయూతనందిస్తామని చెప్పిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారు వై.ఎస్.ఆర్.సున్నా వడ్డీ పంట ఋణాల పథకాన్ని మొదటి సంవత్సరమే ప్రారంభించిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నా. ఏటా ఈ వడ్డీ రాయితీ క్రమం తప్పకుండా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ఆయన ఇచ్చిన ఆదేశాల ప్రకారం లక్ష రూపాయల లోపు తీసుకున్న పంట ఋణాలన్నింటికీ కూడా పూర్తి వడ్డీ రాయితీని ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నాం. మన రాష్ట్రంలో సాగుదారుల్లో 82శాతం చిన్న, సన్నకారు రైతులు ఉన్నారు. వారిపై వడ్డీభారం పడకూడదని వారు అప్పుల కోసం ప్రైవేటు వ్యాపారుల వద్దకు తిరగకూడదనే మంచి ఉద్దేశ్యంతో అదేవిధంగా బ్యాంకులకు కూడా క్రమశిక్షణ తీసుకురావాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చాలా పకడ్బందిగా అమలు చేస్తున్న విషయాన్ని ఇక్కడ తెలియజేస్తున్నాను. **ఈ పథకం అమలుకు 2021-22 సం|| బడ్జెట్‌లో రూ.500 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.**

(సభ్యులు బల్లలు చరిచారు)

ఎఫ్) వ్యవసాయ సలహా మండళ్లు:

రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులను బట్టి మార్కెట్‌లో ఆయా పంటలకి ఉన్న డిమాండ్‌ను అనుసరించి ఎప్పటికప్పుడు పంటల ప్రణాళికలు తయారు చేసుకోవలసిన అవసరం ఉందనే విషయాన్ని ఈ ప్రభుత్వం గుర్తించింది. పంటల ప్రణాళికలను ఏదో నాలుగు గోడల మధ్య కూర్చుని తయారు చేయడం కాదు. రైతుల భాగస్వామ్యంతోనే క్రాప్ ప్లానింగ్ జరగాలనేది గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారి ఆలోచన.

ఆ ఆలోచనకు అనుగుణంగా ఆయన క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వ్యవసాయ సలహా మండళ్లని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆ ప్రకారం రాష్ట్రంలోని ప్రతి రైతు భరోసా కేంద్ర స్థాయిలోనూ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలోను కూడా ఈ మండళ్లు ఏర్పాటైన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎప్పటికప్పుడు ప్రతి నెలా ప్రతీ సీజన్‌లోను క్రమం తప్పకుండా రైతులు సమావేశమై ఆయా ప్రాంతాలలో అవసరాలను బట్టి పంటల ప్రణాళికలు ఏవిధంగా ఉండాలనేది నిర్దేశించుకుంటారు. ఈ విధంగా క్షేత్ర స్థాయి నుంచి వేలాది మంది రైతులు, అధికారులు, అదేవిధంగా శాస్త్రజ్ఞులు కలిసి కూర్చొని పంటల ప్రణాళికలను చేసే విధానం దేశంలోనే ఎక్కడ లేదనే విషయాన్ని కూడా

ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. దీని ద్వారా వేలాది మంది రైతులు అవసరమైన సలహా సూచనలు ప్రభుత్వానికి ఇస్తారు. వచ్చే ఖరీఫ్ నాటికి పూర్తిగా ఈ వ్యవసాయ సలహా మండళ్ల పాత్ర గణనీయంగా ఉండే విధంగా చర్యలు తీసుకున్నామనే విషయాన్ని ఈ సందర్భంగా చెప్తున్నాం.

జి) డా. వై.ఎస్.ఆర్.పొలంబడి:

రైతుల శిక్షణ క్షేత్రస్థాయిలోనే జరగాలి, వారి పొలాల్లోనే వారికి శిక్షణ ఇవ్వాలనే ఉద్దేశ్యంతో డా.వై.ఎస్.ఆర్.పొలంబడి పథకాన్ని చాలా శక్తివంతంగా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం. కేవలం వై.ఎస్.ఆర్.పొలంబడి మాత్రమే కాకుండా మత్స్యసాగుబడి, పశువిజ్ఞాన బడి, తోట బడి కార్యక్రమాల్ని కూడా అమలు చేస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాం.

రైతులు తమ పంట పరిస్థితులను పరిశీలించుకుంటూ వాతావరణ స్థితిగతులకు లోబడి ఏ విధంగా ఏయే సాగు విధానాలను అవలంబించాలనే శిక్షణను తీసుకునే విధంగా వై.ఎస్.ఆర్.పొలంబడులను నిర్వహిస్తున్నాం. 2020-21 సం||లో 18,840 పొలంబడులను ఆర్.బి.కెల స్థాయిలో నిర్వహించగా దాదాపు 5 లక్షల 65 వేల మంది రైతులు వీటిలో పాల్గొన్నారు. దీనికోసం దాదాపుగా రూ.33.91 కోట్ల ఖర్చు చేసిన విషయాన్ని తెలియజేస్తున్నాం. 2021-22 సం||లో 20858 పొలంబడి కార్యక్రమాల్ని 5 లక్షల ఎకరాల్లో 6.25 లక్షల మందితో నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. **ఈ పొలంబడి నిర్వాహణ కోసం కేంద్రప్రాయోజిత పథకాల ద్వారా రూ.61.91 కోట్లు 2021-22 బడ్జెట్‌లో ప్రతిపాదిస్తున్నాం.**

(సభ్యులు బల్లలు చరిచారు)

హెచ్) సేంద్రీయ వ్యవసాయ విధానం (ఆర్గానిక్ పాలసీ):

ఈ ఏడాది సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని (ఆర్గానిక్ పాలసీ) తీసుకురాబోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాం. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం, అదేవిధంగా భూమి సారాన్ని కాపాడ్డం, రెండింటి కోసం ఒక కార్యక్రమాన్ని అమలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారు సంకల్పించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తు తరాలకి పర్యావరణాన్ని కాపాడుతూ ప్రజారోగ్యాన్ని కాపాడుతూ మనం ఒక దీర్ఘకాలిక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆయన ఆదేశాలతో త్వరలో సేంద్రీయ వ్యవసాయ విధానాన్ని తీసుకురాబోతున్నాం. ఎరువులు, పురుగు మందుల వినియోగాన్ని తగ్గించడం, అదేవిధంగా భూసారాన్ని పరిరక్షించడం, సేంద్రీయ పద్ధతులను పాటించడానికి తీసుకోవలసిన చర్యలు ఒక పాలసీలో ఉంటాయి.

దీనికోసం నిపుణులు, శాస్త్రజ్ఞులు, అధికారులతో ఒక కమిటీని నియమించాం. త్వరలోనే నివేదిక వచ్చిన వెంటనే వచ్చే ఖరీఫ్ నుంచి ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురాబోతున్నామని తెలియజేస్తున్నాను. కొన్ని జిల్లాల్లో అధికంగా పురుగు మందులు వినియోగిస్తున్న విషయాన్ని కూడా గుర్తించాం. వాటిని

తగ్గించడం కోసం కూడా ఒక ప్రణాళికను సిద్ధం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇప్పటికే రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని చేయడం కోసం ఒక ప్రత్యేక శాఖ పనిచేస్తున్న విషయం మీకు తెలుసు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సహకారంతో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటి మేనేజ్డ్ నాచురల్ ఫార్మింగ్ (APCNF) ను రైతు సాధికార సంస్థ ద్వారా అమలు చేస్తోంది. దీనిలో చిన్న, సన్నకారు, అదేవిధంగా మహిళా స్వయం సంఘాల రైతులకి శిక్షణ ఇస్తూ ఉన్నాం. దీనికోసం 2021-22లో దాదాపుగా 3011 గ్రామ పంచాయతీల్లో జర్మన్ ప్రభుత్వ అభివృద్ధి బ్యాంకు ఋణం, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మరో 719 గ్రామ పంచాయతీల్లోను ఎ.పి.ఎన్.సి.ఎఫ్ కార్యక్రమాన్ని అమలు చేస్తున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. 2021-22 సంవత్సరంలో APCNF కింద **311.62కోట్ల** రూపాయలు వ్యయం చేయాలని ప్రతిపాదిస్తున్నాం. ఇందులో కేంద్ర ప్రయోజిత పథకాలు, కె.ఎఫ్.డబ్ల్యూ, పి.కె.వి.వై మరియు రాష్ట్ర నిధులు ఖర్చు చేస్తున్నాం.

ఐ) డా.వై.ఎస్.ఆర్.సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాలు:

విత్తనాలైనా, ఎరువులైనా, పురుగు మందులైనా తనిఖీ చేసి నాణ్యత పరిశీలించిన తరువాతే గ్రామాల్లో కనిపించాలి, రైతు పొలాల్లో కనిపించాలనేది గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి ఆదేశం. ఈ ప్రభుత్వం దాని కోసం ప్రతి నియోజకవర్గంలోనూ అదేవిధంగా జిల్లా స్థాయిలో కూడా సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాలని (ఇన్‌టిగ్రేటెడ్ ల్యాబ్) ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డా.వై.ఎస్.ఆర్.సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాల నిర్మాణం జోరుగా సాగుతోంది. వచ్చే ఖరీఫ్ నాటికి వీటిని అందుబాటులోకి తీసుకునిరావటానికి సర్వశక్తుల ప్రయత్నం చేస్తున్నాం. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు ఇతర ఇన్‌పుట్లను కూడా తనిఖీ చేసి నాణ్యతా పరీక్షలు చేసిన తర్వాత మాత్రమే రైతులకు అందుబాటులోకి తీసుకురావటానికి అన్ని చర్యలు తీసుకున్నామనేది ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సమగ్ర వ్యవసాయ పరీక్షా కేంద్రాల కోసం 2021-22 బడ్జెట్‌లో రూ.88.57కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

జె) ప్రకృతి విపత్తుల సహాయ నిధి:

ప్రకృతి విపత్తు వచ్చి ఆరుగాలం పండించిన పంట కళ్లముందే నష్టపోతే ప్రభుత్వం చేయాల్సిన సాయం కోసం ఏళ్ల తరబడి ఎదురు చూడాల్సివస్తే, రైతు కష్టానికి విలువేముంటుంది. రైతుకి మనం చేసే సాయానికి గౌరవం ఏమి ఉంటుందని ముఖ్యమంత్రి గారి ఆలోచన ఒక గొప్ప కార్యానికి శ్రీకారం చుట్టింది. **ఏ సీజన్‌లో పంట నష్టం జరిగితే అదే సీజన్‌లో నష్టపరిహారం ఇవ్వాలనేది** గౌరవ **ముఖ్యమంత్రి శ్రీ జగన్‌మోహన్ రెడ్డి గారి సంకల్పం, పంట నష్టానికి పరిహారం ఇచ్చే విషయంలో దేశంలో ఏ**

రాష్ట్రంలోనూ జరగని విధంగా రైతులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులని సకాలంలో ఆదుకుని పంట నష్టపరిహారం వారి బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నాం. గత ఏడాది నుంచే ప్రకృతి వైపరీత్యాలు వచ్చిన సందర్భంగా ఏ సీజన్‌లో పంట నష్ట పరిహారం ఆ సీజన్‌లోనే రైతులకు అందించామని ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాను.

గతంలో పంట నష్టం జరిగినప్పుడు పరిహారం ఇవ్వడానికి 3 లేదా 4 ఏళ్లు కూడా పట్టేది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పంట నష్టాలను కూడా ఈ ప్రభుత్వం 2019లో వచ్చిన తర్వాత పరిహారం ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నాను. ఇందులో భాగంగా ఈ పంట నష్ట పరిహారాల మంజూరు కార్యక్రమాన్ని పరిశీలించినప్పుడు ఖరీఫ్-2020 పంట కాలంలో జూన్ నెల మొదలుకొని అక్టోబరు వరకు వివిధ దశల్లో 3.80 లక్షల మంది రైతులు 4.65 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాన్ని అంచనా వేసి తక్షణమే స్పందించి 285.51 కోట్ల రూపాయలు పంట నష్టపరిహారం (ఇన్‌పుట్ సబ్సిడీ) నేరుగా ముఖ్యమంత్రిగారు ఒక బటన్ నొక్కడం ద్వారా రైతు ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

నవంబర్ నెలాఖరులో సంభవించిన నివర్ తుఫాన్ కారణంగా వ్యవసాయ మరియు ఉద్యాన పంటలు 12.01 లక్షల ఎకరాలు నష్టపోగా, 8.34 లక్షల మంది రైతులకు రూ.645.99 కోట్లు డిసెంబర్ నెలలోనే నేరుగా జమ చేయడాన్ని ఈ సందర్భంగా మీకు మరోసారి గుర్తు చేస్తావున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

దీనిని బట్టి రైతుల పట్ల ప్రభుత్వ నిబద్ధత ఏవిధంగా వుందో ఈ సభలో ప్రస్తావిస్తున్నాను. ఈ విధంగానే 2019-20 సంవత్సరంలో దెబ్బతిన్న అన్ని పంటల తాలూకు 1.56 లక్షల మంది రైతులకు రూ.123.69 కోట్లు గత ఏడాది చెల్లించామని కూడా తెలియచేస్తున్నాం.

గత సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల కారణంగా సహాయం అందించడమే కాదు ఎన్నికలకు ముందే ప్రతి ఏటా ప్రకృతి విపత్తుల నిధిని 2000కోట్ల రూపాయలు ఏర్పాటు చేస్తామని ఆనాడు ప్రకటించిన మాట అక్షర సత్యం చేసి చూపించిన ఘనత కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్‌మోహన్‌రెడ్డి గారిదనే విషయాన్ని తెలియజేస్తున్నా.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఇదేకాకుండా ఏ నష్టం జరిగినా తక్షణమే సాయమందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా ముందుకెళ్తున్నాం, కొవిడ్ లాంటి కష్టకాలంలో కూడా ఏ పథకాన్ని ఆపకుండా అమలు చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాం. **ప్రకృతి విపత్తుల సహాయ నిధి క్రింద 2021-22 బడ్జెట్‌లో రూ.2000కోట్లు ప్రతిపాదిస్తున్నాం.**

(సభ్యులు బల్లలు చరిచారు)

కె) రైతులకు ఎక్స్‌గ్రేషియా:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రైతు ఆత్మహత్యలేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే కృషితో వివిధ పథకాలను అందించడమే కాకుండా ప్రతి దశలోనూ రైతులకి చేయూతగా వారి చేయి పట్టి నడిపించేదిగా ప్రభుత్వం ఉందనే విషయాన్ని తెలియజేస్తున్నాను. గతంలో మాదిరి కాకుండా ఎప్పుడైనా, ఎక్కడైనా దురదృష్టవశాత్తు ఈ నష్టపోయిన రైతులు ఆత్మహత్యకు పాల్పడితే వారిని తక్షణమే ఆదుకోవడం కోసం కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు 7 లక్షల రూపాయలను ఆర్థిక సహాయాన్ని ఆయన అందించాలని ప్రకటించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ ఆర్థిక సహాయం అందని వారి కుటుంబాలను కూడా పునఃపరిశీలించి అటువంటి 462 కుటుంబాలకు (రూ.5లక్షల చొప్పున) కూడా ఆర్థిక సహాయం అందించామని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

రైతుల ఎక్స్‌గ్రేషియా కోసం 2021-22 బడ్జెట్‌లో రూ.20 కోట్లు ప్రతిపాదిస్తున్నాం. 2021-22 సంవత్సర బడ్జెట్‌లో మొత్తం వ్యవసాయ శాఖకు రూ. 14049.29 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

2.మార్కెటింగ్ శాఖ:

ఎ) ధరల స్థిరీకరణ నిధి:

రైతు పంటను పండించడం ఎంత ముఖ్యమో దాన్ని గిట్టుబాటు ధరకు విక్రయించడం కూడా అంతే ముఖ్యం. సకాలంలో మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం కూడా ప్రభుత్వ బాధ్యత అని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి గారు పదేపదే మాకు చెప్తుంటారు.

ఈరోజు గ్రామస్థాయిలోనే కొనుగోళ్లు నిర్వహించాలని ప్రతి రైతు భరోసా కేంద్రాన్ని వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించిన సంగతిని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. వ్యవసాయ ఉత్పత్తుల విషయంలో చాలా శ్రద్ధతో ఈ ప్రభుత్వం మార్కెటింగ్ వ్యవస్థని ఆధునీకరిస్తున్న విషయాన్ని మీకు వివరించబోతున్నా. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందే చెప్పిన విధంగా ధరల స్థిరీకరణ నిధిని

ఏర్పాటు చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటూ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే రూ.3000కోట్ల ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

2020-21 సం.లో ప్రపంచవ్యాప్తంగా కరోనా మహమ్మారి విరుచుకుపడినా, జన జీవనాన్ని స్తంభింపజేసినా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతిరోజూ వైద్య, ఆరోగ్య శాఖని ఏవిధంగా అయితే సమీక్షించి తగు నిర్ణయాలు, ఆదేశాలు ఇచ్చారో అదేవిధంగా వ్యవసాయ, వ్యవసాయ మార్కెటింగ్‌కి సంబంధించి కూడా రోజూ సమీక్షించి "ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతులకు గిట్టుబాటు ధర లభించాల్సిందే" అన్న సంకల్పంతో మాకు దిశా నిర్దేశాన్ని చేసిన విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. ఎంత భారం పడినా రైతులను ఆదుకోవల్సిందేననే ఆలోచనలో మొట్ట మొదటిసారిగా పెరిషబుల్ గూడ్సుని, అంటే నిల్వ ఉంచలేని పంట ఉత్పత్తులను కూడా కొనుగోలు చేసి మార్కెట్‌లో పంపిణీ చేశాం.

మార్కెటింగ్ శాఖ మొట్ట మొదటిసారిగా 2020-21 ఆర్థిక సంవత్సరంలో కొవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో ధరల స్థిరీకరణ కోసం పెద్ద ఎత్తున నిధుల్ని వెచ్చించిన విషయాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాం. ఈ సమయంలో 39.21 లక్షల మెట్రిక్ టన్నుల అరటి, బత్తాయి, మొక్కజొన్న, జొన్న, టమాటో, ఉల్లి , పసుపు, వేరుశనగ మరియు ధాన్యాన్ని రూ.8467 కోట్లతో సేకరించినట్లుగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం.

(కేవలం గత ఏడాది లాక్‌డౌన్ సమయంలోని అంకెలు మాత్రమే ఇక్కడ ప్రస్తావించాను)

(సభ్యులు బల్లలు చరిచారు)

అంతేకాదు ఈ రాష్ట్ర చరిత్రలో పొగాకు రైతులను ఆదుకునేందుకు పొగాకును ప్రభుత్వం కొనుగోలు చేయడం ఒక విశేషంగా భావిస్తున్నాం. ఆర్థికంగా నష్టపోయినా ప్రభుత్వం తరపున కొనుగోళ్లు చేయాలని శ్రీ గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారు ఆదేశించారు. జూలై 1 2020 నుంచి FCV పొగాకును అన్ని ఫ్లాట్‌ఫామ్స్‌లో కూడా మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు ప్రారంభించాం. ఆ ప్రకారం రూ.119 కోట్ల వ్యయంతో 12.93 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేశాం. ఈ కొనుగోళ్లలో 3వస్థానంలో ప్రభుత్వం నిలబడిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఖరీఫ్ 2020 సీజన్‌లో ఏ.పి. మార్క్‌ఫెడ్, పౌరసరఫరాల శాఖ మరియు ఆయిల్ ఫెడ్ ద్వారా రూ.10360 కోట్ల విలువైన 51.53 లక్షల మెట్రిక్ టన్నుల వరి, మొక్కజొన్న, సజ్జలు, రాగి, కొర్రలు మరియు వేరుశనగ పంట ఉత్పత్తులను సేకరించాం. అలాగే రబీ 2020-21 సీజన్‌లో రూ.2335 కోట్ల విలువైన 12.31 లక్షల మెట్రిక్ టన్నుల వరి, శనగ, కంది, జొన్న మరియు మొక్కజొన్న పంట ఉత్పత్తులను ఇప్పటివరకు సేకరించామని తెలియజేస్తున్నాం.

మొత్తంగా జూన్ 2019 నుండి మే 2021 వరకు మార్కెటింగ్ శాఖ రూ.5806 కోట్లతో 16.46 లక్షల మెట్రిక్ టన్నుల వివిధ పంటలను సేకరించిన విషయాన్ని తెలియజేస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా రూ.25,976 కోట్లతో పౌర సరఫరాల శాఖ 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించిన విషయాన్ని కూడా తెలియజేస్తున్నా. ఈ మొత్తం చూసినప్పుడు రూ.31782 కోట్ల విలువ కలిగిన 157 లక్షల మెట్రిక్ టన్నుల వ్యవసాయ ఉత్పత్తులను అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సేకరించిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ఇప్పటివరకు ఈ రాష్ట్ర చరిత్రలో ఇదే కొనుగోళ్ల రికార్డు అని ఈ సందర్భంగా సభకు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంలో మరొక విషయం కూడా చెప్పాలి. గత ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదేళ్లలో రూ.3,557 కోట్లు విలువైన ఉత్పత్తులను మాత్రమే కొనుగోలు చేసింది. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలో వచ్చిన తరవాత ఏడాదిన్నర కాలంలో రూ.5,806 కోట్లు విలువైన ఉత్పత్తులను కొనుగోలు చేశాం. ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం చేసినదానికన్నా ఏడాదిన్నర కాలంలో దాదాపు రెట్టింపు చేశామని తెలియజేస్తున్నాను. ఒక చేతల ముఖ్యమంత్రికి, ఒక మాటల ముఖ్యమంత్రికి ఉన్న తేడాను తెలియజేయడానికి దీన్ని ప్రస్తావించాను)

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ఏడాది కూడా ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3000 కోట్లు ఖర్చు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. గత సంవత్సరం పంట విక్రయ నష్టాలను దృష్టిలో పెట్టుకొని ఈ పద్దు క్రింద రూ.500కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాను.

బి) సి.ఎమ్.యాప్ (CM APP):

గ్రామ స్థాయిలో ప్రతిరోజు వ్యవసాయ ధరలను ఆ గ్రామాల్లో ఉన్న పంటల ధరలను నమోదు చేసే విధానాన్ని తీసుకొచ్చాం. సి.ఎమ్.యాప్ పేరిట ఒక యాప్‌ను సిద్ధం చేసి ప్రతిరోజు ప్రతి గ్రామంలో అక్కడ ఏయే పంటల ఉత్పత్తులు ఉన్నాయి, ఏయే ధరలు పలుకుతున్నాయి అనేది నమోదు చేస్తాం. వాటిని ప్రతిరోజూ సేకరించి రాష్ట్ర స్థాయిలో దాన్ని సమీక్షించుకుని అవసరమైన దగ్గర మార్కెట్ జోక్యం చేసుకోవడం కోసం మార్కెటింగ్ శాఖకు పూర్తి వెసులుబాటు కల్పించిన విషయాన్ని కూడా తెలియజేస్తున్నాను. 2021-22 చెల్లింపుల్లో పారదర్శకత కోసం ఇ-సంతకం విధానాన్ని తీసుకొచ్చాం. అదేవిధంగా పారదర్శకతను గుర్తించడం కోసం ప్రతి గన్ని బ్యాగ్ (గోనె సంచి) పైన QR ట్యాగులు అనుసంధానం చేశాం.

ఇదే కాకుండా బయోమెట్రిక్ నిర్ధారణ చేయడం సమర్థవంతమైన పర్యవేక్షణ కోసం 3వ పార్టీ ద్వారా ఆడిట్ చేయడం వంటి చర్యలు చేపట్టాం.

(CM App అంటే Continuous Monitoring of Agriculture Prices and Produce)

మరొక ముందడుగు వేసి దేశంలోని వ్యాపారులతో మన మార్కెట్‌ని గ్రామ స్థాయిలో అనుసంధానించాలని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు సంకల్పించారు. ఇందులో భాగంగా eFarmarket పేరిట ఇ-మార్కెటింగ్ ప్లాట్ ఫాంను ఏర్పాటు చేయనున్నామని ఈ కోవలో ఇది మొదటి రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నిలిచిపోతుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రైతు ఉత్పత్తులను ఎక్కడి నుంచైనా సరే ఇ-ప్లాట్‌ఫాం ద్వారా నమోదు చేసుకొని విక్రయించుకునే వీలు కల్పిస్తాం. దేశంలోని ఏ వ్యాపారి అయిన సరే నేరుగా ఈ ఇ-ప్లాట్ ఫాం ద్వారా రైతుల నుంచి ఉత్పత్తులను కొనుగోలు చేసుకునే వెసులుబాటుని కల్పిస్తాం. దీని వల్ల పోటీతత్వం పెరిగి రైతుకి నేరుగా వారి సరుకును వారే విక్రయించుకునే అవకాశం రావడం వల్ల తగిన ఆదాయం లభించబోతోందని తెలియజేస్తున్నాను.

నివర్ తుపాన్‌లో పెద్ద ఎత్తున ధాన్యం దెబ్బతిన్నప్పుడు మొట్ట మొదటిసారిగా తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గారు ఆదేశించారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఆ ప్రకారం గత సీజన్‌ల్లో నష్టపోయిన రైతులకు ఆదాయం కోల్పోకుండా ప్రభుత్వం తరపున గ్రేడెడ్ MSP విధానం తీసుకొచ్చి కొనుగోళ్లు చేశామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇదేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటీలో SC,ST,BC, మైనారిటీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు మరింత బలాన్నిచ్చిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే అని మీ దృష్టికి తీసుకొస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

నాడు -నేడు పద్ధతిలో మార్కెట్ యార్డులను ఆధునీకరిస్తున్నాం.

సి) బహుళ కారక ప్రయోజన కేంద్రాలు (MPFC):

అధ్యక్షా..

రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కావాలంటే వాటి నాణ్యతను పెంచాలనేది గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం. అందుకే ప్రతి గ్రామంలో కూడా అవసరమైన అన్ని మౌళిక వసతులు కల్పించాలనే ఒక పెద్ద కార్యక్రమాన్ని ఈ ఏడాది చేపడుతున్నాం. ఫామ్ గేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద ప్రతి

గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు సుమారు 14000కోట్ల రూపాయల వ్యయంతో కలిగిన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రకటిస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ఫామ్‌గేట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు (MPFC) ఉంటాయి. ప్రతీ గ్రామంలోని అవసరమైన యంత్ర సామాగ్రి గోడౌన్లు, కోల్డ్ స్టోరేజీలు, కోల్డ్ రూమ్స్, పంటలని ఎండబెట్టుకునే ప్లాట్‌ఫామ్స్, ప్రాథమిక ప్రాసెసింగ్ పరికరాలు, పంటకోత, నాణ్యత పెంచే సామాగ్రి, గ్రేడింగ్,సార్టింగ్ మిషనరీ, నాణ్యత పరీక్షా పరికరాలు ఏర్పాటు చేస్తామని తెలియజేస్తున్నాను. నాబార్డ్, ఎన్.సి.డి.సి, రాష్ట్ర ప్రభుత్వం కలిపి దీని కోసం నిధులు సమకూర్చే ప్రణాళికను సిద్ధం చేశాం. తొలిదశగా ఈ ఏడాది గోడౌన్ల నిర్మాణాన్ని ప్రతి గ్రామంలోను ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతోషిస్తున్నాం.

గ్రామాల్లో రైతు తమ పంట ఉత్పత్తుల నాణ్యత పెంచుకుని నేరుగా వ్యాపారులతో అనుసంధానమైన ఇ-ప్లాట్‌ఫాంల ద్వారా అమ్ముకునే స్థాయికి ఈ వ్యవస్థను తీసుకురావాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి గారి ఉద్దేశ్యం. అదేకాకుండా అవసరమైతే సరైన ధర దక్కేవరకు వీటిని గోడౌన్లలో, శీతల గిడ్డంగుల్లో నిల్వ చేసుకునే సదుపాయాలు గ్రామాల్లో కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. దీనిలో సహకార వ్యవస్థని, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలని కూడా భాగస్వామ్యం చేస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2021-22 సంవత్సరానికి గాను మార్కెటింగ్ శాఖ అభివృద్ధికి మొత్తం 610.80 కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

3. సహకార వ్యవస్థ:

"సహకారోద్యమంలో ఉన్న మాధుర్యం బలహీన వర్గాల ప్రజలను సంఘటితం చేస్తుంది." – మహాత్మాగాంధీ

అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని సహకార వ్యవస్థను బలోపేతం చేస్తానని పునఃవ్యవస్థీకరిస్తానని ఆనాడు గౌరవ శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దిశగా అడుగులు వేయించరని తెలియజేస్తున్నాం.

ప్రధానంగా నాబార్డ్ అనుబంధ సంస్థ NABCONS లో మొత్తం రాష్ట్రంలోని క్షేత్రస్థాయి నుంచి APCOB వరకు సహకార వ్యవస్థను ఏ విధంగా బలోపేతం చేయాలనే దాని కోసం ఒక అధ్యయనం చేయించాం. ఈ నివేదిక ఇటీవలే అందినప్పుడు దీని పైన సుదీర్ఘంగా చర్చించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. సహకార వ్యవస్థ బలోపేతానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆదేశాల ప్రకారం కొన్ని

సంచలనమైన కీలక నిర్ణయాలు తీసుకున్నామనే విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాం. గతంలో ఒకసారి ఒక సొసైటీలో గానీ ఒక కేంద్ర సహకార బ్యాంకులోగానీ ఉద్యోగంలో చేరితే అక్కడే పదవీ విరమణ అయ్యే పరిస్థితి ఉంది. కానీ ఇప్పుడు మొట్ట మొదటిసారిగా ఒక మానవ వనరుల (HR పాలసీ) విధానాన్ని రూపొందించి, అమలుకు కూడా మార్గదర్శకాల్ని జారీ చేశాం.

2051 ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లోని అదేవిధంగా కేంద్ర సహకార బ్యాంకుల్లోనూ వివిధ దశల్లో కార్యక్రమాన్ని చేపడుతున్నాం. DCCB లో కూడా HR పాలసీని తీసుకొచ్చాం. ఇదే కాకుండా ఇప్పటివరకు PACS ల్లో కనీసం కంప్యూటరీకరణ జరగలేదు. ఈ ఏడాది PACS లన్నింటినీ కూడా కంప్యూటరీకరిస్తున్నామని చెప్పి ప్రకటిస్తున్నాను.

ఈ ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేసి అన్ని దశల్లోనూ APCOB వరకు పూర్తిగా అనుసంధానం చేయబోతున్నాం. గ్రామ స్థాయిలో బ్యాంకింగ్ సేవలను విస్తరిస్తున్నాం. దాంతోపాటు కిసాన్ క్రెడిట్ కార్డులను పెద్ద ఎత్తున రైతులకు అందించాలని పాడి రైతులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులను ఇవ్వాలనే సంకల్పంతో ఈ ఏడాది దీనికోసం ఒక ప్రణాళికను సిద్ధం చేశాం.

ఎ) వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి (Agriculture Infrastructure Fund – AIF)

2020-21 సంవత్సరంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ మౌలిక సదుపాయాలను రైతు భరోసా కేంద్ర స్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘములు (PACS) ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాన్ని అమలు చేయుటకు ప్రతిపాదించింది. ఈ పథకం క్రింద నాబార్డు రీఫైనాన్సు కల్పిస్తుంది. నాబార్డు వారు ఈ ప్రాజెక్ట్ మొదటి దశకు రూ.659.47 కోట్లు, రెండవ దశకు రూ.925.13 కోట్లు ఆమోదించింది. పంట ఉత్పత్తులను రైతుల పొలాల్లోనే కొనుగోలు చేసే విధానాన్ని అభివృద్ధి చేయుటకు పంటకోత ముందు, పంటకోత తర్వాత మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ప్రతి ఆర్.బి.కె. గ్రామాల్లో బహుళార్ధ సాధక సదుపాయాల కేంద్రాల (MPFC) ను ఏర్పాటు చేసి వ్యవసాయ తత్సంబంధ రంగాలకు రూ.2718.11 కోట్ల కేటాయింపు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

(సభ్యులు బల్లలు చరిచారు)

బి) సమీకృత సహకార అభివృద్ధి పథకం (ICDP) ఫేజ్-2:

జాతీయ సహకార అభివృద్ధి సంస్థ సమీకృత సహకార అభివృద్ధి పథకం (ICDP) ఫేజ్-2 క్రింద 3 జిల్లాల్లో అనగా చిత్తూరు, కర్నూలు మరియు తూర్పు గోదావరి జిల్లాల్లో రూ.609.39 కోట్ల వ్యయ ప్రతిపాదనలు మంజూరు చేశాం. ఈ పథకం కాల పరిమితి 5 సంవత్సరాలు. 2019-20 మరియు 2020-21 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.122.44 కోట్లు నిధులను మంజూరు చేసింది. మొదటి

సంవత్సరం అమలులో 67 గిడ్డంగుల నిర్మాణ పనులు, 44 పాత గిడ్డంగుల మరమ్మత్తు పనులు, ఇతర కార్యాలయ భవన నిర్మాణాల పనులు ఇ-టెండర్ విధానంలో చేపడుతున్నాం.

ఈ పథకం యొక్క ఇతర విభాగంలో అధీకృత మూలధనం/మార్జిన్ మనీని సహకార సంఘములకు, జిల్లా మహిళా సమాఖ్యలు, ఇతర సహకార సంఘముల ద్వారా స్వయం సహాయక గ్రూపులకు, ఉమ్మడి బాధ్యత గ్రూపులకు ఆర్థిక సహాయం అందిస్తున్నాయి. ఐదు సంవత్సరాల వ్యవధిలో 3 ప్రాజెక్టుల అమలు ద్వారా 1761 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, ఇతర సహకార సంఘాలకు మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గిడ్డంగులు, కార్యాలయ భవనాలు నిర్మించడం వల్ల అభివృద్ధి జరుగుతుంది. కౌలు రైతులకు ఋణ సదుపాయం కల్పించడం ద్వారా వారి జీవనోపాధి అవకాశాలు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

సహకారశాఖకు సంబంధించి 2021-22 సంవత్సరానికి బడ్జెట్ నందు రూ.303.04కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

4. ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి:

అధ్యక్షా..

"Enhancing Agriculture Productivity is the key for agro-food processing and related industrial, manufacturing and service sector growth"

- Bharat Ratna Dr.A.P.J. Abdul Kalam

కేవలం పంటలు పండించి వాటిని ఉన్నవి ఉన్నట్టుగా విక్రయిస్తే దానివల్ల ఫలితం ఉండదు, రైతులకు ఆశించిన ఆదాయం రాదన్న ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిగారు రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సంకల్పించారు. దీని కోసం ఏ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 2020-25ని ప్రభుత్వం సిద్ధం చేసింది. రైతులు తమ పంటలకు అదనపు విలువను చేకూర్చుకుని అధిక లాభాలు పొందగలిగే విధంగా ఆహార శుద్ధి పరిశ్రమలను రాష్ట్రంలో ప్రతి పార్లమెంట్ నియోజక వర్గంలోనూ ఒక సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ పార్క్ తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. దీనికోసం సుమారు 2850 కోట్ల రూపాయల వ్యయం కాగలిగిన ఒక ప్రణాళికను సిద్ధం చేశామని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ పరిశ్రమలను నడపడం కోసం అవసరమైతే పెద్ద సంస్థలతో భాగస్వామ్యం కావాలని భావిస్తున్నాం.

ప్రధానంగా అరటి, టమోటా, ఉల్లి, బత్తాయి, మామిడి, మిరప, పసుపు, చిరుధాన్యాలు మొక్కజొన్న వంటి పంటల ప్రాసెసింగ్‌ను ఇక్కడ నిర్వహించే విధంగా కార్యాచరణను రూపొందిస్తువున్నాం. త్వరతగతిన పాడైపోయే, నిల్వ ఉండని పంటలని రైతుకి అధిక ఆదాయం ఇచ్చే పంటలుగా మార్పు

చేయడం దీంట్లో ఒక ముఖ్య అంశంగా మీకు తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల కోసం ఒక ప్రత్యేకమైన కార్యాచరణను తీసుకున్నాం. కేంద్ర ప్రభుత్వ ఆత్మ నిర్బర్ ప్యాకేజీని దీనికి అనుసంధానం చేస్తాం. అదే విధంగా 10035 సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమలను రూ.460 కోట్ల వ్యయంతో వచ్చే 2020-25సంవత్సర మధ్య అభివృద్ధి చేయాలని కూడా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకున్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ఇదే కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను, ఇంక్యూబేషన్ కేంద్రాలను అభివృద్ధి చేయడానికి కూడా ప్రభుత్వం నిర్ణయించిది. ప్రతి జిల్లాలోను ఒక ఆహార పరీక్షా ప్రయోగశాలను ఏర్పాటు చేయడానికి కూడా ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబరేటరీలను ఏర్పాటు చేయాలని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్‌మోహన్ రెడ్డి గారు నిర్ణయం తీసుకున్నారు. ఈ పనులు శరవేగంగా ఇప్పుడు జరుగుతూ ఉన్నాయి. **2021-22 సంవత్సరానికి గాను ఆహార శుద్ధి శాఖ కోసం రూ.186.91 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.**

(సభ్యులు బల్లలు చరిచారు)

5. ఉద్యాన శాఖ:

ఆంధ్రప్రదేశ్ పండ్ల ఉత్పత్తిలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచి " **ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియా**" గా పేరు పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాం. ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు మెట్ట, కరువు ప్రాంతాల్లో ఉద్యాన పంటలను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. రాష్ట్రంలో మొత్తం ఉద్యాన పంటల విస్తీర్ణం 17.84 లక్షల హెక్టార్లు ఉండగా 312.34 లక్షల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి సాధిస్తున్నాం. పెద్ద ఎత్తున కూరగాయలను ఉత్పత్తి చేస్తున్నాం. ఆయిల్ పామ్, బొప్పాయి, లైమ్, కోకో, టమాటా, కొబ్బరి, మిరప ఉత్పాదకతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొదటి స్థానంలో ఉంది. జాతీయ స్థాయిలో సూక్ష్మ సేద్యం అమలులో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచింది. దేశంలోనే 10 అగ్రగామి జిల్లాల్లో 2 జిల్లాలు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవని తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలోనే ఉద్యాన పంటల సాగులో సమీకృత కోత అనంతర సమగ్ర యాజమాన్య పద్ధతులను అమలు చేయడం, ఉత్పత్తుల విలువను పెంపొందించి దేశీయ, అంతర్జాతీయ ఎగుమతులు ప్రోత్సహిస్తూ రైతుల నికర ఆదాయం పెంచే చర్యలు తీసుకుంటున్నాం.

గత ఏడాది అరటి ఎగుమతి చేసే అతిపెద్ద రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరించటమే కాకుండా జాతీయ అరటి పరిశోధన స్థానం తిరుచిరాపల్లి చేత ఎగుమతి ప్రోత్సాహానికి ప్రశంసలు పొందాం. పంటకోత మౌలిక సదుపాయాల బలోపేతంలో భాగంగా మొత్తం 40,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 5 కొత్త కోల్డ్ స్టోరేజీలు, గ్రేడింగ్, సార్టింగ్, క్లీనింగ్, ప్రీ- కూలింగ్, శీతలీకరణ సౌకర్యాలతో 7 కొత్త ప్రాథమిక ప్రాసెసింగ్ యూనిట్లు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సౌర శక్తితో 5 కోల్డ్ రూములు ఏర్పాటు చేసి అగ్రిగేషన్, ప్రత్యక్ష మార్కెటింగ్, పంటకోత నష్టాలను తగ్గించాం.

నాబార్డ్ సంస్థ మొదటిగా మన రాష్ట్రానికే సూక్ష్మ సేద్యంలో అదనపు రాయితీ కల్పించేందుకు ఎమ్.ఐ.పి. (మైక్రో ఇరిగేషన్ ఫండ్) రూ.613 కోట్లను కేటాయించి విడుదల చేసింది. ఇది మన రాష్ట్ర ఉత్తమ పనితీరుకి నిదర్శనమని ఈ సందర్భంగా గౌరవ సభకు తెలియజేస్తున్నాను. ఉద్యాన పంటల్లో ఉత్పాదకత, నాణ్యతా పెంపు కోసం తోటబడి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

దేశ చరిత్రలో కొన్ని పంటలకు రాష్ట్ర ప్రభుత్వమే కనీస మద్దతు ధర ప్రకటించడం బహుశా ఎక్కడ జరగదు. అలాంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు రైతులకు మరింతగా అండగా నిలిచారు. అరటి (రూ.800/-), పసుపు (రూ.6850/-), ఉల్లిపాయ (రూ.770/-), చీనీ (రూ.1400/-), మిరపకాయలు (రూ.7000/-), ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించిన విషయాన్ని ఈ సభకు తెలియజేస్తున్నాను.

(దేశంలో ఎక్కడా కూడా ఈ పంటలకు రాష్ట్ర ప్రభుత్వాలు సొంతంగా మద్దతు ధరలను ప్రకటించలేదు. అలా ప్రకటించిన పెద్దమనసున్న నాయకుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అని సభ దృష్టికి తెస్తున్నాను)

(సభ్యులు బల్లలు చరిచారు)

హార్టికల్చర్ రంగంలో 251 ఎఫ్.పి.ఓలు ఏర్పాటు చేశాం. వీటిలో వ్యాపార ప్రణాళికలను అమలు చేయడానికి 91 ఎఫ్.పి.ఓలకు రూ.14.97 కోట్ల ఆర్థిక సహాయం అందించాం.

గౌరవ శ్రీ జగన్‌మోహన్ రెడ్డి గారు ఆనాడు సుదీర్ఘ పాదయాత్ర చేసినప్పుడు ఆయన దృష్టికి వచ్చిన సమస్యల్లో ఆయిల్ పామ్ రైతుల సమస్య ఒకటి. తెలంగాణ రైతులతో సమానంగా ధర ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి నిర్ణయం చారిత్రాత్మకం.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ఆయిల్ పామ్ రైతులతో సమానంగా మన రైతులకు మేలుచేకూరే విధంగా రూ.80 కోట్లు చెల్లించాం. ఈ ఏడాది తెలంగాణా OER (Oil Extract Rate) తో సమానంగా మన రాష్ట్రంలో కూడా అదే ధర చెల్లించేలా చర్యలు తీసుకున్నాం, GO జారీ చేసి విజయవంతంగా అమలు చేస్తున్నాం. ఈ ప్రభుత్వం వచ్చినప్పటికి ఆయిల్ పామ్ టన్ను సుమారు రూ.7000/- ఉంటే ఇప్పుడు రూ.18000/- వరకు ధర పలుకుతుందని చెప్పటానికి సంతోషిస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు స్థానిక మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నాం. ఇందులో భాగంగా కోవిడ్ – 19 యొక్క క్లిష్టమైన లాక్ డౌన్ కాలంలో 18 **లక్షల మెట్రిక్ టన్నుల** పండ్లు, కూరగాయలను ఎఫ్.పి.ఓ. ఉద్యాన రైతుల

సహాయంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పండ్లు కూరగాయల కిట్లను వేరువేరుగా తయారు చేసి విక్రయించాం. 9 లక్షల పండ్లు కూరగాయల సామాగ్రిని వివిధ కాలనీల్లో / అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌ల్లో ఉద్యాన రైతులు తమ ఉత్పత్తులను కోవిడ్-19 సమయంలో మార్కెటింగ్ చేయడం జరిగింది.

మూడు సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ఒక అరటి ఎగుమతిదారుతో ప్రారంభం కాగా, ఈ సంవత్సరం 8 మంది ఎగుమతి దారులు రాష్ట్రంలో పని చేస్తున్నారు, ఇది రైతులకు ఒక వరం. గత ఏడాది ఇదే కాలంలో 2000 మెట్రిక్ టన్నులతో పోల్చితే ఇప్పటివరకు ఈ ఏడాది 90000 మెట్రిక్ టన్నుల అరటి ఎగుమతి చేశాం.

దేశంలోనే మొట్టమొదటి సారిగా అరటి రైతుకు CONCOR సంస్థ సహకారం ద్వారా తాడిపత్రి నుంచి ముంబై, జేఎన్‌పిటి నౌకాశ్రయం నుంచి విదేశాలకు ఎగుమతి చేశాం. వేపర్ హీట్ ట్రీట్‌మెంట్ ద్వారా 1450 మెట్రిక్ టన్నుల మామిడి తిరుపతి నుంచి 30 మెట్రిక్ టన్నులు నూజివీడు నుంచి యూరప్, ఆసియా పసిఫిక్ మరియు మధ్యపాశ్చాత్య దేశాలకు ఎగుమతి అయింది.

ఈ ఏడాది రాష్ట్రంలో ఉద్యాన పంటల విస్తరణ పథకంలో భాగంగా సుమారు లక్ష అదనపు ఎకరాల్లో నూతన రకాల పంటలను క్లస్టర్లలో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదిస్తున్నాం. రైతుల ఆదాయం పెంచడం అదే విధంగా అధిక రాబడిని సాధించడం కోసం కొన్ని పథకాలను కూడా రూపొందించి అమలు చేస్తున్నాం. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (RKVY) తో సహా మరి కొన్ని ప్రయోజిత పథకాల్ని వీటికి అనుసంధానం చేస్తున్నాం. అంతర పంటల అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందనే విషయాన్ని కూడా తెలియజేస్తున్నాం. పాత తోటల స్థానంలో ఆయిల్ పామ్, కొబ్బరి తోటల్ని క్రొత్తగా అభివృద్ధి చేసుకోవడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహించడానికి నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

2021-22 సంవత్సరానికిగాను ఉద్యాన శాఖకు రూ. 537.03 కోట్ల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

6. పట్టు పరిశ్రమ:

పట్టుపరిశ్రమ అనేది వ్యవసాయ ఆధారిత కుటీర పరిశ్రమ. ఇది గ్రామీణ ప్రజలకు ముఖ్యంగా మహిళలు, యువతకు ఉపాధి కల్పిస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది. ఈ పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రాధాన్యతను ఇస్తుంది. పట్టుదారం ఉత్పత్తి చేసే రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రెండవ అతి పెద్ద రాష్ట్రం. భారతదేశంలో ఉత్తమ బైవోల్టైన్ ప్రాక్టీసింగ్ స్టేట్‌గా జాతీయ అవార్డును ప్రభుత్వం అందుకుంది. మల్బరీ మొక్కకు తక్కువ నీటి అవసరం ఉన్నందున, వ్యవసాయ సంక్షోభాన్ని అధిగమించడానికి కరువు పీడిత ప్రాంతాలకు పట్టుపరిశ్రమ సరైంది. ప్రభుత్వం మల్బరీ మొక్కల

పెంపకానికి, పెంపక షెడ్ల నిర్మాణం, పెంపెకం సామాగ్రి సరఫరా, ఆటోమేటిక్, మల్టీ-ఎండ్ రీలింగ్ యూనిట్ల ఏర్పాటుకు రైతులకు రీలర్స్‌కు సహాయం చేస్తోంది.

పట్టు పరిశ్రమ కార్యకలాపాల ద్వారా షెడ్యూల్డ్ కులం, షెడ్యూల్డ్ తెగ కుటుంబాల సాధికారత కోసం, అన్ని పథకాలు 90 శాతం సహాయంతో అమలవుతున్నాయి. బైవోల్టిన్ సెరికల్చర్‌ను ప్రోత్సహించడానికి, రైతులకు బైవోల్టిన్ పట్టు గూళ్ళ ఉత్పత్తిపై కిలోకు రూ.50/- ప్రోత్సాహకం అందిస్తున్నారు. బైవోల్టిన్ ముడి పట్టుదారం నుంచి సిల్క్ రీలర్స్ ఉత్పత్తిపై కిలోకు రూ.130/- చొప్పున అందిస్తున్నారు. MGNREGS ద్వారా పట్టుపరిశ్రమ రైతులు మల్బరీ తోటల పెంపకం, పట్టు పురుగుల పెంపకం షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం మద్దతు ఇస్తుంది. 2020-21 మార్చి వరకు రైతులకు రూ.15.20 కోట్లు విడుదల చేశాం.

2021-22 సంవత్సరానికి పట్టుపరిశ్రమ శాఖకు రూ.97.36 కోట్ల బడ్జెట్ ప్రతిపాదిస్తున్నాం.

7. ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం:

రాష్ట్రంలోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం అదే విధంగా డా.వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, శ్రీవేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయాల పనితీరు, పరిశోధనలు మెరుగుపర్చడానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నాం. శాస్త్రజ్ఞులు నేరుగా వ్యవసాయ క్షేత్రాలకు వెళ్ళి సాగు సమస్యలకు తగిన పరిష్కారాలు చూపించేలా ప్రణాళికలు చేస్తున్నాం. రైతులతో సంబంధ బాంధవ్యాలు ఏర్పరచుకుని వారికి తక్షణమే అవసరమైన విజ్ఞానాన్ని అందించటం, సమస్యలకు పరిష్కార మార్గాలను చూపించే క్రమంలో విశ్వవిద్యాలయాలని అనుసంధానం చేస్తున్నాం. పరిశోధనల ఫలితాలని, శాస్త్రజ్ఞులు సేవలని నేరుగా రైతులకి అనుసంధానం చేయడం కోసం గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలతో విశ్వవిద్యాలయాలను అనుసంధానం చేసేలా నెట్‌వర్క్‌ను తీసుకువచ్చామని చెప్పి ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. విద్యార్థులను ఉద్యోగార్థులను ఉద్యోగార్థులుగా కాకుండా ఉద్యోగ ప్రదాతలుగా చేయడం, పోషకాహార భద్రతను సాధించడం వంటి అంశాలపై ఈ విశ్వవిద్యాలయాలు తమ ప్రణాళికలను సిద్ధం చేశాయి.

2021-22 సంవత్సరానికి ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.359.76 కోట్లు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాను.

8.డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం:

అదే విధంగా 2007లో ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ఏర్పాటు చేసిన డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం దేశంలోనే రెండవ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఇందుకోసం పెద్ద ఎత్తున అభివృద్ధి ప్రణాళిక చేస్తున్నాం. విశ్వవిద్యాలయ పరిధిలో 4 ఉద్యాన కళాశాలలు, 4 ఉద్యాన పాలిటెక్నిక్‌లు, 19 ఉద్యాన పరిశోధనా స్థానాలు, 4 కృషి విజ్ఞాన కేంద్రాలతోపాటు 4 ప్రైవేటు

ఉద్యాన కళాశాలలు, 7 ప్రైవేటు ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలు రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్నాయి. నాణ్యమైన మొక్కల ఉత్పత్తిని కూడా ఇక్కడే చేపట్టి గ్రామాలకి పంపించి రైతులకు అందించే కార్యక్రమాలని చేపట్టాం. వివిధ ప్రాంతల్లోని జాతీయ పరిశోధన కేంద్రాలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకున్నాం.

2021-22 సంవత్సరానికి గాను డా.వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయానికి రూ.69.91 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

9.శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం:

పశుగణాభివృద్ధి, పాల సాంకేతిక రంగ అభివృద్ధి మరియు మత్స్య సంపద పెరుగుదలకు, రైతుల అభ్యున్నతి కోసం శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం స్థాపించాం. ఈ విశ్వవిద్యాలయ పరిధిలో మొత్తం 29 సంస్థలు బోధన, శిక్షణ, పరిశోధన మరియు విస్తరణ రంగాల్లో గణనీయమైన సేవలను అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ఇతర సంస్థల ద్వారా మన్ననలను పొందుతూ పురోగమిస్తోంది. ఈ విశ్వవిద్యాలయంలో నాణ్యమైన విద్యను అందిస్తూ పరిశోధన రంగంలో గణనీయమైన ప్రగతిని సాధించింది.

జాతీయ వ్యవసాయం గ్రామీణాభివృద్ధి బ్యాంకు యొక్క గ్రామీణ మౌళిక అభివృద్ధి పథకం ద్వారా మంజూరైన రూ.81.72 కోట్లతో గరివిడి, విజయనగరం జిల్లాలో పశువైద్య కళాశాలకు మౌలిక సదుపాయాల కోసం భవనాల నిర్మాణం పూర్తి చేసి 2020-2021 నుంచి తరగతులు ప్రారంభించాం.

2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంకి రూ.147.31 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

10. పశు సంవర్ధక శాఖ:

ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో సైతం స్థిరమైన ఆదాయ వనరుగా ఉంటూ గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే దిశగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు పశుసంవర్ధక రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారు. అందుకే పెద్ద ఎత్తున పశుపోషణ మరియు అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఒంగోలు, పుంగనూరు గోజాతులను సంరక్షించుకోవడమే కాకుండా బలమైన పశుసంపదను సాధించడం కోసం స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నాం.

కోడిగుడ్లు, మాంసం, పాలు ఉత్పత్తిలో మన రాష్ట్రాన్ని మొదటి మూడు స్థానాల్లో ఉంచడమే లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. నవరత్నాల్లో భాగంగా మన రాష్ట్రంలోని పశువుల ఉత్పత్తి సామర్థ్యం

పెంచటం, అధిక ఆదాయాన్ని సాధించడమే లక్ష్యంగా వై.ఎస్.ఆర్.పశు నష్ట పరిహార పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం.

రాజన్న పశువైద్యం, నియోజక వర్గస్థాయి పశువ్యాధి నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు, పశు విజ్ఞాన బడి వంటి పలు కార్యక్రమాల్ని పశుసంవర్ధక శాఖ ద్వారా అమలు చేస్తున్నాం. పశు నష్టపరిహార పథకం ద్వారా ఇప్పటివరకు రూ.59 కోట్లని 58294 మంది పశుపోషకులకు అందజేశాం. ఇదే విధంగా ఈ ఏడాది రూ.50 కోట్లను ఇందుకోసం కేటాయించాం. పశువుల ఆరోగ్యం చాలా కీలకం. అది వ్యవసాయ రంగానికీ, రైతులకీ చాలా ప్రోత్సాహమిచ్చే అంశంగా భావించి పశువ్యాధి నిర్ధారణ కోసం చికిత్స సౌకర్య కల్పన కోసం ప్రతి నియోజకవర్గంలోను కూడా 154 పశువ్యాధి నిర్ధారణ శాలలను డా.వై.ఎస్.ఆర్. అగ్రిల్యాబ్స్‌కు అనుసంధానంగా ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకున్నాం.

దేశంలో పశు గ్రాసానికి కూడా భద్రత కల్పించే విధానాన్ని ఈ ప్రభుత్వం ఆలోచించిన అంశాన్ని ప్రత్యేకంగా గుర్తుచేస్తున్నాను. రాష్ట్రంలో ఉన్న పశువులకు చాలినంత పశుమేతను అందుబాటులోకి తేవడానికి రూ.250 కోట్లతో పశుగ్రాస పథక విధానాన్ని భారతదేశంలోనే ప్రప్రథమంగా మన ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.101.47 కోట్లను కేటాయించాం. 2021-22 సంవత్సరానికిగాను ఉపాధిహామీ పథక అనుసంధానంతో 20,000 ఎకరాల్లో బహువార్షిక పశుగ్రాస క్షేత్రాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాం. అదే విధంగా రైతు భరోసా కేంద్రాల్లో పశుగణ సహాయకులను నియమించాం.

అధిక ఉత్పత్తి సామర్థ్యం గల గేదె జాతులను పరిరక్షించడానికి పులివెందులలో ముర్రాజాతి గేదెల పునరుత్పత్తి కేంద్రాన్ని రూ.40.86 కోట్ల బడ్జెట్‌తో 5 సంవత్సరాల కాల పరిమితిలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయబోతున్నాం. ఈ క్రమంలో 2021-22 సంవత్సరానికి గాను రూ.22.18 కోట్లు బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నాం. పెయ్య దూడల సంరక్షణ కోసం ఒక ప్రత్యేక పథకాన్ని చేపట్టబోతున్నాం. ఇదే కాకుండా కడక్‌నాథ్ కోడి మాంసానికున్న డిమాండు దృష్టిలో పెట్టుకుని అధిక పోషక విలువలు కలిగిన కోళ్ళ జాతిని పెంపొందించడం కోసం కడప జిల్లాలో రూ.2 కోట్ల బడ్జెట్‌తో కడక్‌నాథ్ కోడి పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం. దేశంలోనే ప్రప్రథమంగా టెలీ మెడిసిన్ ద్వారా పశువైద్య సేవలందించేందుకు విజయవాడలో 40 మంది పశువైద్యులతో ఒక కాల్ సెంటర్‌ని ఏర్పాటు చేశాం. 2021-22 సం.లో పాల ఉత్పత్తి 177.62 లక్షల మెట్రిక్ టన్నులు, మాంసపు ఉత్పత్తి 952.60 లక్షల మెట్రిక్ టన్నులు, గుడ్ల ఉత్పత్తి రూ.2412.30 కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నాం.

పాడి పరిశ్రమకు జవజీవాలు:

రాష్ట్రంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయటానికి గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారు ఒక కీలకమైన నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ఆర్థిక అభ్యున్నతి కోసం తీసుకున్న గొప్ప చర్యల్లో మహిళా

పాడి సహకార సంఘాల బలోపేతం అనేది ఒక కీలకమైన ఘట్టంగా నేను భావిస్తున్నాను. **పాల సేకరణ, విక్రయాల కోసం ప్రపంచంలోనే అది పెద్ద సహకార సంఘమైన అమూల్ సంస్థతో మన రాష్ట్రం ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న విషయం మీ అందరికి తెలుసు. ఆంధ్రప్రదేశ్‌లో పాడి పరిశ్రమాభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయానికి తెరలేపిందనడంలో సందేహమే లేదు.** ఈ ఏడాది పాడి పరిశ్రమ మౌళిక సదుపాయాల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

(ఈ ఏడాది ప్రతి గ్రామంలో మహిళా సంఘాలను ఏర్పాటుచేసి 9899 BMCUs (Bulk Milk Cooler Units), 8051 AMCUs (automatic milk collection units) మొత్తం 17950 Milk Chilling Centre Unitsను ఏర్పాటుచేయడానికి ప్రణాళికలను సిద్ధం చేసుకున్నాం. దీనికోసం 17950 భవనాల నిర్మాణం జరుగుతోంది. ఇది ఒక యజ్ఞం, ప్రతి గ్రామంలోని రైతు కుటుంబాన్ని ఇన్నేళ్లు జరిగిన దోపిడీ నుంచి బయటికి తీసుకొనివచ్చే కార్యక్రమంగా మేము భావిస్తున్నాం)

(సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్రంలో 4 జిల్లాల్లో (చిత్తూరు, వై.ఎస్.ఆర్.కడప, ప్రకాశం మరియు గుంటూరు) 704 గ్రామాల్లోని 14,768 మంది రైతుల నుంచి ప్రతిరోజూ 32,000 లీటర్ల పాలు సేకరిస్తున్నాం. దీంతో ప్రతి రైతుకు ప్రతి లీటరుపై అదనంగా రూ.5 నుంచి రూ.17 వరకు లబ్ధి చేకూరుతుంది. పథకం ప్రారంభం నాటి నుంచి 2021 మే 11 వరకు ఈ కార్యకలాపాల వల్ల పాడి రైతులకు రూ.408 లక్షలు అదనపు ఆదాయం పొందంతోపాటు, మధ్యవర్తులు లేకుండా ప్రతి రైతు ప్రతీ 10 రోజులకు తమ బ్యాంక్ ఖాతాల్లోకి నేరుగా డబ్బు జమవుతుంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

2021-22 ఆర్థిక సంవత్సరానికి గాను పశుసంవర్థక శాఖకు రూ.1026.37 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

11. మత్స్య శాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు:

చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో మరియు దేశ మత్స్య ఉత్పత్తిలో 29.5% వాటాని కలిగి ఉంది. రాష్ట్రం నుంచి సముద్ర మత్స్య ఎగుమతుల విలువ రూ.18,846 కోట్లు (40.39% వాటా). ఈ రంగంలో 26.5 లక్షల మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు.

ఎ) వై.ఎస్.ఆర్.మత్స్యకార భరోసా:

చేపల వేట నిషేధ కాలంలో సముద్ర మత్స్యకారుల కుటుంబాలకు ఇచ్చే భృతిని రూ.4,000 నుంచి రూ.10,000లకు పెంచాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ భృతిని ప్రభుత్వం సాంప్రదాయ పడవల్లో చేపల వేటకు వెళ్ళే మత్స్యకారులకు కూడా లీన్ పీరియండ్ కింద సహాయాన్ని అందిస్తోంది. ఈ పథకం క్రింద 2019 నుంచి ఇప్పటివరకు 1,19,875 మత్స్యకార కుటుంబాలకు 331.60 కోట్ల రూపాయలు నేరుగా వారి ఖాతాలో జమ చేశాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

లీటర్ డీజిల్‌పై రూ.6.03 పైసలు ఉన్న సబ్సిడీని ఈ ప్రభుత్వం రూ.9.00కి పెంచటంతోపాటు ఈ రాయితీని డీజిల్ కొనుగోలు చేసిన తక్షణమే స్మార్ట్ కార్డుల ద్వారా రిజిస్టర్ అయిన అన్ని బోట్లకు చెల్లిస్తున్నాం. నిరుడు ఈ పథకం క్రింద రూ.37.50 కోట్లు ఖర్చు చేశాం.

సముద్రంలో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారులు మరణిస్తే ఇప్పటివరకు వారి కుటుంబానికి ఇస్తున్న రూ.5 లక్షల పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాం.

అక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ధర రూ.1.50కే సరఫరా చేయుట ద్వారా, సంవత్సరానికి రూ.748.56 కోట్ల రాయితీతో 53,550 ఆక్వా రైతులకు ప్రయోజనం చేకూరుస్తున్నాం. కొవిడ్-19 లాక్ డౌన్ కాలంలో మత్స్య ఉత్పత్తుల ధరల పతనం వలన అక్వా రైతులు తమ ఉత్పత్తులను తగిన ధరలకు అమ్ముకొనలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ప్రభుత్వం మత్స్య ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలను నిర్ణయించి మత్స్య ఉత్పత్తుల ప్రాసెసింగ్ మరియు ఎగుమతిదారులతో కొనుగోలు చేయించి రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి భరోసా కల్పించింది. రాష్ట్రంలో 9 తీరప్రాంత జిల్లాల్లో 35 సమీకృత ఆక్వాలాబ్స్ స్థాపించడానికి రూ.50.30 కోట్లు కేటాయించాం. ఈ ప్రయోగశాలల్లో చేపలు / రొయ్యల ఫీడ్, ఇతర ఇన్పుట్ నాణ్యత పరీక్షలు, తదితర సేవలకై ఏర్పాటు చేయబడ్డాయి.

బి) ఆక్వాకల్చర్ అభివృద్ధికి చట్టబద్ధత:

1) **ఎ.పి.స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం, 2020**: ఆక్వాకల్చర్ రంగాన్ని పర్యవేక్షించడానికి, నియంత్రించడానికి, సుస్థిర అభివృద్ధి చేయడానికి, గౌరవనీయ ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఎ.పి.స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్, 2020 ద్వారా ఎపి స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ (APSADA)ను స్థాపించాం.

2) **ఎ.పి.ఫిష్ ఫీడ్ (క్వాలిటీ కంట్రోల్) చట్టం 2020**: రైతులకు నాణ్యమైన ఆక్వాకల్చర్ ఫీడ్ ఉత్పత్తి మరియు సరఫరాను నిర్ధారిస్తుంది. రైతులు తమ పంట ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి ఈ చట్టం రూపొందించబడింది.

3) **ఎ.పి.ఆక్వాకల్చర్ సీడ్ (క్వాలిటీ కంట్రోల్) (సవరణ) చట్టం 2020**: రాష్ట్రంలోని రైతులకు నాణ్యమైన ఆక్వాకల్చర్ విత్తనాల ఉత్పత్తి, సరఫరాను నిర్ధారించడానికి ఈ చట్టాన్ని తీసుకొచ్చాం. మత్స్య ఉత్పత్తి, ఉత్పాదకతను పెంచడానికి పంట నష్టములను తగ్గించడానికి ఈ చట్టం ద్వారా చర్యలు తీసుకుంటాం.

4) **ఎ.పి.ఫిషరీస్ యూనివర్శిటీ: ఎన్నికల ముందు శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు ఇచ్చిన హామీ మేరకు పశ్చిమ గోదావరి జిల్లాలో ఫిషరీస్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది.** దీనికోసం ఎ.పి.ఫిషరీస్ యూనివర్శిటీ చట్టం 2020ను తీసుకొచ్చాం. ఇది అవసరమైన సంఖ్యలో నైపుణ్యం మరియు అర్హతగల మానవ వనరులు ఉత్పత్తి చేస్తుంది మరియు ఆక్వాకల్చర్ రంగానికి ఆర్ అండ్ డి సహాయాన్ని అందిస్తుంది.

రాష్ట్రానికి గల 974 కిలోమీటర్ల తీరప్రాంత సమర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, ఫిషింగ్ హార్బర్స్ నిర్మాణం చేపట్టాం. మొదటి దశ క్రింద నిజాంపట్నం (గుంటూరు జిల్లా), మచిలీపట్నం (కృష్ణా జిల్లా)లలో రెండు ఫిషింగ్ హార్బర్ల ఆధునీకరణ, ఉప్పాడ (తూర్పు గోదావరి జిల్లా) మరియు జువ్వలదిన్నె (నెల్లూరు జిల్లా)లలో రెండు నూతన ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి పనులు మొదలయ్యాయి. రెండవ దశలో భాగంగా మరో నాలుగు ఫిషింగ్ హార్బర్లు బుడగట్లపాలెం (శ్రీకాకుళం జిల్లా), పూడిమడక (విశాఖపట్నం జిల్లా) బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి జిల్లా) మరియు కొత్తపట్నం (ప్రకాశం జిల్లా)లలో హార్బర్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాం.

ఈ హార్బర్ల వల్ల నాణ్యమైన, పరిశుభ్రమైన అంతర్జాతీయ ప్రమాణాలతో అనుకూలమైన మౌళిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. లోతైన సముద్ర జలాల్లో మత్స్యా వేటకు ఉపయోగపడుతుంది. ఇతర తీర ప్రాంత రాష్ట్రాలకు మత్స్యకారుల వలసను నివారించవచ్చు. ఉపాధి అవకాశాలను మెరుగుపరచవచ్చు మరియు మత్స్య సంపద గణనీయంగా పెరుగుతుంది. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం క్రింద కేంద్ర ప్రభుత్వం 26 పథకాలను రూ.275.60 కోట్లతో మంజూరు చేసింది.

2021-22 సంవత్సరంలో మత్స్యశాఖ అభివృద్ధి కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.329.48 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

12. పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్:

రాష్ట్ర ప్రభుత్వం "నవరత్నాలు" పథకం ద్వారా వ్యవసాయ వినియోగదారులకు పగటి పూట నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తోంది. రాష్ట్రంలో 18.5 లక్షల వ్యవసాయ పంపుసెట్‌లు ఉన్నాయి. 2020-21 సంవత్సరాంలో 75687 వ్యవసాయ సర్వీసు కనెక్షన్లు విడుదల చేశాం. 6,663 ఫీడర్ల ద్వారా వ్యవసాయ రంగానికి సేవలను అందజేస్తున్నాం. ఇందులో 99.49 శాతం (6629) ఫీడర్లు ప్రస్తుతం ఉన్న మౌళిక సదుపాయాలతో 9 గంటల పగటి పూట విద్యుత్ సరఫరా చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. అదనపు మౌళిక సదుపాయాలతో పగటి పూటి విద్యుత్ సరఫరాకు మిగిలిన 0.51 శాతం (34) ఫీడర్లు కూడా త్వరలో ప్రారంభించనున్నాం. 9 గంటల ఉచిత విద్యుత్తు అందించడానికి ఫీడర్ల అభివృద్ధికి రూ.1700 కోట్లు ఖర్చు చేస్తున్నాం.

దీర్ఘకాలం వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను అందించేందుకు 10,000 మెగా వాట్ల సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 6100 మెగా వాట్ల సోలార్ పవర్ సామర్థ్యం ఏర్పాటుకు పరిపాలన ఆమోదం జారీ చేశాం. మా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో నిరంతరం (24x7) 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు వ్యవసాయ ఫీడర్లను వేరుచేయు కార్యక్రమం ప్రారంభించింది. దీని వలన గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించే పరిశ్రమలకు ప్రయోజనం కలుగుతుంది. మా ప్రభుత్వం డిస్కమ్ వద్ద పెండింగ్‌లో ఉన్న అన్ని వ్యవసాయ పంప్ సెట్లకు కనెక్షన్లు పూర్తి చేయటానికి కట్టుబడి ఉంది.

(ఉచిత విద్యుత్ అంటే ఆనాటి ముఖ్యమంత్రి దివంగతనేత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు గుర్తుకొస్తారు. ఉచిత విద్యుత్ పథకానికి ఆయన శ్రీకారం చుట్టారు. తరవాత ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ పగటిపూట తొమ్మిది గంటల ఉచిత విద్యుత్‌ను ఇవ్వడానికి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఇపుడు సంకల్పించారు. ఉచిత విద్యుత్‌కు ఎంత ఖర్చు అయినా పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం)

వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం 2021-22 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో రూ.5000 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

13. వ్యవసాయానికి ఉపాధి హామీ అనుసంధానం (MGNREGS):

అధ్యక్షా..

వ్యవసాయ రంగానికి మేలు చేయటానికి ఉపాధి హామీ పథకాన్ని పెద్ద ఎత్తున అనుసంధానం చేస్తున్నాం. బంజరు భూములను వ్యవసాయ యోగ్యంగా మార్చడం, పండ్ల తోటలు, మొక్కల పెంపకం,

పొలంగట్లపై మొక్కలు నాటడం, గడ్డి పెంపకం వంటి పనులు ఈ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్నాం. నీట సంరక్షణ, భూసార పరిరక్షణ పనులు చేయడం వల్ల భూగర్భ జలాల పెంపుదల, నీటి నిల్వ సామర్ధ్యం పెంపు, చిన్న నీటి చెరువుల పునరుద్దరణ సాధ్యమవుతోంది. సప్లై ఛానళ్ళ, ఫీల్డ్ ఛానళ్ళు, ఫీడర్ ఛానళ్ళు అభివృద్ధి చేయడం వల్ల తిరిగి చెరువులు వాస్తవ సామర్ధ్య నిల్వలకు చేరుకుంటున్నాయి.

ఈ పథకం ద్వారా రైతులకు మద్ధతునిచ్చి వ్యవసాయం మరింత సులభతరం చేయడానికి అనుబంధ విభాగాలను సమన్వయ పర్చి నిధులను ఆదాయం వచ్చే కార్యక్రమాల్లో పెట్టుబడులు పెట్టే తద్వారా వ్యవసాయ రంగం నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది.

సేద్యపు నీటికుంటలు తవ్వి వర్షాకాలంలో వృధాగా పోయే నీటిని నిల్వ చేసుకోవడం, తద్వారా భూగర్భ జలాలను పెంచుకునేలా చేయడం, సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి నీటి నిల్వ పనులను ప్రోత్సహించడం వంటి పనులు చేపడుతున్నారు.

2020-21 సం.లో ఇప్పటి వరకు రాష్ట్రంలో 36,740 పంటకుంటల తవ్వకం పూర్తి కాగా, ఇంకా 29,000 పనులు ప్రగతిలో ఉన్నాయి. ఈ పనులతోపాటుగా ఆర్.బి.కె మరియు బి.ఎమ్.సి.సి. భవన నిర్మాణాలు చేపడుతున్నాం.

2021-22 సంవత్సరాంలో ఉపాధి హామీ పథకం కోసం మొత్తం బడ్జెట్ రూ.8116.16 కోట్లు ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

14. వై.ఎస్.ఆర్. జలకళ:

అధ్యక్షా..

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చని ప్రభుత్వాల్నీ చూసిన మనం ఇప్పుడు చెప్పినవే కాకుండా చెప్పని కార్యక్రమాల్ని కూడా పెద్దఎత్తున అమలు చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారిని చూస్తున్నాం.

(మా ముఖ్యమంత్రి గారికి, మాజీ ముఖ్యమంత్రి గారికి పోలికను ఒక్క మాటలో చెప్పాలంటే భరోసాకు భజనకు ఉన్న తేడా ఉంది. జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడితే ఒక భరోసా ఉంటుంది, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడకపోయినా ఆయనకు కావలసిన భజన ఉంటుంది)

ఎన్నికల ముందు ఉచిత బోర్లను ఏర్పాటు చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ హామీని నెరవేర్చి 2020 సెప్టెంబర్ 28న వై.ఎస్.ఆర్. జలకళ పేరిట ఉచిత బోర్లను త్రవ్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలో రాబోయే నాలుగు ఏళ్ళలో రూ.2340 కోట్ల వ్యయంతో 2 లక్షల బోర్లను ఉచితంగా వేయాలని ప్రణాళిక చేసి అమలు చేస్తున్నాం. గతంలో చెప్పకపోయినా చిన్న, సన్నకారు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దాదాపుగా రూ.1700 కోట్ల వ్యయం కాగలిగిన ప్రణాళికలో మోటర్లను కూడా ఉచితంగా అందించే ప్రణాళికను సి.ఎం.గారు ప్రకటించారు.

(ఇది చిన్న విషయం కాదు, కేవలం బోర్లు వేసి వదలివేయడమే కాదు, వారికి మోటార్లను కూడా ఉచితంగా ఇవ్వాలనేది ఆయన ఎన్నికల హామీ కాదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను)

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈవిధంగా చేయడం వలన 5 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి. దాదాపు 3 లక్షల మందికి లబ్ధి చేకూరుతుంది.

వై.ఎస్.ఆర్ జలకళ భవిష్యత్తులో మెట్ట ప్రాంతాలోనూ, కరవు ప్రాంతాల్లోను ఒక గొప్ప చైతన్యం, మార్పు తీసుకురాగలిగిన కార్యక్రమం కాబోతుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. 2020-21 సం.లో జలకళ కార్యక్రమం కోసం 25,500 బోర్లను ఉచితంగా వేయడానికి నియోజక వర్గ స్థాయిలో పనులను ప్రారంభించాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

వై.ఎస్.ఆర్. జలకళ అమలుకి ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.200 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారి పాలనలో వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యత చూసినప్పుడు నాకిక్కడ ఒక విషయం ప్రస్తావించాలనిపిస్తుంది. డా.ఎమ్.ఎస్.స్వామినాథన్ చెప్పిన మాట ఒకటి ఇక్కడ తెలియజేస్తున్నాను.

IF AGRICULTURE GOES WRONG

NOTHING ELSE WILL HAVE A CHANCE TO GO RIGHT

ఇలాంటివి విన్నప్పుడు ఎంతో మంది నిపుణుల ఆలోచనలు, ఆశలను క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకొస్తూ, వ్యవసాయాన్ని సరైన దిశలో నడిపిస్తున్న నాయకుడిగా శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారు కనిపిస్తారు. ఆయన ఆలోచనలతో, పథకాలతో రైతును విజేతగా నిలిపేందుకు ఈ ప్రభుత్వం కృషిచేస్తోంది.

(రైతుకు ఎంత చేసినా తక్కువేనని ముఖ్యమంత్రి గారు కష్టపడి పనిచేస్తుంటే అడుగడుగున అడ్డుతగిలే శక్తులు ఉన్నాయి. ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కరోనాతో పోరాటం చేస్తున్నాయి, మన రాష్ట్రం మాత్రం

ఎల్లో వైరస్‌తో, ఎల్లో ఫంగస్‌తోపాటు కరోనాతో పోరాటం చేసే పరిస్థితులు ఉన్నాయి. ఎన్ని రకాలుగా అడ్డుకున్నా ముఖ్యమంత్రి గారి దీక్షా దక్షతలను, సంక్షేమం నిరంతరంగా శక్తివంచన లేకుండా చేసే పనిని అడ్డుకోలేరని తెలియజేస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారి పనితీరును ప్రజలు చాలా సునిశితంగా గమనిస్తున్నారు. మొన్న తిరుపతి ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు గారు తీర్థయాత్రలో తప్పిపోయిన పిల్లవాని లాగ చాలా గందరగోళంగా తిరిగారు. ఆయన పిల్లవాడు కూడా వచ్చీరాని మాటలతో తిరిగాడు. కానీ ప్రజలు మాత్రం జగన్మోహన్ రెడ్డి గారికే మరొకసారి పట్టం కట్టారు. అద్వితీయమైన విజయాలను ఇచ్చారు. ఈ విషయాన్ని ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే ఎవరు అడ్డుకున్నా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమ చిత్తశుద్ధిని, ముఖ్యమంత్రి గారి సంకల్పశుద్ధిని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకోలేరని తెలియజేస్తున్నాను)

నాకు వరుసగా మూడవసారి వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశాన్నిచ్చిన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ మరియు అనుబంధ శాఖల బడ్జెట్ 2021-22 సంవత్సరానికి గాను మొత్తం రూ.31256.36 కోట్లను ప్రతిపాదిస్తున్నాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ బడ్జెట్‌ను సభ ఆమోదం కోసం సమర్పించడమైంది.

(సభ్యులు బల్లలు చరిచారు)

మ.1.50

DISCUSSION ON MOTION OF THANKS ON ADDRESS BY THE GOVERNOR

MR.DEPUTY SPEAKER: Now, Sri G. Srikanth Reddy will move the motion of thanks on Governor's Address.

SRI GADIKOTA SRIKANTH REDDY: Sir, I beg to propose:

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the Sixth Session of the 15th Legislative Assembly are deeply grateful to the Governor for the Address which he has been pleased to deliver to the Legislative Assembly on 20.05.2021."

అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెడుతూ సభ అనుమతితో రెండు మాటలు మాట్లాడతాను. ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగం విన్న తరువాత చాణక్యుడు మాటలు గుర్తుకు వచ్చాయి. అది ఒక పాలకుడు శక్తివంతుడు అయితే ద్రోహులు అంతా ఒకటవుతారు అని చెప్పారు. ఎందుకు ఈ పదం వాడాల్సి వస్తోందంటే ఈ రాష్ట్రానికి అది వర్తిస్తుంది. ప్రతిఒక్కరికి అర్థం అయ్యే విధంగా రైతులకు ప్రభుత్వం ఏమి చేస్తోంది? మహిళా సంక్షేమం పైన ఎలా

దృష్టి పెట్టింది?ప్రతీ అంశంలో బడుగు బలహీనవర్గాలకు, ఎస్సీ, ఎస్టీలకు, మైనారిటీలకు ఏరకంగా న్యాయం చేస్తున్నాం? విద్యకు, ఆరోగ్యానికి ఏరకమైన ప్రాధాన్యత ఇచ్చిందని చూసినపుడు నిజంగా ఆ పదాలు వర్తిస్తాయి. అందుకనే పాలకుడు మంచివాడై, దక్షత కలిగిన వ్యక్తి ప్రజలలో ఆదరణ పొందుతున్నాడని ద్రోహులంతా ఒకటై విషం చిమ్మే విధంగా వారు (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) ఉన్నారు. వారు ఇక్కడ లేకుండా పక్క రాష్ట్రంలో ఉంటూ అనునిత్యం ఇక్కడ అగ్గిరాజేసేవిధంగా ప్రవర్తిస్తూ వాళ్లు చేసిన విధానాలను ఒకసారి తమరి దృష్టిలో పెట్టాలని చెబుతున్నాను. ఎందుకు అక్కడికి వచ్చి కరోనా అంటించుకోవాలని చెప్పి మేం బాయ్‌కాట్ చేస్తున్నామని మాట్లాడి, పక్క రాష్ట్రంలో 24 గంటలు జూమ్‌లో ఉంటూ మాక్ అసెంబ్లీని కూడా జూమ్‌లో చేస్తున్న విధానం. ఒక ప్రజాప్రతినిధిగా గర్వపడుతున్నాను. గవర్నర్‌గారు చెప్పిన అంశాలతోబాటు, గౌరవ ముఖ్యమంత్రి నాయకత్వంలో ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు చూసినపుడు ఇంతకన్నా ఏమి కావాలి అనిపిస్తుంది. పబ్లిసిటీ లేకుండా ఇంత మంచి పరిపాలన అందిస్తున్నారు. గతంలో ఏమి జరిగేదంటే? ఏమీ చెయ్యకపోయినా చేసినట్టు బిల్డప్, ఇక్కడ ఏదో నిర్మించబోతున్నామని ఊరేగింపుగా భజనలు చేస్తూ ఊర్ల నుంచి పుట్టమన్ను తెండి, ఆ మట్టి అంతా ఇక్కడ వేస్తాం. ఆ మట్టి వేసిన తరువాత అక్కడ అఖండ దీపం ఉంటుంది అని చెప్పి హెలికాప్టర్ ఎక్కి ఆ మట్టిని చల్లడం. (కొన్ని ఫొటోలను సభకు చూపిస్తూ) ఇవి చేసిన పరిస్థితులు. ఈ ఫొటోలను చూస్తే చాలా నవ్వు వచ్చింది కాబట్టి తమకు చూపిస్తున్నాను. ఇలాంటి ప్రాధాన్యతలు ఇచ్చి ఇక్కడ ఎండ ఎక్కువగా ఉంది సూర్యునితో మాట్లాడి ఎయిర్‌కండిషన్ ఆకాశంలో ఏర్పాటు చేసి పది డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గిస్తానని మాట్లాడారు. ఇవన్నీ విని విని ఎప్పుడయ్యా ప్రజలకు మంచి జరిగేది అనే ఆశతో ఉన్నప్పుడు మా నాయకుడు 3,600 కి.మీల పాదయాత్ర చేసి ప్రజలకు ఏది అవసరమో గమనించుకుని అవన్నీ తూ.చ తప్పకుండా రెండు పేజీల మేనిఫెస్టోలో ఇచ్చి అందులో 95శాతం హామీలు అమలు చేసిన ఈ వ్యక్తిని చూసినపుడు నాయకుడు అంటే ఇలా ఉండాలి అనే భరోసా కల్పించారు..

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఈ రెండు మాటలు ఎందుకంటే ఈ బడుగు బలహీన వర్గాల ప్రజలు గురించి బడ్జెట్ ప్రవేశపెట్టిన మిగిలిన అంశాలపై దాదాపుగా రెండు, మూడు గంటలు ఈజీగా మాట్లాడవచ్చు. కాని ప్యాండమిక్ టైమ్‌లో ఎక్కువ మాట్లాడవద్దని తమరు చెప్పడంతో ఈ రెండు మాటలు చెబుతున్నాను. ఎందుకంటే ఈరాష్ట్రంలో కొంతమంది ద్రోహులు ఒకటయ్యారు అంటే శక్తివంతమైన నాయకుడిని ఎదుర్కొనలేక వాళ్లు చేస్తున్న విధానాలు. గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఇంతమంచి ప్రభుత్వం, ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వాన్ని చూసి నిజంగా గర్వపడుతున్నాను. ఇదేవిధంగా కొనసాగుతుంది. కొవిడ్ ప్యాండమిక్ సిట్యుయేషన్‌లో కూడా ఎంతో చక్కగా ప్రతీ ఒక్క అంశం పబ్లిసిటీ లేకుండా అనునిత్యం ఆక్సిజన్ విషయంలో, పేదప్రజలకు ఏరకంగా చెయ్యాలి ప్రతీ ఊర్లో ఉన్న

పేషెంట్‌ను ఏరకంగా ఆదుకోవాలి అని ఆయన తపన పడుతున్నారు. ఆయనను చూసి మేము ప్రజలతో ఎలా ఉండాలి అని నేర్చుకున్నాం. ధన్యవాదాలు అధ్యక్ష.

MR.DEPUTY SPEAKER: Sri Jogi Ramesh will second the motion.

SRI JOGI RAMESH (Pedana) : Sir, I Second the motion. అధ్యక్షా, గౌరవ ప్రభుత్వ చీఫ్‌విప్ శ్రీకాంత్‌రెడ్డిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

మ.2.00

అధ్యక్షా, సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం మే మాసం 23వ తారీఖు నాడు రాష్ట్రంలో సాధారణ ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఈరోజు ఈ సభలో 151 మంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున శాసనసభ్యులు ఉన్నారు. మా కెప్టెన్ 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేశారు. ఆయన రక్తాన్ని చెమట రూపంలో చిందించాడు కాబట్టే ఈరోజున మేమందరం కూడా ఈ సభలో ఆసీనులైనామనే విషయాన్ని ధైర్యంగా, గర్వంగా చెబుతున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

అధ్యక్షా, రెండు సంవత్సరాల కాలంలో సుమారుగా రూ. 1 లక్ష కోట్ల నిధులను వెచ్చించి రాష్ట్ర వ్యాప్తంగా 10,13,04,803 మంది అర్హులైన నిరుపేదలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందించడం జరిగింది. అంటే లబ్ధిదారులు అంత మంది ఉన్నారనే విషయాన్ని గర్వంగా చెబుతున్నాను. సుమారుగా ఒక లక్ష కోట్ల రూపాయల నిధులతో పది కోట్ల మంది లబ్ధిదారులకు అభివృద్ధి సంక్షేమ ఫలాలను నేరుగా గత రెండు సంవత్సరాల కాలంలో అందించడం జరిగింది. నేరుగా Chief Minister to Common manకు ఎవరితో సంబంధం లేకుండా, మధ్యవర్తికి ఆస్కారం లేకుండా, దళారులు లేకుండా, మధ్యలో జన్మభూమి లేదు, కర్మ భూమి లేదు. గౌరవ ముఖ్యమంత్రి గారు బటన్ నొక్కగానే నేరుగా లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్లకు ప్రభుత్వ ఫలం క్రింద సొమ్ము వెళ్లే విధంగా విధానాన్ని రూపొందించడం జరిగింది. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఆ విధానం అవలంబించలేదు. ఆ విధానం అవలంబించినది కేవలం ఒకే ఒక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు.

(సభలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు అధికారం చేపట్టిన అనతి కాలంలోనే తీసుకువచ్చారు. మహాత్మాగాంధీ గారు కలలు కన్నారు. అటువంటి గ్రామ స్వరాజ్యాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెరవేర్చి చూపించింది గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. మహాత్మా జ్యోతిరావ్ ఫూలే, బాబాసాహెబ్ డా. బి.ఆర్.అంబేడ్కర్ వంటి

మహానుభావుల ఆశయాలు, ఆలోచనలకు అనుగుణంగా గ్రామ స్వరాజ్యాన్ని అమలుచేసి చూపించిన ఘనత ఈ రాష్ట్రంలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికే దక్కింది.

అధ్యక్షా, ఈరోజు గర్వంగా, సగౌరవంగా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీ వర్గాలు ఇది మా ప్రభుత్వం, జగనన్న మావాడు అని ధైర్యంగా తలెత్తుకుని తిరుగుతున్నారు. అందుకు గల ప్రధాన కారణం జగన్మోహన్ రెడ్డి గారు అనే కెప్టెన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారనే ధీమానే అని చెప్పుకోక తప్పదు. ఆ మాటను నేనూ గర్వంగా చెబుతున్నాను.

అధ్యక్షా, చాలా పెద్ద సంఖ్యలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాలను ప్రవేశపెట్టి, అమలుచేస్తోన్న, తద్వారా నిరుపేదలకు మంచి చేస్తోన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రి గారి మీద కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు.

అధ్యక్షా, ఈరోజున ప్రధాన ప్రతిపక్షం ఈ సభలో లేదు. అంటే ప్రధాన ప్రతిపక్ష నాయకుడికే నిజంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడ్రస్ లేదు. ఆయనకు డోర్ నంబర్ లేదు, ఆధార్ కార్డు లేదు, ఇల్లు లేదు. చివరకు ఆయన ఒక ప్రభుత్వ అక్రమిత కొంపలో తలదాచుకుంటోన్న పరిస్థితి దాపురించింది. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వారి ఆలోచనా విధానం, సరళిలో ఏమీ మార్పు లేదు. ఆయన అక్కడ హైదరాబాద్‌లో కూర్చొని ఓటుకు నోటు కేసు పెడితే Hyderabad to Vijayawada, కరోనా వస్తే Vijayawada to Hyderabad వెళ్తోన్న పరిస్థితి కనబడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్ష నాయకుడు పబ్బం గడుపుతున్నాడు. ఇప్పుడే మా చీఫ్ విప్ గారు ప్రతిపక్ష నాయకుడు మాక్ అసెంబ్లీ నిర్వహిస్తున్నారనే విషయాన్ని వారు చెప్పడం జరిగింది.

అధ్యక్షా, గత సంవత్సర కాలం నుండి వారు అనుసరిస్తోన్న విధానాన్ని తామంతా గమనిస్తున్నాం, చూస్తున్నాం. అటువంటి విషయాలను మనం సభలో చర్చించుకోవాల్సిన అవసరం ఉంది. మా పార్టీ తరఫున ఎన్నికల్లో నిలబడి, మా పార్టీ భిక్షతో, మా పార్టీ జెండాతో, మా పార్టీ ఎన్నికల గుర్తుతో, మా పార్టీ నాయకుడు వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి ఫోటోతో గెలిచిన ఒక ***, ఒక .... అధ్యక్షా, అంటే మాటలు అలా వస్తున్నాయి, అయినప్పటికీ కొంచెం కంట్రోల్ చేసుకోవాల్సిన పరిస్థితి కనబడుతోంది, ఎందుకంటే ఇది అసెంబ్లీ కదా!

అధ్యక్షా, ఒక సంవత్సరం కాలంగా దిల్లీలో కూర్చొని పత్రికా సమావేశాలు పెడుతూ, డిబేట్స్ పెడుతూ ప్రతిరోజు కొన్ని ఛానల్స్‌లో ప్రసారం చేస్తున్న ఉదంతాలను మనం చూస్తున్నాం. అందులోనూ ఎల్లో మీడియా ప్రతి రోజూ ప్రసారం చేస్తోంది. అంటే కొన్ని ఛానల్స్ ఆ ప్రబుద్ధుడిని ప్రతి రోజూ చూపిస్తున్నాయి. అంటే జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మీద కుట్ర పన్ని మత విధ్వంసాలు

*** Expunged as ordered by the Chair

సృష్టించాలి, కులాల్ని రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో ఆ ప్రబుద్ధుడు చేసే ప్రణాళికలు వేస్తున్నారు. ఆల్ ఇండియా వెన్నుపోటుదారుల సంఘానికి అధ్యక్షుడుగా ఉన్న ప్రతిపక్ష నాయకుడు సభకు హాజరు కాలేదు. వారు హైదరాబాద్‌లో కూర్చున్నాడు. ఆ సంఘానికి నారా చంద్రబాబు నాయుడు గారు అధ్యక్షుడైతే అదే సంఘానికి మా పార్టీ తరఫున ఎంపీగా గెలిచిన ఒక *** ఉపాధ్యక్షుడిగా ఉన్నాడు. నా మాటల్లో ఏమైనా తప్పుంటే క్షమించండి. ఎందుకంటే ఇది అసెంబ్లీ, తప్పదు కాబట్టి క్షమించమని కోరుతున్నాను. నేను ఎందుకు చెబుతున్నానంటే కొన్ని కోట్ల మంది ప్రజల హృదయాలు ఒక సంవత్సర కాలంగా గాయపడ్డాయి, పడుతున్నాయి. మా పార్టీ తరఫున ఎన్నికల్లో నిలబడి, మా పార్టీ గుర్తు పైన మా జెండాను పెట్టుకొని, మా నాయకుడి బొమ్మ పెట్టుకుని ఎన్నికల్లో గెలిచిన ఆ ***ప్రభుత్వం పైన, మా నాయకుడి పైన విషం చిమ్ముతూ ప్రజా ప్రయోజనాలను దెబ్బతీయడమే కాకుండా ప్రజలు ఎన్నుకున్న ప్రజల విశ్వాసాన్ని పొందిన ప్రభుత్వంపైన బురద చల్లడమే నిత్యం పనిగా పెట్టుకున్నాడు. భారతదేశ చరిత్రలో ఒక రికార్డు సృష్టించింది మా పార్టీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ స్థానాలకు గాను 151 స్థానాలను గెలిచిన మా పార్టీ ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోయడమేమిటి?

అధ్యక్షా, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీ వర్గాలు ఇది మా ప్రభుత్వం అని తలెత్తుకుని తిరిగే ప్రభుత్వం మీద ప్రతి రోజు *** అదే పనిగా పెట్టుకుని బురద జల్లుతుంటే కొన్ని కోట్ల మంది ప్రజల హృదయాలు గాయాలపాలైనాయి. అటువంటి వెదవలు ఈ ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ ప్రసార మాధ్యమాల్లో *** తిప్పుతారు, *** కొడతారు. ఈ సభా వేదిక మీద నేనొక ఛాలెంజ్ వారికి వేస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారి బొమ్మ లేకుండా, మా పార్టీ జెండా లేకుండా, మా అజెండా లేకుండా వారికి సవాలు చేస్తున్నాను. వారి ఊరు ఏదో నాకు తెలియదు గానీ వారి ఊరిలో కనీసం వార్డు మెంబర్‌గా అయినా అతను గెలవగల్గే సత్తా లేదని ఛాలెంజ్ చేస్తున్నాను. రా దమ్ముంటే...... అంటే, ఈరోజున వారికి పచ్చ పత్రికలు, ఎల్లో మీడియా ఉందనే కారణంగా ఆ ఛానల్స్‌ను అడ్డంగా పెట్టుకుని ప్రభుత్వం మీద కుట్రలు చేయాలనే ఆలోచనతో వారు ముందుకుపోతున్నారు. వాస్తవంగా మా నాయకుడు, ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు నిత్యం ప్రజల కోసం ఎంతో కష్టపడుతున్నారు. గత 14 మాసాలుగా కొనసాగుతోన్న కరోనా కష్ట కాలంలో ఎన్నో సమస్యలను, ఎన్నో సవాళ్లను ప్రభుత్వం ఎదురొడ్డి నిలబడుతోంది. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఇటువంటి కష్ట కాలంలో రూ. లక్ష కోట్ల నిధులు ఖర్చుపెట్టి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకు చేరవేస్తోన్న ముఖ్యమంత్రి గారి మీద కుట్ర పన్నితే మేము ఊరుకోవాలా? అటువంటి కుట్రలు పన్నేవాళ్లకు మేము ఒకటే చెబుతున్నాము. ఏమిటంటే భారత్ బయోటెక్ సంస్థకు సంబంధించిన కొవాగ్జిన్ టీకా టెక్నాలజీని అందరికీ పంచండి, అలా పంచినట్లైతే అన్ని ఔషధ ఉత్పత్తి సంస్థలు తయారుచేసినటువంటి కొవాగ్జిన్ టీకా మందును సత్వరమే రాష్ట్రానికి సరఫరా చేసినట్లైతే ప్రయోజనం చేకూరుతుంది, త్వరితగతిన ప్రజలందరికీ వ్యాక్సిన్ అందించినట్లైతే ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చనే

*** Expunged as ordered by the Chair

విషయాన్ని స్పష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి గౌరవ ముఖ్యమంత్రి గారు లేఖ వ్రాయడం జరిగింది. అందుకు అనుగుణంగానే కేంద్ర ప్రభుత్వం వెనువెంటనే లేఖపై స్పందించడమే కాకుండా కొవాగ్జిన్ ఫార్ములాను భారత్ బయోటెక్ సంస్థ నుంచి మిగతా ఔషధ ఉత్పత్తి సంస్థలకు అందించడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించడం జరిగింది. అలా కేంద్ర ప్రభుత్వం స్పందించింది అంటే ఆ గొప్పతనం గౌరవ ముఖ్యమంత్రి గారిది కాదా అని నేను విమర్శకులను అడుగుతున్నాను. అందుకు అనుగుణంగా సభలో ఒక తీర్మానం చేసి గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందించాలని కూడా నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో నేను ఒకటే చెబుతున్నాను. ఏమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారి మీద ఎవరైనా రాజద్రోహానికి పాల్పడితే కేవలం ఒక ఎంపీ గారే కాకుండా అతన్ని నడిపిస్తోన్న పాత్రధారులు, సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వారందరి పైన కేసులు నమోదు చేసి అరెస్ట్ చేయవల్సిందిగా కోరుతున్నాను. కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్న వారందరి పైన కేసులు నమోదు చేసి, కఠినంగా శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది జగన్మోహన్ రెడ్డి గారి కష్టార్జితంతో ఏర్పడిన ప్రజల ప్రభుత్వం, మేమంతా సైన్యంలా ఉన్నాం, జగనన్న ఊ అంటే ఎవరినైనా సరే చివరకు ఢిల్లీ కోటనైనా బద్దలు కొట్టగల ఆ సత్తా మాకు ఉంది.

అధ్యక్షా, నేను ఏమైనా ఆవేశంగా మాట్లాడి నా బాధను వ్యక్తపర్చి ఉంటే ఉండొచ్చు. కానీ ఇదేదో నా ఒక్కడి బాధ కాదు, కోట్ల మంది ప్రజల హృదయాల్లో ఒక సంవత్సర కాలంగా కల్గిన గాయం. మా పార్టీ తరఫున, మా అన్న బొమ్మ పెట్టుకుని గెలవడమేమిటి, మా పార్టీ గుర్తు పెట్టుకుని ఎన్నికల్లో నిలబడి, గెలిచిన ఒక ఎంపీ అవలంబించిన *** తీరును రాష్ట్ర ప్రజలందరు కూడా అసహ్యించుకుంటున్నారు. అటువంటి వ్యక్తిని చట్ట ప్రకారంగా శిక్షించాల్సిందే, అతడి వెనుక ఉన్న *** ఎవరైనా సరే కఠినంగా చట్ట ప్రకారం శిక్షించవల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

అధ్యక్షా, నేను ఏదైనా తప్పుగా, పొరపాటుగా మాట్లాడి ఉంటే అటువంటి నా మాటలను రికార్డుల్లో నుంచి తొలగించవలసిందిగా, ఏమైనా తప్పులుంటే క్షమించవలసిందిగా కోరుతున్నాను. అందరికీ నమస్కారాలు.

MR.SPEAKER: Now, Hon'ble Chief Minister's reply to the discussion on Governor's Address.

*** Expunged as ordered by the Chair

మ.2.10

శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ముందుగా గౌరవ సభ్యులు శ్రీ జోగి రమేష్ గారికి ధన్యవాదాలు చెప్పాలి, కంగ్రాచ్యులేట్ చేయాలి. ధన్యవాదాలు ఎందుకంటే తను వెలిబుచ్చిన బాధలో తన అప్యాయత కనిపించింది. అదే సమయంలో తన మాటల్లో తప్పులు దొర్లినట్లు భావించి, ఆ మాటలను తొలగించాల్సిందిగా తనంతటతానుగా తమరిని అభ్యర్థించిన నేపథ్యంలో, వారి పట్ల మా అందరికి ఉన్న అభిమానం కాస్త పెరిగినట్లు నేను భావిస్తున్నాను.

అధ్యక్షా, ఇక గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానానికి కంక్లూజన్‌గా, దాదాపు రెండేళ్ల కాలంలో ప్రతి కుటుంబాన్ని, ప్రతి ప్రాంతాన్ని, ప్రతి సామాజికవర్గాన్ని, ప్రతి మనిషిని దృష్టిలో ఉంచుకుని ఒక బాధ్యత కలిగిన ప్రభుత్వంగా, ప్రతి అడుగు ముందుకు వేశామని రెండేళ్ల పాలన తర్వాత గర్వంగా సగర్వంగా ఈ సభలో తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, పెద్దలు శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్‌గారికి నా తరఫున, ఈ గౌరవ శాసనసభ తరపున, రాష్ట్ర ప్రజలందరి తరపున కూడా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. మరికొన్ని విషయాలను మాట్లాడే ముందు, ఈ కొవిడ్ విలయంలో ప్రాణాలను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ సభ ద్వారా శ్రద్ధాంజలి గడిస్తూ రెండు నిమిషాలపాటు మౌనం పాటించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

(రెండు నిమిషాలపాటు సభ మౌనం పాటించింది)

మౌనం పాటించినందుకు గౌరవ సభాపతి గారికి, గౌరవ సభ్యులకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. నాకు ప్రాణం విలువ బాగా తెలుసు. ప్రాణం విలువ తెలుసు కాబట్టే ఆ దివంగత మహానేత చనిపోయినప్పుడు, వారి మరణాన్ని జీర్ణించుకోలేక చనిపోయిన వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నప్పుడు, వాళ్ల దగ్గరకు వెళ్లాలి, వాళ్లకు తోడుగా ఉండాలని, బహుశా ఏ రాజకీయ నాయకుడు చేయని విధంగా ఓదార్పు యాత్ర చేస్తూ, ప్రతి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. నాకు ప్రాణం విలువ తెలుసు కాబట్టే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ పథకంలో సమూలమైన మార్పులు తీసుకురావడం జరిగింది. నాకు ప్రాణం విలువ తెలుసు కాబట్టే ఆరోగ్యశ్రీ పథకంలో మార్పులను తీసుకొచ్చాం. ఆరోగ్యశ్రీ పథకం ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావాలి, ఆరోగ్యశ్రీ పథకం నామ్‌కేవాస్తిగా ఉండకూడదు, ఆరోగ్యశ్రీ పథకం ప్రాణం పోసే పథకంగా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో రూ.5 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్న ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేలా మేము అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటూ అడుగులు ముందుకు వేయడం జరిగింది. ఇదే ఆరోగ్యశ్రీ పథకం విషయంలో మన ప్రభుత్వం అధికారంలోకి రాకమునుపు కేవలం వెయ్యి జబ్బులకు

లేక వెయ్యి ప్రొసీజర్లకు మాత్రమే చికిత్స అందుబాటులో ఉన్న పరిస్థితుల నుంచి, ఆ చికిత్సను ఏకంగా 2,400 జబ్బులకు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసే విధంగా పెంచుతూ చర్యలు తీసుకోవడం జరిగింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దేశంలో ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఇటువంటి మంచి ఆలోచన రాని నేపథ్యంలో, ఏకంగా 1180 వాహనాలను 108, 104 కొరకు కొనుగోలు చేయడమే కాకుండా, వాటికి మెడికల్ ఎక్విప్‌మెంట్లను ఏర్పాటు చేసి, ఫోన్ కొట్టిన 20 నిమిషాల వ్యవధిలో కచ్చితంగా "కుయ్..కుయ్.. కుయ్..కుయ్.." అంటూ అంబులెన్స్ రావాలనే ఉద్దేశంతో విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుంచి జెండా ఊపి 1180 వాహనాలను రాష్ట్రంలో ఉన్న ప్రతి మండలానికి చేరవేయడం జరిగింది.

అలాగే మనం ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రతి రెండు వేల మందికి ఒకరు చొప్పున, ఒక హెల్త్ వర్కర్ అంటే ఒక ఏఎన్ఎమ్‌ను దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే నియమించడం జరిగింది. ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామంలోనూ మన కళ్ల ముందరే వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌లు నిర్మించబడుతున్నాయి. ఆ విలేజ్ క్లినిక్‌ల నిర్మాణాలు పూర్తయితే ఆ క్లినిక్‌లకు ఆశా వర్కర్లు రిపోర్టు చేస్తారు. ఆ విలేజ్ క్లినిక్స్‌లోనే దాదాపు 91 రకాల మందులు అందుబాటులో ఉంటాయి. 24x7 ఏఎన్ఎమ్ అక్కడే అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు డాక్టర్లు కచ్చితంగా అందుబాటులో ఉండే విధంగా, ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు ఉండే విధంగా, ప్రతి పీహెచ్‌సీకి ఒక 104 వాహనం అనుసంధానమయ్యే విధంగా, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో నలుగురు డాక్టర్లు ఆ మండలాన్ని పంచుకొని వైద్య సేవలను అందించే విధంగా ఒక సిస్టమ్‌ను రూపొందించి అడుగులు ముందుకు వేస్తున్నాము. వైద్య రంగంలో ఇంతగా అడుగులు ముందుకు వేస్తున్న తరుణంలో కొవిడ్ ఒక పెద్ద సవాలుగా మారి ప్రపంచాన్ని, మనల్ని ఎప్పుడు ఊహించని విధంగా ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది. మన రాష్ట్రంలో తొలి కరోనా కేసు 2020 మార్చి నెలలో నమోదయ్యింది. అప్పట్లో కొవిడ్ టెస్టులు చేయించాలన్నా, ఆ రిజల్ట్స్ రావాలన్నా పూణేకి పంపించి ఫలితాలను తెప్పించే పరిస్థితి. శాంపుల్స్ పూణేకు పోతే తప్ప కనీసం పరీక్షలు చేయించలేని పరిస్థితుల్లో అప్పుడు మన రాష్ట్రం ఉంది. అలాంటిది ఈరోజు మన ప్రభుత్వ ఆధ్వర్యంలోనే దాదాపు 150కి పైగా ల్యాబ్‌లు పని చేస్తున్నాయి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ రోజు రాష్ట్రంలో ఆల్‌మోస్ట్ లక్షకు పైగా టెస్టులు చేస్తూ కొవిడ్ సోకిన వ్యక్తుల సంఖ్యను ప్రతిరోజు ప్రకటించడం కూడా జరుగుతోంది. మొదటి కొవిడ్ వేవ్ వచ్చినప్పుడు 261 ఆసుపత్రుల్లో కొవిడ్ సోకిన వారికి వైద్య సేవలను అందిస్తే, ఈరోజు 649కి పైగా ఆసుపత్రుల్లో వైద్య సేవలను అందిస్తున్నాము. ఎందుకు ఈ విషయాలన్ని నేను చెప్పాల్సి వస్తోందంటే, రాష్ట్ర విభజన తర్వాత మనకు tier-1 city లేకుండా పోయింది. Tier-1 cities అంటే హైదరాబాదు, బెంగళూరు, చెన్నై ఇటువంటి పెద్ద నగరాలు

మన దగ్గర లేవు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులన్నీ ఆ tier-1 cities లోనే అందుబాటులో ఉంటాయి. మనకు జరిగిన పెద్ద నష్టమేమంటే, అటువంటి tier-1 cities అటువైపు వెళ్లడంతో, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులన్నీ మనకు కరవైన పరిస్థితులు ఏర్పడ్డాయి.

మ.2.20

అధ్యక్షా, అటువంటి పరిస్థితుల్లోనే, ఈ రియాలిటీని గ్రహించి వైద్యరంగ రూపురేఖలు మార్చే దిశగా అడుగులు వేయడం మొదలు పెట్టాము. పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులు, టీచింగ్ ఆసుపత్రులు అన్నింటి రూపురేఖలు మార్చడం, National Standardsకి మన ఆసుపత్రులను తీసుకుని రావడంలో భాగంగా నాడు-నేడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. కొత్తగా ప్రతీ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఒక టీచింగ్ ఆసుపత్రి ఒక నర్సింగ్ కాలేజీని ఏర్పాటు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఎందుకంటే అవన్నీ వస్తేనే డాక్టర్లు అందుబాటులోకి వస్తారనే తపన, తాపత్రయంతోనే ఇవన్నీ కూడా మొదలయ్యాయి. కరోనా మొదటి వేవ్ వచ్చినప్పుడు 261 ఆసుపత్రులను కొవిడ్ సోకిన వారికి మాత్రమే వైద్యం చేసే విధంగా ప్రభుత్వం పరిధిలోకి తీసుకుని రావడం జరిగింది. 261 ఆసుపత్రులలో 120, 130 ఆసుపత్రులు ప్రభుత్వ ఆసుపత్రులు ఉంటే, ప్రైవేటు రంగంలోకి మరో 120, 130 ఆసుపత్రులను కూడా తీసుకోవడం జరిగింది. అంటే ఆ ఆసుపత్రుల బాధ్యత పూర్తిగా మన భుజస్కందాలపైన వేసుకోవడం అంటే డాక్టర్ల కొరత ఉంటే డాక్టర్లను ప్రభుత్వమే నియమించడం, ఆక్సిజన్ సౌకర్యం కల్పించడం, మందులన్నీ అందుబాటులో ఉంచడం, ఈ విధంగా ప్రతీ యాస్పెక్ట్‌ని మన అధీనంలోకి తీసుకుని రోగులకు ఉచితంగా మంచి వైద్యం అందించే కార్యక్రమం చేయడానికి తాపత్రయపడ్డాము. 261 ఆసుపత్రులను మనం మొదటి వేవ్‌లో తీసుకోవడం జరిగితే, రెండవ వేవ్ వచ్చేసరికి 649 ఆసుపత్రులను ఎంప్యానల్ చేసుకుని ఈ ఆసుపత్రుల ద్వారా పూర్తిగా కొవిడ్‌కు మాత్రమే చికిత్స అందించే కార్యక్రమం చేస్తున్నాము.

అధ్యక్షా, గత సెప్టెంబర్ నాటికి తీసుకున్న 261 ఆసుపత్రులలో 37,441 పడకలు అందుబాటులో ఉంచగలిగితే ఇప్పుడు ఏకంగా 47,285 పడకలను కొవిడ్ చికిత్స కోసం అందుబాటులో ఉంచడం జరిగింది. ఇవికాక కొవిడ్ కేర్ సెంటర్లను కూడా తీసుకుని అక్కడ కూడా మెరుగైన వైద్యసేవలు, శానిటేషన్, ఫుడ్ క్వాలిటీ అవన్నీ మానిటర్ చేస్తూ కొవిడ్ కేర్ సెంటర్లను తీసుకుని వచ్చి మరో 52,471 పడకలు కొవిడ్ కేర్ సెంటర్లలో అందుబాటులోకి తెచ్చాము. ఈ కొవిడ్ కేర్ సెంటర్లలో మెడికల్ కేర్ ఇంప్రూవ్ చేయడం కోసం ఏకంగా 18,000 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను కొనుగోలు చేసి, కొవిడ్ కేర్ సెంటర్లలో పెట్టడానికి చర్యలకు ఇప్పటికే ఉపక్రమించాము. కొవిడ్ వైద్యం ఆరోగ్యశ్రీ పరిధిలోకి చేర్చి ఉచితంగా వైద్యం అందిస్తున్న మొట్ట మొదటిది బహుశా మన రాష్ట్రమేనేమో. ప్రతీ రోజు 25 వేల మంది ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం పొందుతున్నారు. కేవలం కొవిడ్ పైననే గత 14 నెలల కాలంలో అక్షరాలా రూ.2,229 కోట్లు ఖర్చు చేశామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

వేరేవి నేనేమీ చెప్పడం లేదు. కేవలం కొవిడ్ గురించి మాత్రమే నేను చెబుతున్నాను. కొత్తగా బ్లాక్ ఫంగస్ వస్తుందని మనం వింటున్నాము. ఇది తెలిసిన వెంటనే దాని వలన ఏ ఒక్క పేదవాడు కూడా నష్టపోయే పరిస్థితి రాకూడదని దానిని కూడా వెంటనే ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని రావడం జరిగింది. అంతేకాకుండా ఈ నెల 18వ తారీకున 17 ఆసుపత్రులను నోటిఫై చేశాము. దీనికి వైద్యం ఉచితంగా అందించే ఆసుపత్రులను నోటిఫై చేయడం జరిగింది.

అధ్యక్షా, ఇంతకు ముందు నర్సరావుపేట ఎంఎల్‌ఏ ఆ ఆసుపత్రుల లిస్టును అడిగారు. ఆ లిస్టును ఇస్తాము. అధ్యక్షా, కొవిడ్‌తో యుద్ధం చేస్తున్న సమయంలో 641 ఆసుపత్రులను ఎంప్యానల్ చేసుకోవడమే కాకుండా వాటిని పూర్తి స్థాయిలో నడిపించేందుకు ఆ ఆసుపత్రులలో స్పెషలిస్టులను, డాక్టర్లను, స్టాఫ్ నర్సులను, టెక్నీషియన్లను మొత్తం 18,270 మందిని అక్కడ నియమించి మన రోల్స్‌లోకి తీసుకుని వైద్యం అందించే కార్యక్రమం చేస్తున్నాం. అధ్యక్షా, 104 నెంబరుకి ఫోన్ చేస్తే కొవిడ్‌కు సంబంధించి ఏమి కావాలన్నా సమాచారం అందించే పరిస్థితిని ప్రభుత్వం తీసుకుని వచ్చింది. 104 కాల్ సెంటర్‌కు ఈ నెల 16వ తేదీ నాటికి 3,12,000 కాల్స్ వచ్చాయి. ఈ విధంగా 60,634 మందికి ఆసుపత్రులలో అడ్మిషన్స్ కూడా ఇప్పించగలిగామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మరో 46,421 మందికి 104 ద్వారా పరీక్షలు చేయించాము. 104 ద్వారా హోమ్ ఐసోలేషన్‌లో ఉన్న వారందరికీ ఫోన్లు చేసి వాళ్లందరి యోగక్షేమాల కొరకు వారితో మాట్లాడి, సలహాలివ్వడం కొరకు 680 మంది స్పెషలిస్టులతో కలిపి 3,991 మంది డాక్టర్లు ఈ టెలీ వైద్యం కోసం పూర్తిగా ఉపయోగపడుతున్నారని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇబ్బందులు రాకుండా జిల్లాల్లో ఆక్సిజన్ మానిటరింగ్ సెల్స్‌ని కూడా ఏర్పాటు చేశాము. ఎక్కడైనా ఆక్సిజన్‌కు సంబంధించి కొరత ఏర్పడితే వెంటనే వాళ్లు అక్కడి నుంచి ఎస్ఓఎస్ మెసేజీలు, ఎస్ఓఎస్ కాల్స్ వారిచ్చే విధంగా ఆ కాల్స్‌ని రాష్ట్ర స్థాయిలో ఉన్న మన కమిటీ వెంటనే స్పందించే విధంగా, వెంటనే రియాక్ట్ అయ్యే విధంగా కార్యాచరణ కూడా చేస్తున్నాము.

అధ్యక్షా, ఇటువంటి రోజులు చూస్తానని నేను ఎప్పుడూ అనుకోలేదు. నీళ్లను డబ్బులిచ్చి కొంటున్నాము. నీళ్లు కొనే రోజులను చూస్తామని అనుకున్నాను. కానీ నీళ్ల స్థాయి దాటిపోయి ఏకంగా గాలిని కూడా కొనే స్థాయి చూస్తానని నేను ఏరోజూ అనుకోలేదు. ఆక్సిజన్‌ను తెప్పించేందుకు ఏకంగా విమానాలల్లో ఖాళీ ట్యాంకులను ఒడిశాకు ఎయిర్ లిఫ్ట్ చేస్తున్నాము. ప్రతీరోజూ 4 నుంచి 6 ఖాళీ ట్యాంకర్లను ఒడిశాకు కేవలం సమయం తగ్గించేందుకు ఇక్కడి నుంచి ఎయిర్ లిఫ్టు చేస్తే అక్కడ ఆక్సిజన్ నింపి అక్కడి నుంచి ఇక్కడకు వస్తున్న క్రమంలో కనీసం ఇక్కడి నుంచి అక్కడకు పోయే సమయం తగ్గుతుందనే ఉద్దేశంతో రోజుకి నాలుగు నుంచి ఆరు ట్యాంకర్లను ఎయిర్ లిఫ్టు చేసి ఆక్సిజన్‌ని ఒడిశా నుంచి తెప్పిస్తున్నాము. విదేశాల నుంచి సైతం షిప్స్ ద్వారా ఆక్సిజన్‌ను, క్రయోజనిక్

ట్యాంకర్లను రెండింటినీ తెప్పిస్తున్నామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

మ.2.30

ప్రత్యేక ఆక్సిజన్ ఎక్స్‌ప్రెస్ రైళ్లద్వారా కూడా ఆక్సిజన్ తీసుకొచ్చే కార్యక్రమం చేస్తున్నాం. ఈరోజు ఆక్సిజన్ ఎక్కడ దొరుకుతున్నా, ఎన్ని కిలోమీటర్ల దూరంలో ఉన్నా, ఎంత ఖర్చు అయినా కూడా ఫర్వాలేదని ఆక్సిజన్‌కోసం ప్రభుత్వ యంత్రాంగం మొత్తాన్ని ఉరుకులు పరుగులు పెట్టిస్తున్నాం. ప్రస్తుతం కొవిడ్ పరిస్థితి చూశాం, రాబోయే రోజుల్లో ముందు తరాలు ఏమి చూస్తాయో మనకు తెలియదు కానీ రాబోయే తరాలకు కనీసం మంచి జరగాలనే ఉద్దేశంతో శాశ్వత చర్యలుగా మన రాష్ట్రంలో ప్రస్తుతమున్న బోధానాసుపత్రలు, నిర్మాణంలో ఉన్న బోధనాసుపత్రులతో సహా సీహెచ్‌సీల వరకు మొత్తం 53 ఆసుపత్రులలో ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్లు నెలకొల్పేందుకు నాంది పలుకుతున్నాం. మరో 50 క్రయోజనిక్ ట్యాంకర్లు తెప్పించేందుకు కార్యాచరణ చేశాం. కొవిడ్ కేర్‌లో ఉన్నవారికి అయిదు లీటర్ల నుంచి పది లీటర్ల ఆక్సిజన్ అందించేందుకు వీలుగా 18,500 ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు కొనుగోలు చేసేందుకు కార్యాచరణ చేపట్టాం. అవి కూడా ఈ నెలాఖరులోపు వస్తాయని తెలియజేస్తున్నాను. పదివేల 'డి' టైప్ సిలిండర్లు కొనుగోలు చేసేందుకు ఆర్డరు ఇచ్చాం. అవన్నీ కొనుగోలు చేసేందుకు దాదాపు రూ.309కోట్లతో ఆర్డర్ ఇచ్చామని తెలియజేస్తున్నాను. ఇన్ని రకాలుగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది కాబట్టే ఈరోజు గ్రామస్థాయిలో ఆశా కార్యకర్తల నుంచి శానిటేషన్ వర్కర్లు, నర్సులు, డాక్టర్లు, జిల్లా కలెక్టర్లు అందరూ కష్టపడి పనిచేస్తున్నారు కాబట్టే దేశంలో కొవిడ్ మరణాలలో మన రాష్ట్రం అతి తక్కువ స్థానంలో ఉందని తెలియజేస్తున్నాను. ఎందుకు ఈ మాట చెప్పవలసి వస్తుందో కూడా ఇంతకు ముందు కూడా నేను చెప్పాను. ఎ1 నగరాలు అంటే హైదరాబాదు, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలు మన రాష్ట్రంలో లేవు. సొఫిస్టికేటెడ్ హైటెక్ ఆసుపత్రులు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు మన రాష్ట్రంలో లేవు. మనం మనుషుల ప్రాణాలు కాపాడాలి అంటే మనం కొవిడ్ సోకినవారిని వేగంగా గుర్తించి వారికి వేగంగా చికిత్స అందిస్తే తప్ప జరగదు కాబట్టి ఆవిధంగా చేయడానికి గ్రామస్థాయిలో ఉన్న ఆశా కార్యకర్తలు, వాలంటీర్ల నుంచి శానిటేషన్ సిబ్బంది, నర్సులు, డాక్టర్లు, కలెక్టర్లవరకు అందరూ కష్టపడ్డారు కాబట్టే ఇది సాధ్యమైనదని గర్వంగా కూడా చెప్పగలుగుతున్నాను. వారందరికీ హ్యాట్సాఫ్ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సభద్వారా ప్రజలకు వ్యాక్సినేషన్ గురించి కూడా చెప్పాల్సిన అవసరముంది. ఎందుకంటే రిపీటెడ్‌గా వక్రీకరించడం, రిపీటెడ్‌గా తెలిసి కూడా అబద్ధాలు చెప్పడం చూస్తున్నాం. వ్యాక్సినేషన్ పరిస్థితిని ఒకసారి గమనించినట్లయితే మన దేశంలో 46 సంవత్సరాలకు పైబడినవారు 26కోట్లమంది ఉన్నారని కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం తెలుస్తుంది. 26కోట్ల మందికి రెండు డోసులు అంటే 52కోట్ల డోసులు కావాలి. అదేవిధంగా 18-45 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు కేంద్ర

ప్రభుత్వ లెక్కల ప్రకారం 60కోట్ల మంది ఉన్నారు. వారికి ఒక్కొక్కరికి రెండు డోసులు అంటే 120కోట్ల డోసులు కావాలి. వీరికి 120కోట్ల డోసులు, 45 సంవత్సరాల పైబడినవారికి 52కోట్ల డోసులు కలిపితే 172కోట్ల డోసులు కావాలి. కానీ మనదేశంలో మొత్తం వ్యాక్సిన్స్ తయారీ సామర్థ్యం చూస్తే నెలకు కేవలం ఏడు వేల కోట్ల డోసులు మాత్రమే. అందులో కూడా సీరం ఇన్‌స్టిట్యూట్ ఆరు కోట్ల కొవిషీల్డ్ డోసులు తయారుచేస్తే, భారత్ బయోటెక్ కేవలం కోటి డోసులు తయారుచేసే సామర్థ్యం మాత్రమే ఉంది. అంటే మనదేశంలో నెలకు ఏడు కోట్ల డోసులు మాత్రమే తయారుచేసే సామర్థ్యం ఉంది. మన దేశంలో 172కోట్ల డోసులు అవసరమైతే కేవలం 18.44కోట్ల మందికి మాత్రమే వ్యాక్సినేషన్ జరిగింది. 172 కోట్ల డోసులు అవసరమైతే మనదేశంలో వ్యాక్సినేషన్ వేసింది 18.4కోట్ల మందికి అంటే సుమారుగా 11శాతం మందికి టీకా వేయడం జరిగింది. మన రాష్ట్రంలో 45 సంవత్సరాలు పైబడినవారు, ఫ్రంట్‌లైన్ వారియర్లతో కలుపుకుంటే కోటీ 48లక్షలు. వారికి ఒక్కొక్కరికి రెండు డోసులు అంటే సమారుగా మూడు కోట్ల డోసులు కావాలి. 18-45 సంవత్సరాల వయస్సువారు సుమారు రెండు కోట్ల మంది ఉంటే వారికి మరో నాలుగు కోట్ల డోసులు కావాలి. 18 సంవత్సరాల పైబడిన వారందరికీ టీకా వేయాలంటే మన రాష్ట్రానికి ఏడు కోట్ల డోసులు కావాలి. కానీ కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఇచ్చిన టీకాలు కేవలం 76,29,580 డోసులు మాత్రమే. అంటే దామాషా ప్రకారం చూస్తే అదే విధంగా పది, పదకొండు శాతం మాత్రమే అవుతుంది.

మన రాష్ట్రంతోబాటు మన దేశం పరిస్థితి కూడా అలాగే ఉంది. కానీ వాస్తవం ఇలా ఉంటే, చాలామందికి వాస్తవం తెలిసి కూడా వాటినన్నింటినీ పక్కనపెట్టి వ్యాక్సిన్ ఎందుకు ఇవ్వడంలేదని, వ్యాక్సిన్లు కొనుగోలు చేయడానికి మీకు మనసులేదని కావాలని రాజకీయ నిందలు, రాజకీయం చేయాలని ఆరోపణలు చేస్తున్నారు. ఎందుకు ఈ మాటలు చెప్పవలసి వస్తున్నదంటే ఆవిధంగా ఆరోపణలు చేసేవారందరికీ కూడా ఈ పరిస్థితులన్నీ తెలుసు. రామోజీరావుగారు వారి ఈనాడు పత్రికలో రాస్తారు. రామోజీరావుగారి కొడుకు వియ్యంకుడిదే భారత్ బయోటెక్. చంద్రబాబు నాయుడుగారికి బంధువులు, రామోజీరావుగారి కొడుకుకు సాక్షాత్తు వియ్యంకులు అయినందున వారి ఉత్పత్తి సామర్థ్యం వారందరికీ తెలుసు. తెలిసి కూడా వ్యాక్సిన్లు ఎందుకు వేయడంలేదని, డబ్బు వెచ్చించి ఎందుకు కొనుగోలు చేయడం లేదని, కమిషన్లకోసం వ్యాక్సిన్లు కొనుగోలు చేయడంలేదని కూడా ఆరోపణలు చేస్తున్నారు. ఈవిధంగా వక్రీకరణలు, అబద్ధాలు, కొవిడ్ సమయంలో వారు చేస్తున్న దుర్మార్గపు ఆరోపణలు చూస్తుంటే మనస్సుకు కష్టమనిపిస్తుంది, బాధ అనిపిస్తుంది. ఈవిధంగా వాస్తవ పరిస్థితులున్నప్పటికీ దేశంలో మన రాష్ట్రమే మొట్టమొదటిసారిగా వ్యాక్సిన్లకోసం గ్లోబల్ టెండర్ పిలిచింది. కరోనాకు సొల్యూషన్ వ్యాక్సిన్ మాత్రమే. మన రాష్ట్రంలో మనం ఎంత ఎక్కువగా అంటే 50శాతం, 60శాతానికి పైగా వ్యాక్సిన్ అందించగలిగితేనే హెర్డ్ ఇమ్యూనిటీ కొద్దోగొప్పో కనిపిస్తుంది. దానివలన కొవిడ్‌నుంచి బయటపడే పరిస్థితి వస్తుంది. కొవిడ్‌నుంచి బయటపడాలంటే వ్యాక్సినేషన్ తప్ప మరో మార్గం లేదు. అది ఫైనల్ సొల్యూషన్. వ్యాక్సినేషన్ జరిగేవరకు కొవిడ్‌తో మనం కలిసి

బతకాల్సిందేనన్న నిజాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. మాస్కులు ధరించడం, శానిటైజ్ చేసుకోవడం, భౌతికదూరం పాటించడం లాంటివి జీవనశైలిగా పాటించాలి. వేరే గత్యంతరం లేదు. Till such time vaccination is fully done.

మ.2.40

అధ్యక్షా, అందుకే మన ప్రభుత్వం గ్లోబల్ టెండర్లు పిలిచింది. జూన్ మూడో తేదిన టెండర్లకు ఫైనల్ బిడ్స్ వస్తాయి. గ్లోబల్ టెండర్స్‌కు వెళ్లిన అతి తక్కువ రాష్ట్రాల జాబితాలో మన రాష్ట్రం పేరు ఎగువనే ఉంటుంది. వ్యాక్సిన్ ఎలాగైనా తెచ్చి ప్రజలందరికీ ఉచితంగానే కచ్చితంగా ఇస్తాము. వాక్సిన్ ఉత్పత్తి, సరఫరా, కొవిడ్ నియంత్రణా మందులు వంటివి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో లేవు. కేంద్ర ప్రభుత్వమే కోటా పద్ధతుల్లో రాష్ట్రాలకు కేటాయిస్తోంది. కేంద్రం నుండి వచ్చిన కేటాయింపుల మేరకే జరుగుతుంది. ఇటువంటి వాస్తవాలు తెలిసి కూడా అబద్ధాలు చెబుతూ, ప్రభుత్వంపై నిందలు వేయాలని అనుకుంటే అందుకు ఎవరమేమీ చేయలేము. దేవుని ఆశీర్వచనాలతో గ్లోబల్ టెండర్లద్వారా వ్యాక్సిన్ సరఫరా చేసేందుకు ముందుకు రావాలని కోరుకుంటున్నాం. ముందుకు వచ్చిన ఆ కంపెనీ కేంద్ర ప్రభుత్వ అనుమతులు పొంది వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకువస్తే వీలైనంత త్వరగా రాష్ట్రంలో వాక్సినేషన్ ప్రక్రియలో మరికొన్ని అడుగులు ముందుకు వేయగలుగుతామని ఆశిస్తున్నాను. ఇటువంటి పరిస్థితి ఉంది కాబట్టి most vulnerable sections ఎవరంటే 45 సంవత్సరాలు పైబడిన వారు, 18–19 సంవత్సరాల పిల్లలు. ఒక వైపు 18–19 సంవత్సరాల పిల్లలకు వ్యాక్సిన్ ఇస్తూ మరోవైపు 75 సంవత్సరాల వయస్సుగల పెద్దాయనకు ఇంకా టీకా అందలేదు అంటూ వ్యాక్సిన్ కోసం ఎదురు చూస్తున్న పరిస్థితులను చూస్తున్నాం. వ్యాక్సిన్ తక్కువగా ఉన్నప్పుడు ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలన్న సంశయాత్మక పరిస్థితుల్లో మొదట 45 సంవత్సరాల వయస్సు దాటిన వారు more vulnerable కాబట్టి మొదటి ప్రాధాన్యత వారికి ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నాం. ఆ తరువాత వ్యాక్సిన్ అందుబాటు పెరగడం మొదలైన తరవాత కచ్చితంగా, ఉచితంగా మిగిలిన వారందరికీ వ్యాక్సిన్ వేయిస్తామని చెబుతున్నాను. ఇవన్నీ బాధ్యత కలిగిన మనసుతో చేశాం. మనిషి ప్రాణం విలువ తెలుసు కాబట్టే ప్రభుత్వాదాయం తగ్గుతున్నా ఎక్కడా తప్పులు జరగకుండా చిత్తశుద్ధితో అడుగులు ముందుకేస్తున్నాం. అయినప్పటికీ కొన్నికొన్ని చోట్ల మరణాలను నివారించలేని కారణంగా బాధ కలుగుతోంది. మరీ ముఖ్యంగా కొవిడ్‌తో తల్లిదండ్రుల్ని కోల్పోయిన బిడ్డల్ని చూసినప్పుడు ఇంకా బాధ కలుగుతోంది. కుటుంబంలో ఒకరికి కొవిడ్ సోకిన వెంటనే ఆ కుటుంబ సభ్యులందరికీ అంటుకుంటున్న పరిస్థితులను కొవిడ్ సెకండ్ వేవ్‌లో చూస్తున్నాం. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలను తలచుకుంటే మనసు చాలా కష్టం అనిపిస్తోంది. అటువంటి పిల్లలకోసం వారిపేరున రూ.10 లక్షలు డిపాజిట్ చేసి ప్రతీనెల డిపాజిట్‌పై వచ్చే వడ్డీని ఆ పిల్లలకు అందించినట్లైతే ఆ సొమ్ముతో పిల్లలు బ్రతుకగలరు, వారికి 25 సంవత్సరాల వయస్సు వచ్చిన తరువాత ఆ డిపాజిట్ సొమ్ము రూ.10 లక్షలు వారికి అందించినట్లైతే వారు ఏదో ఒక విధంగా బ్రతకగలరు అన్న ఉద్దేశంతోనే ఆ స్కీమ్‌ను అందుబాటులోకి తీసుకురావాల్సిందిగా ఆదేశాలు ఇచ్చాం, ఆ

మేరకు ప్రభుత్వ ఉత్తర్వులు కూడా జారీ అయ్యాయి. కొవిడ్ సందర్భంలో మన పరిస్థితులు ఏమిటి అన్న విషయం గుర్తు చేసుకుంటే ఇటీవల వ్యాక్సినేషన్ పండగ జరపాల్సిందిగా కేంద్రం నుండి అందిన ఆదేశాలను అనుసరించి దేశానికంతటికీ అర్థమయ్యే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 6.25 లక్షల మందికి ఒకేరోజున వ్యాక్సిన్ వేసి ఇది మా సామర్థ్యం అంటూ దేశానికి చూపించగలిగాము. ఆరు నుండి పది లక్షల మంది వరకు ఒక్క రోజులోనే వాక్సిన్స్ ఇవ్వగలమని కేంద్రప్రభుత్వానికి లేఖలు రాస్తున్నాం, ప్రధానమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాం. గౌరవ ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబునాయుడు గారు, ఎల్లో మీడియా ఏవిధంగా వేలెత్తి చూపే ప్రయత్నాలు చేస్తున్నారో అదేవిధంగా మనం కూడా చేయవచ్చు. అన్నీ బాగా జరిగితే నావల్లనే జరిగాయనీ, బాగా జరగకపోతే ఇతరులపై వేలెత్తి చూపించి వాళ్లవల్ల నేను సరిగా చేయలేకపోయానని చెప్పుకోవడం వంటివి మనం కూడా చేయవచ్చు. కొవిడ్ సమయంలో మనం ఎవరిమీదనో వేలెత్తి చూపించి సాధించేదేముందీ. కొవిడ్ సమయంలో అందరం కలవాలి ఇక్కడ కానీ, అక్కడ కానీ, లేదా ఢిల్లీ స్థాయిలో కానీ తప్పులు జరిగితే ఎక్కడ జరిగినా కూడా ఆ తప్పులన్నవి జరిగిపోయాయి. జరిగిన తప్పులను నువ్వు తప్పు చేశావు, చేశావు అంటూ వేలెత్తి చూపించడంలో ఏమి సాధించలేము. అందరం కూడా మనుషులమే తప్పులు ఎక్కడో జరిగి ఉండవచ్చు. జరిగిన తప్పులపై వేలెత్తి చూపడం కాకుండా ఒకరినొకరం ప్రోత్సహించుకోవడం, మద్దతినిచ్చుకోవడం నేర్చుకోవాలి. కొవిడ్ సమయంలో ప్రపంచం మొత్తం మనల్ని చూస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్రంలోని ఎల్లో మీడియాను, ప్రతిపక్షాన్ని రెక్వెస్ట్ చేస్తున్నాను. ప్రజల మనోధైర్యాన్ని దెబ్బతీసే వార్తలు, అసత్య, అర్థ సత్యాలు, అపోహలు ప్రసారం చేసి ప్రజల్లో భయానక వాతావరణాన్ని సృష్టించడం ద్వారా నిలబడే, ఆడే గుండెను కూడా ఆపేయకండని తమద్వారా వారిని వేడుకుంటున్నాను. వారు ఏమి చేస్తారన్నది వారి విజ్ఞతకే విడిచిపెడుతున్నాను. కొవిడ్‌కు సంబంధించి పరిస్థితులు అలా ఉండగా, మరో అడుగు ముందుకేసి చూసినట్లైతే, 2019 వరకు రాజకీయ వ్యవస్థ ఏవిధంగా ఉందన్న విషయాన్ని గమనించినట్లైతే ఎన్నికల ప్రణాళిక అంటే అది కేవలం ప్రలోభాలు, అబద్ధాలు మాత్రమే చెప్పే ఒక పుస్తకం. ఎన్నికల అనంతరం ఆ పుస్తకాన్ని చెత్తబుట్టలో వేసే పరిస్థితులు ఉండేవి. అధ్యక్షా, వారి తరహాలో నాకు వయస్సు ఉండకపోవచ్చు, 40 సంవత్సరాల అనుభవం ఉండకపోవచ్చు. కానీ చిత్తశుద్ధితో, నిజాయతీగా పరిపాలన చేస్తున్నానని సగర్వంగా చెబుతున్నాను.

(సభలో చప్పట్లు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకు అదే అడ్వాన్‌టేజ్.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఎన్నికల ప్రణాళికను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా భావిస్తున్నాం. ఈ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల ప్రణాళికకు సంబంధించి సగర్వంగా చెప్పగల విషయం ఏమంటే ఇంతటి కొవిడ్ కష్టాల్లో కూడా చేసిన 129 వాగ్దానాలకు గాను 107 వాగ్దానాలను పూర్తిగా అమలు చేశాం. మరో 14 వాగ్దానాలు ప్రారంభించబడి వివిధ దశల్లో ఉన్నాయి.

మ.2.50

కేవలం 8 వాగ్దానాలు మాత్రమే ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. అంటే, మేనిఫెస్టోలో పెట్టిన వాగ్దానాలు రెండేళ్ల కాలం పూర్తికాకముందే 94.5శాతం నెరవేర్చామని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఇంతకుముందు చెప్పాను. ప్రతిపక్షనాయకుని మాదిరిగా నాకు నలభై సంవత్సరాల ఇండస్ట్రీ ఉండకపోవచ్చు, వాళ్ల మాదిరి నాకు అనుభవం ఉండకపోవచ్చు, వాళ్ల మాదిరి నాకు ఎల్లో మీడియా మద్దతు కూడా ఉండకపోవచ్చు, కానీ గర్వంగా చెబుతున్నాను. ఈ 23 నెలల పాలనలో కులం, మతం, ప్రాంతం, చివరికి రాజకీయాలు, పార్టీలు కూడా చూడలేదు. చిత్తశుద్ధితో... అర్హత ఉంటే చాలు, నాకు ఓటు వేయని వ్యక్తికైనా సరే కచ్చితంగా మంచి జరిపించానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, మంచి జరిపించడమే కాదు, ప్రతి అడుగులోనూ రాబోయే తరాలకు కూడా మంచి జరగాలి, అభివృద్ధి అంటే ఏంటి అని చూపించే కార్యక్రమం కూడా చేశాము. మామూలుగా అభివృద్ధి అంటే ఏంటి? చాలామందికి అభివృద్ధి అంటే ఏంటి అన్నది ఒక క్వశ్చన్ మార్క్, నాలుగు భవనాలు కనపడితే అదే అభివృద్ధి అనుకుంటారు. కానీ అభివృద్ధి అంటే అది కాదు. నిన్నటికన్నా ఈరోజు బాగుంటే దానిని అభివృద్ధి అంటారు. ఈరోజు కన్నా రేపు బాగుంటుంది అనే నమ్మకం కలిగించగలిగితే దానిని అభివృద్ధి అంటారు.

అధ్యక్షా, ఈ తరం పిల్లలు ఎదిగిన తరవాత రాబోయే కాలంలో అప్పటి ప్రపంచంలో ఎదుర్కోబోయే సవాళ్లను దృష్టిలో ఉంచుకుని విద్యా వ్యవస్థలో సమూలంగా మార్పులు చేశామని ఈ సందర్భంగా చెబుతున్నాను. శిథిలావస్థలో ఉన్న పాఠశాలల రూపురేఖలను మార్చడం, దానిని అభివృద్ధి అంటారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, దశాబ్దాలు గడుస్తూ ఉన్నా కూడా భావితరాలతో పోటీ పడాలి అంటే మన పిల్లలకు ఇంగ్లీషు రాకపోతే పోటీ పడలేరు అని తెలిసి కూడా దానిగురించి ఆలోచన చేయకుండా ఉండడాన్ని మార్చి ఈరోజు మన స్కూల్స్‌లోనే ఇంగ్లీషు మీడియాన్ని తీసుకురావడాన్ని అభివృద్ధి అంటారు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈరోజు ఇంగ్లీషు మీడియం చదువులైతేనేమి, సీబీఎస్ఇ అయితేనేమి, నాడు-నేడు అయితేనేమి, గోరుముద్ద అయితేనేమి, ఇలా అనేక పథకాలతో విద్యారంగం రూపురేఖలు కూడా మారుస్తున్నాము. అన్ని పథకాలలో అమ్మ ఒడి పథకం గొప్ప పథకం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, మహిళా సాధికారత, అభివృద్ధి అంటే ఏంటి? అభివృద్ధి అంటే ఒక మహిళ, ఒక అక్క, ఒక చెల్లి అర్ధరాత్రి వేళ ఎటువంటి భయమూ లేకుండా నడుచుకొని పోగలిగే రోజున దానిని అభివృద్ధి చెందిన ప్రాంతంగా, అభివృద్ధి చెందిన ప్రదేశంగా చెప్పాలి.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈరోజు మహిళా సాధికారతలో ఎక్కడా కూడా కనీ వినీ ఎరుగని విధంగా ఈరోజు మహిళా సాధికారత మీద దృష్టి పెట్టిన ప్రభుత్వమని అక్కలకు తమ్ముడిగా, ఆ చెల్లెమ్మలకు అన్నగా సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అమ్మ ఒడి అయితేనేమి, వైఎస్సార్ ఆసరా అయితేనేమి, వైఎస్సార్ చేయూత అయితేనేమి, సున్నా వడ్డీ పథకం అయితేనేమి, 30లక్షల ఇండ్ల పట్టాలు, ఇండ్లు కట్టించే కార్యక్రమం అయితేనేమి, చివరకు మహిళలకు 50శాతం రిజర్వేషన్లు వర్తింపజేసే చట్టాలయితేనేమి, వీటన్నిటి ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా, ప్రతి అక్క, ప్రతి చెల్లెమ్మ ఎదిగేట్టుగా శ్రీకారం చుట్టామని సగర్వంగా ఈ సందర్భంగా చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, లంచాలు ఇస్తూ, రికమెండేషన్లు, కాళ్లు అరిగేలా తిరిగే పరిస్థితి ఉంటే దానిని అభివృద్ధి అంటారా, లేదా ఏమీ లేకుండా, ఒక పైసా లంచం లేకుండా, ఒక సిఫార్సు లేకుండా, ఒక రికమెండేషన్ లేకుండా అదే గ్రామంలోనే వాళ్ల ఇంటి దగ్గరికే వెళ్లి తలుపు తట్టి నేరుగా పథకం వాళ్ల ఇంటిదగ్గరికే వస్తే దానిని అభివృద్ధి అంటారా అనేది ఒకసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, గ్రామ స్వరాజ్యానికి అర్థం చెబుతూ, ఆ గ్రామంలోనే వార్డు, గ్రామ సచివాలయాన్ని తీసుకొచ్చాం. ఆ గ్రామంలోనే వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటుచేశాం. 50ఇళ్లకు ఒక మనిషిని ఇచ్చి, 50 ఇళ్లకు తోడుగా నిలబడే కార్యక్రమంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చాం. లంచం లేదు, వివక్ష లేదు. ప్రతి పథకం కూడా నేరుగా ఇంటిదగ్గరకే వెళ్లి వాళ్ల తలుపు తట్టే పథకాలు అంటే ఏంటో అర్థమయ్యే విధంగా చెప్పి వాళ్లకు అందిస్తున్నారు. అధ్యక్షా, ఇటువంటి గ్రామ సచివాలయ వ్యవస్థ, వాలంటీర్ వ్యవస్థను కూడా ఏర్పాటుచేశామని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, అభివృద్ధి అంటే ఏంటి? ఈరోజు మన రాష్ట్రంలో 62శాతం జనాభా గ్రామాలలో వ్యవసాయం మీద ఆధారపడి బతుకుతున్నారు. ఆ 62శాతం జనాభా బతుకులు మారాయా, లేదా అన్నది తెలుసుకోకుండా, వాళ్ల బతుకులు మార్చకుండా నాలుగు భవనాలు కట్టేస్తే అదే అభివృద్ధి అని అంటే ఎట్లా అవుతుంది? రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. అది తెలిసి ఆ గ్రామాల్లోనే రైతుల చేయి పట్టుకుని నడిపించే దిశగా అడుగులు వేస్తూ, విత్తనం వేసే దగ్గర నుంచి పంట అమ్మకం వరకూ కూడా రైతులకు తోడుగా నిలబడుతూ రైతు భరోసా కేంద్రాలు నేరుగా గ్రామంలోనే కల్తీ లేని విత్తనాలు, పెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ వాళ్లకు సప్లై చేయడమే కాకుండా, రైతులు పంట వేసేటప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ కింద రైతు భరోసా సొమ్ముతో ఆదుకోవడం దగ్గరనుంచి, రైతు విత్తనం వేసిన తరవాత అమ్ముకునేటప్పుడు నష్టపోకుండా ఆర్‌బీకేల ద్వారా చేయి పట్టుకోవడం, విత్తనం కొనుగోలులో కూడా తోడుగా ఉండే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, సర్పంచ్ ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికలు, మొన్న జరిగిన తిరుపతి ఉప ఎన్నిక, ఇలా ఏది తీసుకున్నా కూడా, దేవుని దయతో, ప్రజలందరి చల్లని దీవెనలతో ఒకే ఒక జెండా ఎగిరింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) వాళ్లంతా కూడా కుట్రలు పన్ని పంచాయతీ కార్యాలయాల మీద నీలం, ఆకుపచ్చల రంగుల్ని తుడిచివేయగలిగారుగానీ, జనం గుండెల్లో ఉన్న ఆ రంగుల్ని మాత్రం ఎవరూ తుడవలేకపోయారు.

(అధికార పార్టీ సభ్యులు హర్షం వ్యక్తం చేసి బల్లలు చరుస్తూ, జై జగన్ అన్నారు)

ఈరోజు అసెంబ్లీలోకి అడుగుపెట్టాలంటే కూడా కనీసం మొహం చెల్లని విధంగా ప్రతిపక్షాన్ని ప్రజలే తుడిచేశారు.

అధ్యక్షా, సంక్షేమ పథకాలంటే ఇంతకుముందు అవి ఎప్పుడు ఇస్తారో, ఎవరికి ఇస్తారో, ఎలా తెచ్చుకోవాలో కూడా తెలియని పరిస్థితి. ఆ పరిస్థితిని ఇవాళ పూర్తిగా మార్చేశామని గర్వంగా చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఈ ఏడాది తెలుగు సంవత్సరాది నుంచి వచ్చే మార్చి వరకు ఏ నెలలో ఏ పథకం అమలవుతుందో ప్రజల ముందు ఉంచడం ద్వారా లబ్ధిదారులకు ఎలాంటి సందిగ్ధత లేకుండా క్యాలెండర్ ఇచ్చాము. ఇందులో ఏప్రిల్, మే మాసాలకు సంబంధించిన పథకాలకు ఇచ్చిన మాట ప్రకారం

ఇప్పటికే లబ్ధిదారులకు అందాయి. ఇక జూన్ నుంచి పథకాలు కూడా ఆయా తేదీలలో అర్హులందరికీ కూడా అందబోతున్నాయి.

అధ్యక్షా, ఈరోజు బడ్జెట్ సందర్భంగా ఈ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ కూడా ఒక్కసారి చదివి వినిపిస్తాను. మీద్వారా ప్రజలందరికీ కూడా, పండుగ ఏ నెలలో ఏ పండుగ వస్తుందని తెలుసుకుంటారో, అదేమాదిరిగా దేవుని దయతో ఈరోజు వాళ్ల బిడ్డ ఇచ్చే ఈ పథకాలు ఫలానా నెలలో వస్తాయని అంటే, వాళ్లు కూడా జగన్ చెప్పాడూ అంటే కచ్చితంగా ఆ నెలలో వస్తాయి అన్న నమ్మకంతో వాళ్లు ఉన్నారని ఈ సందర్భంగా చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, ఏప్రిల్ నెలలో జగనన్న వసతి దీవెన మొదటి విడత, జగనన్న విద్యా దీవెన మొదటి విడత, 2019కు సంబంధించిన రబీ పంటకు రైతులకు సున్నా వడ్డీ, పొదుపు సంఘాల మహిళలకు వైఎస్సార్ సున్నా వడ్డీ చెల్లింపులు. ఇవన్నీ దేవుని దయతో క్యాలెండర్‌లో చెప్పిన ప్రకారం ఏప్రిల్ మాసంలో వేయగలిగాము.

మ.3.00

వైఎస్సార్ రైతు భరోసా మొదటి విడత సొమ్మును మే మాసంలో దాదాపు యాభై లక్షల పైచిలుకు రైతులకు ఇవ్వగలిగాం. మత్స్యకార భరోసా సొమ్మును కూడా దేవుని దయతో మొన్ననే ఇవ్వగలిగాం. మే 25వ తేదీన వైఎస్సార్ ఉచిత పంటల బీమా ఖరీఫ్ 2020కు సంబంధించి దాదాపు రూ.2,000 కోట్లు ఇవ్వబోతున్నాం.

జూన్ మాసంలో వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ వాహన మిత్ర ప్రోగ్రామ్స్ ఉన్నాయి, జగనన్న తోడు బ్యాలెన్స్ సొమ్ము పెండింగ్‌లో ఉన్నాయి. పది లక్షల మందికి పది వేల రూపాయలు వడ్డీ లేకుండా, వడ్డీ భారం మన ప్రభుత్వమే భరించే విధంగా బ్యాంకులతో రుణాలు ఇప్పించే కార్యక్రమం కింద దాదాపు తొమ్మిది లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే అందులో దాదాపు ఐదు లక్షల మందికి ఇచ్చాం, ఇంకా మూడు లక్షల అరవై వేల మందికి పెండింగ్‌లో ఉండగా వాళ్లకు కూడా బ్యాంకులతో సమన్వయం చేసి రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని కూడా ఈ నెలలోనే పెట్టుకున్నాం. కాబట్టి జూన్ ఐదున జగనన్న తోడు బ్యాలెన్స్ కార్యక్రమం మొదటి కార్యక్రమంగా, జూన్ 15న వైఎస్సార్ వైఎస్సార్ వాహన మిత్ర రెండవ కార్యక్రమంగా, జూన్ 22న వైఎస్సార్ చేయూత మూడవ కార్యక్రమంగా జరుగుతాయి.

జగనన్న విద్యాదీవెన రెండవ విడత, వైఎస్సార్ కాపు నేస్తం, వైఎస్సార్ జగనన్న విద్యా కానుక కార్యక్రమాలు జూలై మాసంలో జరుగుతాయి. 2020 ఖరీఫ్‌కు సంబంధించి రైతులకు సున్నా వడ్డీ

చెల్లింపులు, ఎం.ఎస్.ఎం.ఈలకు, స్పిన్నింగ్ మిల్లులకు పారిశ్రామిక రాయితీలు, వైఎస్సార్ నేతన్న నేస్తం, అగ్రిగోల్డ్ బాధితులకు చెల్లింపులు ఆగస్టు మాసంలో ఉంటాయి.

సెప్టెంబర్ మాసంలో వైఎస్సార్ ఆసరా, అక్టోబర్ మాసంలో వైఎస్సార్ రైతు భరోసా రెండో విడత, జగనన్న చేదోడు కింద రజకులు, దర్జీలు, నాయీ బ్రాహ్మణులకు సహాయం చేసే కార్యక్రమం ఉంది. నవంబర్ మాసంలో వైఎస్సార్ ఈబీసీ నేస్తం, ఇది ఈ సంవత్సరం చేస్తున్న కొత్త పథకం. అగ్రవర్ణాల్లో ఉన్న పేదవాళ్లకు సంవత్సరానికి రూ.15,000ల చొప్పున మూడు సంవత్సరాలకు రూ.45,000 ఇచ్చేవిధంగా కార్యక్రమాన్ని రూపొందించాం.

(సభ్యులు బల్లలు చరిచారు)

45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉన్న అగ్రవర్ణాల అక్కలకు తోడుగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించాం.

జగనన్న వసతి దీవెన రెండో విడత, జగనన్న విద్యా దీవెన మూడో విడత, వైఎస్సార్ లా నేస్తం డిసెంబర్ మాసంలో ఇస్తున్నాం. జనవరి 2022లో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ.2,250 నుంచి రూ.2,500 దాకా పెంచుతున్నాం, వాటి అమలు జనవరి 2022లో జరుగుతుంది. అమ్మఒడి, వైఎస్సార్ రైతు భరోసా మూడో విడత కార్యక్రమాలు కూడా జనవరిలో జరుగుతాయి. ఫిబ్రవరిలో జగనన్న విద్యా దీవెన నాల్గో విడత జరుగుతుంది. ఇది ఈ సంవత్సరానికి సంబంధించిన కేలండర్.

(సభ్యులు బల్లలు చరిచారు)

ఈ విధంగా సంవత్సరంలో ఏయే కార్యక్రమాలు ఏయే తేదీల్లో జరుగుతాయో రూపొందించాం. దేవుని దయతో, ప్రజలందరి దీవెనలతో ఒక క్రెడిబుల్ ప్రభుత్వంగా ప్రజలందరికీ మంచి చేస్తున్నామని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇవే కాకుండా వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, రైతులకు పగటిపూట తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా, డా.వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, డా.వైఎస్సార్ ఆరోగ్య ఆసరా, వైఎస్సార్ పెన్షన్ కానుక కార్యక్రమాలు రొటీన్‌గా అమలు అవుతున్నాయి, అవి అమలు అవుతాయి కూడా.

(సభ్యులు బల్లలు చరిచారు)

మా రెండేళ్ల పాలనలో ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు, పేద, మధ్య తరగతి వర్గాల కోసం గట్టిగా నిలబడ్డామని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసులు కాదు, బీసీలంటే బ్యాక్‌బోన్ క్లాసులుగా చేస్తామని చెప్పిన మాటకు కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మా ప్రభుత్వం వచ్చిన 23 నెలల కాలంలో పేద వర్గాలకు సంక్షేమం, అభివృద్ధిలో భాగంగా human capital గా దాదాపు రూ.93,708 కోట్లు కేవలం ఒక బటన్‌ను నొక్కితే నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలో వెళ్లాయి. ఎక్కడా కూడా లంచాలు, వివక్ష, రాజకీయ జోక్యాలు లేవు. బటన్ నొక్కిన వెంటనే నేరుగా పేదలకు సొమ్ము పోతుంది. ఇదికాక మరో రూ.31,714 కోట్లు పరోక్ష లబ్ధి ద్వారా అంటే ఇంతకు ముందు చెప్పిన కార్యక్రమాలు వైఎస్సార్ సంపూర్ణ పోషణ, జగనన్న గోరుముద్ద, రైతులకు తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కార్యక్రమాలు, మొత్తంగా ఒక కోటి ఇరవై ఐదు లక్షల మంది లబ్ధిదారులకు నేరుగా ఎటువంటి అవినీతికి తావులేకుండా అందించగలిగామని సగర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

అవ్వ తాతలు, అక్క చెల్లెమ్మలు, చదువుకునే పిల్లలు ప్రతి ఒక్కరి కోసం అందించిన ఈ డబ్బు అనుకోని ఆపదగా వచ్చిన ఈ కోవిడ్ కాలంలో ఆదాయాలు లేని, ఆదాయాలు తగ్గిన కుటుంబాలకు శ్రీరామరక్షగా నిలబడిందని గర్వంగా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

కులాలు, మతాల మధ్య మంటలు పెట్టాలని ప్రయత్నించిన చీకటి శక్తుల్ని కట్టకట్టి ప్రజలందరూ ఓడించారు. మంచి చేసిన మన ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ గుండెల్లో పెట్టుకున్నారు, వారి ఆప్యాయత ప్రతి ఎన్నికల్లోనూ చూపించారని సంతోషంగా చెబుతున్నాను.

ఈ విషయాలు తెలియజేస్తూ, ఈ విజయాలన్నీ కూడా మా విజయాలని మేము చెప్పుకోము. ఎందుకంటే నేను ఎప్పుడూ కూడా ఎదిగేకొద్దీ ఒదగమనే మాటను నమ్ముతాను దానినే మంత్రులకు, ఎమ్మెల్యేలకు నేను చెబుతుంటాను. ఈరోజు ముఖ్యమంత్రి స్థానంలో ఉంటే అది మన స్థానమని అనుకోకూడదని, మంత్రి స్థానంలో ఉంటే అది పెద్ద స్థానం అని అనుకోకూడదని చెబుతుంటాను. మన స్థానాలన్నీ ఏమంటే మనం ప్రజలకు సేవకులం అని నాతో సహా అందరు కూడా కచ్చితంగా గుర్తు పెట్టుకొని పనిచేయాలని చెబుతూ, నేను కూడా అలా గుర్తుపెట్టుకొని పనిచేస్తానని తెలియజేస్తున్నాను. రాష్ట్రానికి, ప్రజలందరికీ ఈ బడ్జెట్ వల్ల మంచి జరగాలని మనసారా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

(సభ్యులు బల్లలు చరుస్తూ 'జై జగన్, జయహో జగన్' అని అన్నారు)

మ.3.10

MR.SPEAKER : Motion moved by Sri Srikanth Reddy is before the House. Now, the question is :

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the Sixth Session of the 15th Legislative Assembly are deeply grateful to the Governor for the Address which he has been pleased to delliver to the Legislative Assembly on 20.05.2021."

(PAUSE)

The motion was adopted.

MR.SPEAKER: Now, moving of Demands for Grants. I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move all the Demands on behalf of Hon'ble Chief Minister and all the Ministers.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 93,28,74,000/- under Demand No.I (1) - State Legislature."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Chief Minister) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.38,31,30,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Chief Minister) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.706,69,97,000/- under Demand No.III (3) - Administration of Justice."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Chief Minister): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.813,99,72,000/- under Demand No.IV (4) - General Administration and Elections."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Deputy Chief Minister for Revenue, Registration and Relief): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.6759,06,44,000/- under Demand No.V (5) – Revenue, Registration and Relief."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Deputy Chief Minister for Excise and Commercial Taxes): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.126,52,19,000/- under Demand No.VI (6) - Excise Administration."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Deputy Chief Minister for Excise, Commercial Taxes): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.355,58,81,000/- under Demand No.VII (7) - Commercial Taxes Administration."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Transport, I & PR) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.295,92,03,000/- under Demand No.VIII (8) - Transport Administration."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.23991,56,26,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Home and Disaster Management): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7039,17,54,000/- under Demand No.X (10) - Home Administration."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Roads and Buildings): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.7612,66,19,000/- under Demand No.XI (11) - Roads and Buildings."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Education): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 24624,21,87,000 /- under Demand No.XII (12) - School Education."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Education) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.1973,15,77,000/- under Demand No.XIII (13) - Higher Education."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Industries, Commerce, Information Technology, Skill Development & Training) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.899,30,85,000/- under Demand No.XIV (14) - Skill Development and Training."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Tourism, Culture & Youth Adavancement): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.170,63,37,000 /- under Demand No.XV (15) - Sports and Youth Services."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Deputy Chief Minister for Health, Family Welfare & Medical Education): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.13830,33,89,000/- under Demand No.XVI (16) - Medical and Health."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Municipal Administration and Urban Development) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.8727,07,82,000 /- under Demand No.XVII (17) - Municipal Administration and Urban Development."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Housing): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.4715,01,78,000/- under Demand No.XVIII (18) - Housing."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Transport, Information and Public Relations) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.274,51,88,000/- under Demand No.XIX (19) - Information and Public Relations."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING, LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Labour, Employment, Training and Factories): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.711,87,64,000 /- under Demand No.XX (20) – Labour Factories, Boilers and Insurance Medical Services."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Social Welfare): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.5608,25,17,000/- under Demand No.XXI (21) - Social Welfare."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Tribal Welfare) : Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.2548,37,65,000/- under Demand No.XXII (22) - Tribal Welfare."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Backward Classes Welfare): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.18296,34,25,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Minorities Welfare): Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs.1434,00,45,000 /- under Demand No.XXIV (24) - Minorities Welfare."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Women and Child Welfare): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.4301,52,08,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Endowments): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.270,38,78,000/- under Demand No.XXVI (26) - Administration of Religious Endowments."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Agriculture and Cooperation): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.10907,77,22,000/- under Demand No.XXVII (27) - Agriculture."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Animal Husbandry, Fisheries and Marketing): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.1511,51,52,000/- under Demand No.XXVIII (28) - Animal Husbandry and Fisheries."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Energy, Forests, Environment, Science and Technology): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.806,46,72,000/- under Demand No.XXIX (29) – Forests, Environment, Science and Technology."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Agriculture and Co-operation): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.303,03,65,000/- under Demand No.XXX (30) - Co-operation."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Panchayat Raj and Rural Development, Mines and Geology): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.12338,85,87,000/- under Demand No.XXXI (31) - Panchayat Raj."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Panchayat Raj and Rural Development, Mines and Geology): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.6573,11,24,000/- under Demand No.XXXII (32) - Rural Development."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Irrigation (Water Resources): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.12435,59,34,000/- under Demand No.XXXIII (33) - Major and Medium Irrigation."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Irrigation (Water Resources): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.805,19,22,000/- under Demand No.XXXIV (34) - Minor Irrigation."

మ.3.20

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Energy, Forests, Environment, Science and Technology): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.6642,40,37,000/- under Demand No.XXXV (35) - Energy."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Industries, Commerce, Information Technology, Skill Development & Training): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.3673,34,49,000 /- under Demand No.XXXVI (36) - Industries & Commerce, Infrastructure and Investment."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Tourism, Culture and Youth Advancement): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.114,45,38,000/- under Demand No.XXXVII (37) - Tourism, Art and Culture."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Civil Supplies and Consumer Affairs): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.3695,89,87,000/- under Demand No.XXXVIII (38) - Civil Supplies Administration."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Minister for Industries, Commerce, Information Technology, Skill Development & Training): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.207,88,66,000/- under Demand No.XXXIX (39)- Information Technology, Electronics and Communications."

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS) (on behalf of the Chief Minister): Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs.1,56,35,000/- under Demand No.XL (40) - Public Enterprises."

MR.SPEAKER: Demands moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs. 93,28,74,000/- under Demand No.I (1) - State Legislature."

"That the Government be granted a sum not exceeding Rs.38,31,30,000/- under Demand No.II (2) - Governor and Council of Ministers."

"That the Government be granted a sum not exceeding Rs.706,69,97,000/- under Demand No.III (3) - Administration of Justice."

"That the Government be granted a sum not exceeding Rs.813,99,72,000/- under Demand No.IV (4) - General Administration and Elections."

"That the Government be granted a sum not exceeding Rs.6759,06,44,000/- under Demand No.V (5) - Revenue Registration and Relief."

"That the Government be granted a sum not exceeding Rs.126,52,19,000/- under Demand No.VI (6) - Excise Administration."

"That the Government be granted a sum not exceeding Rs.355,58,81,000/- under Demand No.VII (7) - Commercial Taxes Administration."

"That the Government be granted a sum not exceeding Rs.295,92,03,000/- under Demand No.VIII (8) - Transport Administration."

"That the Government be granted a sum not exceeding Rs.23991,56,26,000/- under Demand No.IX (9) - Fiscal Administration, Planning, Surveys and Statistics."

"That the Government be granted a sum not exceeding Rs.7039,17,54,000/- under Demand No.X (10) - Home Administration."

"That the Government be granted a sum not exceeding Rs.7612,66,19,000/- under Demand No.XI (11) - Roads and Buildings."

"That the Government be granted a sum not exceeding Rs. 24624,21,87,000 /- under Demand No.XII (12) - School Education."

"That the Government be granted a sum not exceeding Rs.1973,15,77,000/- under Demand No.XIII (13) - Higher Education."

"That the Government be granted a sum not exceeding Rs.899,30,85,000/- under Demand No.XIV (14) - Skill Development and Training."

"That the Government be granted a sum not exceeding Rs.170,63,37,000 /- under Demand No.XV (15) - Sports and Youth Services."

"That the Government be granted a sum not exceeding Rs.13830,33,89,000/- under Demand No.XVI (16) - Medical Health."

"That the Government be granted a sum not exceeding Rs.8727,07,82,000 /- under Demand No.XVII (17) - Municipal Administration and Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs.4715,01,78,000/- under Demand No.XVIII (18) - Housing."

"That the Government be granted a sum not exceeding Rs.274,51,88,000/- under Demand No.XIX (19) - Information and Public Relations."

"That the Government be granted a sum not exceeding Rs.711,87,64,000 /- under Demand No.XX (20) – Labour Factories, Boilers and Insurance Medical Services."

"That the Government be granted a sum not exceeding Rs.5608,25,17,000/- under Demand No.XXI (21) - Social Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.2548,37,65,000/- under Demand No.XXII (22) - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.18296,34,25,000/- under Demand No.XXIII (23) - Backward Classes Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.1434,00,45,000 /- under Demand No.XXIV (24) - Minorities Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.4301,52,08,000/- under Demand No.XXV (25) - Women, Child and Disabled Welfare."

"That the Government be granted a sum not exceeding Rs.270,38,78,000/- under Demand No.XXVI (26) - Administration of Religious Endowments."

"That the Government be granted a sum not exceeding Rs.10907,77,22,000/- under Demand No.XXVII (27) - Agriculture."

"That the Government be granted a sum not exceeding Rs.1511,51,52,000/- under Demand No.XXVIII (28) - Animal Husbandry and Fisheries."

"That the Government be granted a sum not exceeding Rs.806,46,72,000/- under Demand No.XXIX (29) - Forests, Environment, Science & Technology ."

"That the Government be granted a sum not exceeding Rs.303,03,65,000/- under Demand No.XXX (30) - Co-operation."

"That the Government be granted a sum not exceeding Rs.12338,85,87,000/- under Demand No.XXXI (31) - Panchayat Raj."

"That the Government be granted a sum not exceeding Rs.6573,11,24,000/- under Demand No.XXXII (32) - Rural Development."

"That the Government be granted a sum not exceeding Rs.12435,59,34,000/- under Demand No.XXXIII (33) - Major and Medium Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.805,19,22,000/- under Demand No.XXXIV (34) - Minor Irrigation."

"That the Government be granted a sum not exceeding Rs.6642,40,37,000/- under Demand No.XXXV (35) - Energy."

"That the Government be granted a sum not exceeding Rs.3673,34,49,000 /- under Demand No.XXXVI (36) - Industries and Commerce , Infrastructure and Investment."

"That the Government be granted a sum not exceeding Rs.114,45,38,000/- under Demand No.XXXVII (37) - Tourism, Art and Culture."

"That the Government be granted a sum not exceeding Rs.3695,89,87,000/- under Demand No.XXXVIII (38) - Civil Supplies Administration."

"That the Government be granted a sum not exceeding Rs.207,88,66,000/- under Demand No.XXXIX (39) - Information Technology, Electronics and Communications."

"That the Government be granted a sum not exceeding Rs.1,56,35,000/- under Demand No.XL (40) - Public Enterprises."

(PAUSE)

MR.SPEAKER: The motion was adopted and the Demands for Grants were granted.

SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE FOR 2020-2021

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for grant of Supplementary Estimates of Expenditure for the year 2020-21.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.7955,66,62,000/- for further expenditure in the year 2020-21."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.7955,66,62,000/- for further expenditure in the year 2020-21."

(PAUSE)

The motion was adopted and the Supplementary Estimates of Expenditure for 2020-2021 were granted.

మ.3.30

1. THE ANDHRA PRADESH APPROPRIATION (VOTE-ON-ACCOUNT) BILL, 2021

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title formed part of the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (Vote-on-Account) Bill, 2021 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

2. <u>THE ANDHRA PRADESH APPROPRIATION (NO.2) BILL, 2021</u>

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 4, Schedule, Clause 1, Enacting Formula and Long Title formed part of the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2021 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

3. THE ANDHRA PRADESH APPROPRIATION (NO.3) BILL, 2021

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for leave to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 and 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title formed part of the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance to move the motion for passing the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2021 be passed."

(Pause)

The motion was adopted and the Bill was Passed.

4. THE ANDHRA PRADESH MEDICAL EDUCATION AND RESEARCH CORPORATION (APMERC) BILL, 2021

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Medical, Health and Family Welfare) to move the motion for leave to introduce the Andhra Pradesh Medical Education and Research Corporation (APMERC) Bill, 2021.

SRI ALLA KALI KRISHNA SRINIVAS (DEPUTY CHIEF MINISTER – MEDICAL, HEALTH AND FAMILY WELFARE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Medical Education and Research Corporation (APMERC) Bill, 2021."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

